ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
2-4-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 62 పేజీలు: 10+4 వెల: 6.50

రాష్ట్రంలో ఉద్యోగుల రిటైర్మెంట్లు ప్రారంభం 2లో

తీహార్ జైలుకు కేజ్రీవాల్.. 15 రోజులు జ్యుడీషియల్ కస్టడీ 5లో

## 43° దాటిన ఉష్ణోగ్రతలు

వచ్చే ఐదు రోజులు మరింత తీవ్రం

15 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

తెలంగాణ ప్రజలకు వాతావరణ కేంద్రం హెచ్చరిక

# బయటకొస్తే ఎండ మంటలే!



**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** తెలంగాణలో ఐదు రోజుల పాటు మరింత తీవ్రంగా ఉష్ణోగ్రతలు పెరగనున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. దీంతో రాబోయే ఐదు రోజుల పాటు బయటకు రాకుండా ఉండాలని ప్రజలకు వార్నింగ్ ఇచ్చింది. అంతేకాకుండా రాష్ట్రంలోని 15 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌ను హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ నాగరత్న జారీ చేశారు. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాలకు ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో పాటు, వడగాల్పుల ముప్పు ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్లా, గద్వాల్, నాగర్‌కర్నూలు, ములుగు, భూపాలపల్లి, మహబూబ్‌నగర్, నారాయణ్‌పేట్, వనపర్తి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. సోమవారం నుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో 3 నుండి 4 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పెరగనున్నాయని వివరించార. అలాగే రాత్రి పూట సైతం ఉష్ణోగ్రతలు సాధారణం కంట అధికంగా నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎండల తీవ్రతతో ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని హెచ్చరించారు. మరోపక్క తెలంగాణలో గరిష్ట ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల మార్కును దాటాయి. రాష్ట్రంలోని 28 జిల్లాల్లో 41 డిగ్రీల నుండి 43 డిగ్రీలకు పైబడి గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతుండటం విశేషం. వీటిలో 18 జిల్లాల్లో 42 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని జిల్లాల వారీగా నమోదైన ఉష్ణోగ్రతల వివరాలు ఈ విధంగాఉన్నాయి. నల్లగొండ, నిర్మల్ జిల్లాలో గరిష్టంగా 39.4డిగ్రీలు, నిజామాబాద్, వనపర్తిలో40 డిగ్రీలు, ఆసిఫాబాద్‌లో >>2

# రిజర్వాయర్లు వెలవెల అన్నదాతలు విలవిల



పంటలు కాపాడుకొనేందుకు భగీరథయత్నం

బోర్లు వేసి అప్పులపాలు అవుతున్న రైతులు

జలకళ తప్పిన గోదావరి బేసిన్

కెఆర్ఎంబి పెత్తనంతో కృష్ణా బేసిన్‌లో ఇక్కట్లు

తాగునీటికి సైతం కటకట

**హైదరాబాద్, ఏప్రిల్1,ప్రభాతవార్త:** తెలంగాణలోని గోదావరి-కృష్ణా బేసిన్‌లోని జలాశయాలు నిండుకొనడంతో రాష్ట్రంలో పంటలు ఎండుతున్నాయి. 2023లో నైరుతి రుతుపవనాలు ఆశించినదాని కంటే మంచి వర్షం అందించినప్పటికి తెలంగాణ వ్యాప్తంగా గతంలో ఎన్నడూ లేని విధంగా నీటి కటకట మొదలైంది.మేడిగడ్డ కుంగుబాటును రాజకీయ అస్త్రంగా మలుచుకోవడానికి చేస్తున్న అధికార ప్రతిపక్ష నాయకుల విన్యాసం రైతుకు సంకట పరిస్థితి తీసుకొస్తున్నది. ప్రధాన ఆహారపంటలతో పాటు ఉద్యానవన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో 2024లో సుమారు 183 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ప్రతిపక్ష నేత హరీష్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో ఖరీఫ్,రబీసీజన్‌లలో కోటి ఎకరాలలో గత ఐదేళ్ళుగా వివిధరకాల పంటలు సాగు >>2



# వరంగల్ ఎంపి సీటు కావ్యకే

## కాంగ్రెస్‌లో ఇంకా మూడు స్థానాలు పెండింగ్

### ఢిల్లీలోనే సిఎం రేవంత్, డిప్యూటీ భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్1:** తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో 12నుంచి15 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహ రచన చేస్తున్న కాంగ్రెస్... తాజాగా మరో అభ్యర్థిని ప్రకటించింది. ఎవరూ ఊహించని రీతిలో ఈ అభ్యర్థి ప్రకటన ఉండటం సర్వత్రా చర్చనీయాంశం అయింది. ఆదివారంనాడు ఆమె తన తండ్రి కడియం శ్రీహరి(ఎమ్మెల్యే)తో కలిసి ఆమె సిఎం రేవంత్‌రెడ్డి, పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారు కండువా కప్పి ఆహ్వానించారు. అంతకు ముందు కడియం కావ్యకు బిఆర్ఎస్ వరంగల్ లోక్‌సభ టికెట్ ఇవ్వగా, ఆ పార్టీ నుంచి పోటీ చేసే ఉద్దేశం తనకు లేదంటూ ఆమె నిరాకరించారు. కాంగ్రెస్‌లో చేరిన మరుసటి రోజే ఆమెకు ఎంపీ టికెట్ రావడం గమనార్హం. సోమవారం రాత్రి ఎఐసిసి జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ మహారాష్ట్ర, తెలంగాణకు చెందిన రెండు పేర్లతో కూడిన లోక్‌సభ అభ్యర్థిత్వాల జాబితాను విడుదల చేశారు. ఈ మేరకు మహారాష్ట్రలోని అకోలా లోక్‌సభ స్థానానికి డాక్టర్ అభయ్ కాశీనాథ్ పాటిల్ పేరుతో పాటు వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా కడియం కావ్య పేరు ఖరారు అయింది. కాంగ్రెస్ హైకమాండ్ ఈ పేరును అధికారికంగా ప్రకటించింది. మరో మూడు స్థానాలను కాంగ్రెస్ పెండింగ్‌లో పెట్టింది. ఖమ్మం, కరీంనగర్,హైదరాబద్ స్థానాలను కాంగ్రెస్ పెండింగ్‌లో పెట్టింది. దరఖాస్తుదారుల పోటీ ఎక్కువగా ఉండటంతో స్థానాల అభ్యర్థిత్వాల ఖరారు పెండింగ్‌లోనే ఉంది. లోక్‌సభ >>2

## కవితకు దొరకని బెయిలు

విచారణ 4కు వాయిదా




**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహార్ జైల్లో రిమాండులోవున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ వాయిదా పడింది. తన పిల్లలకు పరీక్షలు వుండడంతో తనకు వెంటనే మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు సోమవారం విచారించింది. దీనిపై ఈడీ అధికారుల అభ్యంతరాలను పరిశీలించిన కోర్టు తదుపరి విచారణను ఈ నెల నాలుగవ తేదికి వాయిదా వేసింది. ఇదిలావుండగా తీహాడ్ >>2

## కొండెక్కిన బంగారం

పదిగ్రాముల పసిడి రూ.70,978

కిలో వెండి రూ.81,600



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు ర్యాలీ తీస్తున్నాయి. బంగారంపై పెట్టుబడులు పెట్టేవారి సంఖ్య రానురాను పెరుగుతుండటంతో రిటైల్ మార్కెట్‌లోకూడా పసిడిధరలు చుక్కలను తాకుతున్నాయి. నెల మొదటిరోజే బంగారం ధరలు రికార్డుస్థాయికి పెరిగాయి. పదిగ్రాముల స్వచ్ఛమైన పసిడి అంటే 24 క్యారెట్ల బంగారంధరలు సోమవారం సాయంత్రం 70,978 రూపాయలుగా నడిచింది. ముందురోజుతో పోలిస్తే >>2



ఆర్మూర్ శివారు గ్రామాల్లోకి చేరిన నిజాం సాగర్ నీరు

# తెగిన కట్ట


ఇళ్లలోకి ప్రవేశించిన నిజాంసాగర్ నీరు

ప్రవాహ ఉధృతికి ఒరిగిన కరెంటు స్తంభాలు

అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

**హైదరాబాద్, ఏప్రిల్1,ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌శివారులో నిజామ్‌సాగర్ కాలువ తెగిపోయింది.అర్ధరాత్రి ఆర్మూర్ జర్నలిస్టు కాలనీని వరద ప్రవాహం ముంచెత్తడంతో ఇళ్ళలోకి నీళ్ళు ప్రవేశించాయి. ప్రజలు నిద్రనుంచి లేచి చుట్టూఉన్న నీటిని చూసి ఏంచేయాలో తేరుకొనేలోగానే కరెంటు కూడా బంద్‌అయింది. నీటి ప్రవాహవేగంకు విద్యుత్‌స్థంబాలు నేలపై ఒరిగిపోయాయి. జర్నలిస్టుకాలనీతో పాటు అనేక లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు అర్ధరాత్రి చీకట్లో ప్రాణాలు అరచేతిలోపెట్టుకొని పరుగులు తీశారు. ఎటు పోవాలోఏం చేయాలో తెలియని పరిస్థితిలో పిల్లాపాప ఆడ,మొగ, వృద్దులు ఆందోళనతో పరుగులు పెడుతుంటే మరోవైపు విద్యుత్‌నిలిచిపోవడంతో పెను ప్రమాదం సంభవించలేదు. ఇరిగేషన్ అధికారులు నీటిని వదిలినప్పుడు కాలువ వెంట రక్షక చర్యలు తీసుకోలేదని తెలుస్తున్నది. చెరువులు కుంటలు నింపే ముందు కాలువను పరిశీలించాల్సి ఉంది. అయితే ఆర్మూర్ ప్రాంతంలోని అధికారులు అవేవి పట్టించుకోలేదు. >>2

# టెలిగ్రాఫ్ చట్టం అమలుకు పోలీసుల పిటిషన్



నాలుగో రోజున అదనపు ఎస్పీల కస్టడీ విచారణ

ఫోన్ ట్యాపింగ్ కేసు

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా వున్న అదనపు ఎస్పిలు భుజంగ రావు, తిరుపతన్నల నాలుగవ రోజు కస్టడీ విచారణ సోమవారం ముగిసింది. సోమవారం వీరిద్దరిని పశ్చిమ మండల పోలీసులు ఆరు గంటలకు పైగా విచారించారని సమాచారం. వీ రి కస్టడీ విచారణ మంగళవారంతో ముగియనుండడంతో ఈలోపే వీలైనంత ఎక్కువ సమాచారం రాబట్టాలనే ఉద్దేశంతో ఇద్దరు అధికారులను పోలీసులు భిన్న కోణాల్లో ప్రశ్నించినట్లు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు పాత్ర మొదలుకొని, టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావు పాత్ర వరకు ఏ ఏ సమయాలలో ఏం జరిగిందనే అంశాలపై భుజంగరావు, తిరుపతన్నలను పోలీసులు ప్రశ్నించారని తెలిసింది. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా వున్న భు జంగరావు, తిరుపతన్నలు గత అసెంబ్లీ ఎన్నికల వేళ బిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా టాస్క్‌ఫోర్స్ పోలీసుల వాహనాలలో డబ్బుల తరలింపులోనూ ప్రమేయం వున్న ట్లు తేలడంతో దీనిపైనా వారిని ప్రశ్నించినట్లు తెలిసింది. ఇందులో ఈ ఇద్దరు అధికారులు నేరుగా పాల్గొనకున్నా పరోక్షంగా సహకరించినట్లు వెల్లడవడంతో దీనిపై మరి ంత సమాచారం కోసం వీరిని విచారించినట్లు తెలిసింది. కాగా ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి అప్పట్లో రాచకొండ పరిధిలో భుజంగరావు హైదరాబాద్ పరిధిలో ఈ గో ల్‌మాల్ పనులకు గాను తిరుపతన్నలను రాధాకిషన్ రావు, ప్రణీత్‌రావు బృందం వాడినట్లు తాజాగా వెలుగు చూసింది. రాచకొండ, హైదరాబాద్‌లలో భుజంగరావు, తి రుపతన్నలు అప్పట్లో ఎంత మంది నేతలు, సెలబ్రటీల ఫోన్‌లను ట్యాపింగ్ చేశారనే దానిపై పోలీసులు లోతుగా విచారిస్తున్నారు. ఇదే కేసుకు సంబంధించి ప్రణీత్‌రా వు ధ్వంసం చేసిన 17 హార్డ్ డిస్క్‌లలో కొన్నింటిని పోలీసులు >>2

## ఈ పాపం బిఆర్ఎస్ నేతలదే 3లో



కొత్త టోల్ రేట్ల అమలు

# వాయిదా

లోక్‌సభ ఎన్నికల తర్వాతే అమలు చేయాలని ఎన్‌హెచ్ఎఐకి ఎన్నికల సంఘం ఆదేశం

రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ అభ్యర్థన మేరకు ఇసి స్పందన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్1:** వార్షిక షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 1 నుంచి జాతీయ రహదారులపై అమలు చేయాల్సిన కొత్త యూజర్ ఫీజు(టోల్) రేట్లను లోక్‌సభ ఎన్నికల అనంతరం ఆచరణలోకి తీసుకురావాలని ఎన్‌హెచ్ఐని(నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా) భారత ఎన్నికల సంఘం ఆదేశించింది. రోడ్డు రవాణా రహదారుల మంత్రి అభ్యర్థన మేరకు ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. కాగా, షెడ్యూల్ చేయబడిన టోల్ రుసుము సగటున 5శాతం మేర పెరగవచ్చుననే అంచనాలు ఉన్నాయి. ద్రవ్యోల్బణం మార్పులకు అనుగుణంగా టోల్ రేట్లు ఆధారపడి ఉంటాయని ఎన్‌హెచ్ఏఏ సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. వార్షిక కసరత్తులో ఇది భాగమని వివరించారు. కాగా, ఏప్రిల్ 1నే దేశ వ్యాప్తంగా ఎక్కువ హైవేలు,ఎక్స్‌ప్రెస్ మార్గాలపై కొత్త టోల్ రేట్లు అమల్లోకి రావాల్సి ఉంది. ఆదివారం >>2

## ఎమ్మెల్సీ కౌంటింగ్ జూన్ 2కు వాయిదా

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** ఈనెల 2వ తేదీన జరగనున్న మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నిక కౌంటింగ్‌ను జూన్ 2 తేదీకి వాయిదా వేస్తూ, జూన్ 5వ తేదీలోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఈ మేరకు సోమవారం నోటిఫికేషన్ జారీ చేసినట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎన్నికలషెడ్యూల్ మార్చి 16న ప్రకటించిందున అదేరోజు నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినట్లు ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున కేంద్ర ఎన్నికల సంఘం ఉప ఎన్నికల కౌంటింగ్ జూన్ 5లోగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల >>2

# ఇక బిఆర్ఎస్ అవసరం లేదు..



అతితక్కువ సమయంలో అంతమయ్యే పార్టీ అది

తండ్రీ, కొడుకుల చేతిలో ప్రజలు దోపిడీకి గురయ్యారు

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్,న ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** తెలంగాణలో అతి తక్కువ సమయంలో అంతమయ్యే పార్టీ బిఆర్ఎస్ అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ ఆవశ్యకత అవసరం లేదన్నారు. దాని మీద మాట్లాడిన అవసరం లేదన్నారు. కెటిఆర్ మీద జాలిచూపాలని, సిఎం అవుతానని కెటిఆర్ కలలు కన్నారన్నారు. ఆయన కలలు విఫలం అయ్యాయని, ఈ నేపథ్యంలో ఆయన ఏదైనా మాట్లాడతారన్నారు. తండ్రి, కొడుకుల చేతిలో తెలంగాణ ప్రజలు దోపిడిని గురయ్యారన్నారు. ఎన్‌టిపి శంకుస్థాపన వచ్చిన కెసిఆర్ ప్రారంభోత్సవానికి ఎందుకు రాలేదన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 60స్వాతంత్ర్య సంవత్సరాలలో 100కోట్లకుపైగా భారతీయులు కనీస సామాజిక ఆర్థిక అవసరాలకు దూరమయ్యాయని, 2014వరకు పాలసీ కారణంగా గరీబీ హఠావో, రోటి కపడా మకాన్ వంటి రాజకీయ నినాదాలు, ప్రజల్లో కొత్త ఆశ కలిగించినా, ప్రజల జీవితాల్లో కనీస మార్పు కూడా రాలేదన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి లక్షల కోట్లు దోచుకున్న బిఆర్ఎస్ పార్టీని ప్రజలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కెటిఆర్ చూసి జాలిపడాలన్నారు. ఓటమి తరువాత కూడా ఆయన సిఎం ఫీల్ అవుతున్నారన్నారు. రాష్ట్రంలో సాగునీరు లేక పంటలు ఎండినందుకు కాదు, కాంగ్రెస్ పార్టీ పాలనలో కేవలం ప్రకటనలకే పరిమితంఅయిందన్నారు. ప్రజల బతుకులు మారలేదన్నారు. సిఎం ఆవాస్ యోజన కింద నాలు కోట్ల కుటుంబాలకు లబ్ది జరిగిందని, గరీబ్ కళ్యాణ్ యోజన కింద 80కోట్ల మందికి ప్రయోజనం అన్నారు. 2014 నుంచి పేదరికంలో నుంచి బయటపడిన వారి సంఖ్య రూ.25కోట్ల మంది అన్నారు. జలజీవన్ మిషన్ కింద 14 కోట్ల గ్రామీణ కుటుంబాలకు లబ్ది, స్వచ్ఛ్ భారత్ మిషన్ ద్వారా 12కోట్ల మంది లబ్ది జరిగిందన్నారు. స్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్‌ను ఆచరణ పాటించడం ద్వారా మారుమూల ప్రాంతంలో ఉన్న లబ్దిదారుడికి సైతం ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయి. సబ్సిడీలు ఎలాంటి లీకేజీలు లేకుండా నేరుగా అకౌంట్‌లలో పడుతున్నాయన్నారు. దీని కారణంగా గతంలో కేంద్ర రూపాయి పంపిస్తే చివరి వరకు చేరేది 15 పైసలే అనే పరిస్థితి నుంచి ఇప్పుడు రూ.34లక్షల కోట్లు అకౌంట్‌లలోని వస్తున్నాయి. దాదాపు మూడు లక్షల గిరిజన కుటుంబాలు ట్రైఫడ్ ద్వారా అటవీ ఉత్పత్తులకు >>2




ముంబయిలో సోమవారం జరిగిన రిజర్వు బ్యాంకు 90వ వార్షికోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోడీ. చిత్రంలో ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్, కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్, మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే తదితరులు

# ఉద్యోగుల రిటైర్‌మెంట్లు ప్రారంభం

## వయస్సు 61 యేండ్లకు పెంపుతో ఇన్నాళ్లు బ్రేక్

### ఈ యేడాది 7,995 మంది పదవీ విరమణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్1:** పదవీ విరమణ వయస్సు పెంపుతో మూడేండ్లుగా వాయిదా పడిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్‌మెంట్లు ప్రారంభమయ్యాయి. మార్చి 31న ఆదివారం నాటికి రాష్ట్రంలోని వివిధ శాఖల్లో సుమారు 400 మంది ఉద్యోగులకు 61 ఏండ్లు నిండాయి. శనివారం వర్కింగ్‌డే కావడంతో వీరంతా ఆ రోజే పదవీ విరమణ చేశారు. ఆ సందర్భంగా ఆయా శాఖల్లో వారిని తోటి ఉద్యోగులు,అధికారులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. రాష్ట్రంలోని ఉద్యోగుల రిటైర్‌మెంట్ ఏజ్ 58 ఏండ్లు ఉండగా గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం 2021లో దానిని 61 ఏండ్లకు పెంచిన సంగతి తెలిసిందే. దీంతో ఈ మూడేండ్లలో రిటైర్ అయిన ఉద్యోగుల సంఖ్య 1700 దాటలేదు. కాగా, ఈ ఏడాది గెజిటెడ్,నాన్ గెజిటెడ్,ఫోర్త్ క్లాస్ ఉద్యోగులు మొత్తం 7,995 మంది రిటైర్ కానున్నారు. 2025లో 9,630 మంది, 2026లో 9,719 మంది, 2027లో 9,443 మంది, 2028లో 8,778 మంది, 2029లో 10,001 మంది, 2030లో 10,191 మంది, 2031లో 10,408 మంది రిటైర్ కాబోతున్నారు.

# ఇక బిఆర్‌ఎస్ అవసరం లేదు..

>> సంబంధించి రూ.44కోట్ల విలువైన రిటైల్ సేల్స్ చేస్తున్నాయి. మూడోసారి మోడి ప్రభుత్వం భారీ మెజారిటీతో 400+ సీట్లతో అధికారంలోకి వచ్చిన తరువాత మరిన్ని అద్భుతమైన మార్పులు రానున్నాయి. ప్రజల సంక్షేమాన్ని, దేశ ప్రతిష్టను మరింతగా పెంచేలా ఈ మార్పులు ఉండనున్నాయి అన్నారు. అందుకే ఈ మార్పులో మీరందరూ భాగస్వామ్యులు కావాలని, బిజెపి అభ్యర్థులను మంచి మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నామన్నారు.

# తెగిన కట్ట

>> దీంతో ప్రధాన కాలువ మరికి కూపంగా మారింది. ఎలుకలు పెరిగిపోయి కాలువగట్లు బలహీనపడ్డాయి.అర్థరాత్రి కాలువ తెగగా కొన్ని ప్రాంతాలకు తెల్లవారుజాముకు నీరు చేరుకొనడంతో ప్రజలు భయాందోళన చెందారు. రాత్రి ప్రశాంతంగా ఉన్న ప్రాంతల్లోకి తెల్లవారుజామునే నీళ్ళుచేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైనారు. తమ ఇళ్ళలోకి నీరు రావడంతో ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక ఇళ్ళలో ఎలక్ట్రానిక్ వస్తువులు సెల్‌ఫోన్‌లు,ఫ్రిజ్‌లు, కూలర్లు, వంటసరుకులు పూర్తిగా తడిచిపోయాయి. ఇంట్లోకి బురుకొట్టుకొని వచ్చింది. నిజామ్‌సాగర్ కట్టపర్యవేక్షణను నీటిపారుదల శాఖ అధికారులు గాలికి వదిలేశారని ఆరోపణలు వెల్లువెత్తినాయి. నిజామ్‌సాగర్ డిస్ట్రీబ్యూటరీ కాలువ తెగికాలనీలోకి నీరు రావడంతో మరమ్మత్తులు చేయడానికి అధికారులు సమాయత్తం అయ్యారు.

## టోల్ రేట్ల అమలు వాయిదా

>> అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. ఎన్నికల నేపథ్యంలో ఈ పెంపును వాయిదా వేయాలని ఈసీ సూచించింది. దీంతో ఈ మేర వసూలు చేసిన మొత్తాలను వాహనదారులకు వెనక్కి వేయనున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ వర్గాలు తెలిపాయి. మరోవైపు విద్యుత్ టారిఫ్ సవరణలపై రాష్ట్రాల విద్యుత్ నియంత్రణ సంఘాలు నిర్ణయం తీసుకోవచ్చునని,అయితే ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ పూర్తయిన తర్వాత మాత్రమే అమలు చేయాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. దేశ వ్యాప్తంగా ఏడు విడతల్లో ఎన్నికలు జరుగుతున్నాయి.ఏప్రిల్ 26 నుంచి జూన్ 1 వరకు పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికలు పూర్తయిన రాష్ట్రాల్లో పెంపు అమల్లోకి వస్తుందా? సార్వత్రిక ఎన్నికల సంఘం పూర్తయ్యే వరకు పాత చార్జీలే కొనసాగుతాయా అనే దాంట్లో స్పష్టత లేదు.

## దొరకని బెయిలు

>> జైల్లో వున్న బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవితకు అవసరమైన వసతులు కల్పించాలని రౌస్ అవెన్యూ కోర్టు జైలు అధికారులను మరోసారి ఆదే శించింది. గతంలో ఇదే విషయమై కోర్టు ఇచ్చిన ఆదేశాలు అమలు కావడం లేద ని కవిత తరపు న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన రౌస్ అవె న్యూ కోర్టు న్యాయమూర్తి దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కవితకు ఇంటి భోజనం సమకూర్చాలని, పుస్తకాలు, పెన్నులు ఇవ్వాలని మెడిటేషన్ చేసుకునేందుకు వీలుగా పరుపు ఇతర వస్తువులను సమకూర్చాలని న్యాయమూర్తి జైలు అధికా రులను ఆదేశించారు. కవిత ధరించేందుకు ఆభరణాలు ఇవ్వాలని, బూట్లను కూడా అనుమతించాలని కోర్టు పేర్కొంది. దీనిపై స్పందించిన తీహాడ్ జైలు సూపరింటెండెంట్ కోర్టు ఆదేశాలను అమలు చేస్తున్నట్లు, కవితకు కోర్టు ఆదేశాలకు అనుగుణంగా వసతులను సమకూరుస్తున్నట్లు తెలిపారు.

## జూన్ 2కు వాయిదా

>> ఫలితాలు పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం చూపనున్నందున అందుకే నేడు వెలువడాల్సి న ఫలితాలను వాయిదా వేస్తున్నట్లు తెలుస్తుంది. ఉమ్మడి పాలమూరు జిల్లా మొత్తం ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్న తరుణంలో ఫలితాలు వాయిదా పడడంతో అంతా నిరాశ చెందారు.

# అన్నదాతలు విలవిల

>> చేస్తున్నారు. ఇందులో 57.09లక్షల ఎకరాలలో వరి పంటను సాగుచేసేవారు. కానీ ఈ యాసంగి సీజన్‌లో 50లక్షల 84వేల ఎకరాలలో వరిపంట సాగు చేశారు. మేడిగడ్డ పియర్ కుంగుబాటుతో కాళేశ్వరం నీళ్ళు జనవరి నెలలోనే అందకపోవడంతో సుమారు 6లక్ష 25వేల ఎకరాలలో వరిసాగు చేయకుండా రైతులు స్వచ్ఛందంగానే వరిసాగు నుంచి తప్పుకొని ఇతర ఆరుతడి పంటలు వేసుకున్నారు. వరిపంటతోపాటు, ఆరుతడి పంటలు,ఉద్యానవనపంటలు నీటి కటకట కారణంగా ఎండిపోయాయి. ఎస్సారెస్పీ ప్రాజెక్టు పరిధిలో వారబంధి అమలు చేస్తూ 22.97 టిఎంసిల నీటిని కాకతీయ కెనాల్ ద్వారా మార్చి 31 వరకు సరఫరా చేయాలని నిర్ణయించినా డి-83,డి-86 పరిధిలోని పంటపొలాలు ఫిబ్రవరిలోనే ఎండిపోవడం మొదలైనాయి. ఓదెల, జూలపెల్లి, ధర్మారం, చొప్పదండి, సుల్తానాబాద్, బేగంపేట రామగిరి కాల్వశ్రీరాంపూర్,రేగొండ, జమ్మికుంట కమలాపూర్,కొత్తపల్లి, ఎలిగేడు, మానకొండూర్ మండలాలలో వరి పంటలతో పాటు,ఆరుతడి పంటలు, కూరగాయలు, పండ్లతోటలు కూడా ఎండటం ప్రారంభించాయి.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఐదులక్షల ఎకరాలలో రబీసీజన్‌లో అన్ని రకాల పంటలు సాగు చేస్తుంటారు. రామడుగు,చొప్పదండి, మల్యాల, జగిత్యాల పెగడపల్లి మండలాలలో మామిడి తోటకు సకాలంలో నీరు అందించకపోవడంతో పూత అత్యధికంగా రాలిపోయింది. కరీంనగర్ శివారులోని గోపాలపూర్ గ్రామంలో సుమారు 650 ఎకరాల కూరగాయల తోటలు ఎండిపోయాయి.పాలేరు రిజర్వాయర్ వద్ద రైతులు నీళ్ళ కోసం ఆందోళన చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూడా రైతులు పంటలు కాపాడుకోవడానికి అనేక పాట్లు పడుతూ ఆందోళన చెందారు.కృష్ణా బేసిన్‌లో దారుణమైన కరువుఛాయలు అలుముకున్నాయి. నాగార్జునసాగర్, కోయిల్‌సాగర్ జలాశయాల నీరు మార్చి మొదటి వారం నుంచే అందకపోవడంతో పంటలు ఎండిపోయాయి. నల్లగొండ జిల్లా కేశరాజుపల్లిలో రైతులు కిరాయికి ట్యాంకర్లు తీసుకొని పంటలకు నీళ్ళు పెట్టుకున్నారు. మలకలపల్లి మండలంలోని మూకమామిడి చిన్నతరహాప్రాజెక్టు గత 45ఏళ్ళలో ఎపుడు ఎండిపోనిది ఈ యేడు ఎండిపోయింది. సూర్యపేట జిల్లా పాలకపాడు మండంలోని శూన్యపహాడ్‌లో తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొంది. చెన్నారావుపేట రైతు ఈర్ల శ్రీనివాస్ నాలుగు ఎకరాలలో వరికి బదులు మొక్కజొన్న ,పుచ్చసాగు చేశారు. బావిఎండటంతో 76వేలు పెట్టి పూడిక తీయించాడు. అయినా నీళ్ళురాలేదు. ఫలితంగా మొక్కజొన్న పుచ్చ పంటలు ఎండినాయి. లచ్చినాయక్ తండాలో బోడ నరసింహ సుమారు 35వేలు పెట్టి ట్యాంకర్ నీళ్ళు కొనుగోలు చేసినా పంటలు కాపాడుకోలేకపోయారు. రైతు కూలీలు కూడా పనులు దొరకక వలసపోతున్నారు. మిర్యాలగూడ, వేములపల్లి, దామరచర్ల, నిడమనూరు మండలాల నుంచి రైతులు రైతు కూలీలు కూడా పొట్టచేతపట్టుకొని ఇతర ప్రాంతాలకు వెళ్ళాల్సిన గడ్డుకాలం దాపురించింది. తెలంగాణ వ్యాప్తంగా గ్రామాల్లో రైతులు రైతుకూలీలు ఉపాధి హామి పనులు కూడా చేసుకొనే పరిస్థితి లేదు, కేంద్రప్రభుత్వం మహాత్మాగాంధీ ఉపాధిహామి పథకంకు అడ్డగోలు నిబంధనలు విధించడంతో వారు వూళ్ళో ఉండలేక వలస పోతున్నారు. తెలంగాణలో భూగర్భజలాలు అడుగంటడంతో బోర్లు వేసినా ఫలితం కనపడటంలేదు.నర్సంపేట వట్టివాగు గుంతలు తవ్వి నీటిని రైతులు పంట పొలాలకు తరలించినా ఫలితం కానరావడంలేదు. వర్ధనపేట మండంలోని గుబ్బేలు తండాలోని 500 మీటర్లు బోర్లు వేసినా నీళ్ళు పడలేదు. రాయపర్తి మండలం తిరుమలాయతండా కేశవపూర్, ఆరెగూడెంలో పంటలను ఎండటంతో పశువులను మేపుకుంటున్నారు. నిజాంపేట మండంలోని చెల్మెడ గ్రామంలో బోరు ఎండటంతో ఆకుల మహేందర్ అనే రైతు పొలం మార్చి మొదటి వారంలోనే ఎండిపోయింది. అన్నపూర్ణ జలాశయంలో నీళ్ళు నిండుకోవడంతో ఇల్లంతకుంట పెద్దలింగాపూర్ రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఎస్సారెస్పీలో ప్రస్తుతం 13.49 టిఎంసిల నీరు నిల్వ ఉంది.గతయేడాది 27.36టిఎంసిలు నీళ్ళు ఉంది.మధ్యమానేరు, లోయర్ మానేరు, శ్రీపాద ఎల్లంపల్లి గోదావరి డెల్టా జలాశయాలు పూర్తిగా నిండుకున్నాయి. కరీంనగర్ పట్టణం ఆనుకొని ఉన్న దిగువమానేరులో గత ఏడాది 11.91టిఎంసిల నీరు ఉండగా ఈ యేడాది5.15టిఎంసిల నీరు మాత్రమే ఉంది.మిడ్‌మానేరులో గత ఏడాది 27.98టిఎంసిలు ఉంటే ఈ యేడు 7.81 టింఎంసిల నీరు మాత్రమే ఉంది. శ్రీపాద ఎల్లంపల్లిలో 12.27 టింఎసిలు గత ఏడాది ఉంటే 7.85టిఎంసి నీరు ఉంది.కడెంలో గత ఏడాది 4 టిఎంసిల నీరు ఉంటే ఈ యేడాది 2.86టిఎంసి నీరు మాత్రమే ఉంది . శ్రీశైలంలో గత ఏడాది కంటే కొద్దిగా ఎక్కువగానే నీరు ఉంది. గత ఏడాది 32.38 టిఎంసిలు నీరు ఉండగా ఈ యేడాది 34.38టిఎంసిలనీరు ఉంది. నాగార్జున సాగర్‌లో 117.5 టిఎంసిలు నీరు ప్రస్తుతం ఉంది, గత ఏడాది ఏప్రిల్1న 166.78 టిఎంసిల నీరు అందులో వుంది. సింగూర్‌లొ 18.14 టిఎంసిల నీటిని ఉపయోగించి పంటలు కాపాడుకునే అవకాశం ఉన్నప్పటికి అధికారులు ఉదాసీనత ప్రదర్శించారు.




న్యూఢిల్లీలో సోమవారం జరిగిన సమావేశంలో ఖర్గే, సోనియా, సిఎం రేవంత్, డిప్యూటీ భట్టి తదితరులు

# వరంగల్ ఎంపి సీటు కావ్యకే

>> అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ చర్చిస్తోంది. రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలు ఉండగా, ఇప్పటికే హస్తం పార్టీ 13 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పుడు తాజాగా మరో అభ్యర్థిని ప్రకటించింది. మరో మూడు అభ్యర్థిత్వాల ఎంపికపై సోమవారం రాత్రి పొద్దుపోయేదాక కసరత్తు చేశారు. ఆశావాహులతో కేసీ వేణుగోపాల్ విడివిడిగా చర్చించారు. ఏఐసిసి ప్రధాన కార్యాలయంలో అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో జరిగిన సమావేశానికి పార్టీ అగ్రనేత్రి సోనియాగాంధీ సహా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రస్తుతం మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో అభ్యర్థులను ఆచితూచి ఎంపిక చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది. ప్రస్తుతానికి నుంచి కడియం శ్రీహరి కూతురు కడియం కావ్య పేరును ఖరారు చేశారు. మరోవైపు కరీంనగర్,హైదరాబాద్‌లకు కూడా అభ్యర్థిత్వాలపై ఇంకా ఏకాభిప్రాయం రావాల్సి ఉంది. ఇక ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌లో ఎంపీ అభ్యర్థి ఎంపిక రాజకీయ కాక పుట్టిస్తోంది. అత్యంత హాట్ సీటుగా ఉన్న ఖమ్మం నుంచి బరిలో దిగేందుకు హేమాహేమీలు పోటీ పడుతుండటం అధిష్ఠానానికి కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతోంది. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల కుటుంబీకులతో పాటు,పలువురు సీనియర్లు సైతం ఈ సీటుపై కన్నేశారు. ఒకవేళ కుదరని పక్షంలో ఖమ్మం నుంచి ప్రియాంక గాంధీ పోటి చేస్తామంటే ఆహ్వానిస్తామని, ఆమెను రికార్డు స్థాయిలో మెజారిటీతో గెలిపిస్తామని ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులతో పాటు సిఎం రేవంత్,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్పష్టం చేస్తున్నారని సమాచారం. అయితే ఈ ప్రతిపాదనపై సోనియా కుటుంబం నుంచి ఇంకా గ్రీన్ సిగ్నల్ రాలేదు. పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ కూడా ఇంకా స్పష్టతను ఇవ్వడం లేదు. రాష్ట్రంలో ఇప్పటికే 14 స్థానాలకు కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ అభ్యర్థులను ఖరారు చేసింది. వీరిలో ఆదిలాబాద్ నుంచి ఆత్రం సుగుణ, నిజామాబాద్ నుంచి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మెదక్ నుంచి నీలం మధు, భువనగిరి నుంచి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని బరిలోకి దించింది. అలాగే నాగర్‌కర్నూల్ నుంచి మల్లు రవి, పెద్దపల్లి నుంచి గడ్డం వంశీకృష్ణ, సికింద్రాబాద్ నుంచి దానం నాగేందర్, మల్కాజిగిరి నుంచి సునీత మహేందర్‌రెడ్డి, చేవెళ్ల నుంచి గడ్డం రంజిత్‌రెడ్డిలను ఏఐసిసి బరిలోకి దించింది. తొలి జాబితాలో మహబూబ్‌నగర్ నుంచి ఏఐసిసి కార్యదర్శి వంశీచంద్‌రెడ్డి, జహీరాబాద్ నుంచి మాజీ ఎంపీ సురేష్ షెట్కర్, నల్లగొండ నుంచి కుందూరు రఘువీర్‌రెడ్డి, మహబూబాబాద్ నుంచి కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్‌లను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా వరంగల్ నుంచి పోటీకి కడియం కావ్య పేరును అధిష్ఠానం ఖరారు చేసింది.

## టెలిగ్రాఫ్ చట్టం అమలుకు పోలీసుల పిటిషన్

>> సరిచేయడంతో పాటు వాటిలోని సమాచారం తిరిగి రాబట్టి వీటి ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ కేసులోబాధితులను వరుసగా విచారిస్తూ వారి వాంగ్మూలం తీసుకుంటుండడం ఇప్పుడు సంచలనం రేపు తోంది. ఇందులో భాగంగా సంధ్య కన్వేన్షన్ ఎండి శ్రీధర్ రావు వాంగ్మూ లాన్ని తీసుకున్న పోలీసులు మరికొందరిని విచారిస్తున్నారు. వీరి వాంగ్మూలం ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ బాధితుల సంఖ్య పెరిగే వీలుంది. ఈ వివరాలను పోలీసులు కోర్టుకు తెలపనున్నారు. ఇదిలావుండగా ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా తేలిన ఈ విభాగం మాజీ డిఎస్‌పి ప్రణీత్‌రావు, అదనపు ఎస్‌పిలు భుజంగరావు, తిరుపతన్న, టాస్క్ ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావులపై టెలిగ్రాప్ చట్టం కింద కేసు నమోదుకు అనుమతించాలని ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మండల పోలీసులు నాంపల్లి కోర్టు లో సోమవారం మెమో దాఖలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తీవ్రమైనదని, ఇందులో చట్ట ఉల్లంఘన జరిగిందని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్ర కారం పౌరులకు లభించిన రక్షణను కూడా ఉల్లంఘించబడిందని పోలీసులు తమ మెమోలో వెల్లడించారు. దీనిని కోర్టు విచారణకు స్వీకరించి వాయిదా వేసింది.

## ఫోన్ ట్యాపింగ్... హైదరాబాద్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన కెకె మహేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్1:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ సీనియర్ నేత కేకే మహేందర్‌రెడ్డి సోమవారంనాడు హైదరాబాద్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిను కలిసి ఫిర్యాదు చేశారు. బషీర్‌బాగ్ ఓల్డ్ సీపీ ఆఫీస్‌లో సీపీని కలిసి ఆధారాలు సమర్పించారు. సిరిసిల్లలో వార్ రూం ఏర్పాటు చేసి ఫోన్లు ట్యాప్ చేశారని కేకే మహేందర్‌రెడ్డి ఆరోపించారు. సిరిసిల్ల వార్ రూం ఏర్పాటు వెనుక కెసిఆర్,కెటిఆర్ హస్తం ఉందన్నారు. తన ఫోన్‌తో పాటు... మిగతా పార్టీనేతల ఫోన్లు ట్యాప్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కేకే మహేందర్‌రెడ్డి వెంట మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 02-04-24 మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం
ఫాల్గుణమాసం, ఉత్తరాయనం,
శిశిరఋతువు, బహుళ పక్షం,
అష్టమి రా. 08:10 పూర్వాషాఢ రా. 10:48
వ. ఉ. 08:38 - 10:12
దు. రా. 11:25 – 12:14
రాహుకాలం. మ. 03:00 - 04:30
శుభసమయం - లేదు.

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన వ్యక్తుల పరిచయం. శిరో వేదన కలుగుతుంది.

**వృషభ:** సోదరుల నుంచి ధనలాభం పొందుతారు. నూతన విద్యావకాశాలు లభిస్తాయి.

**మిథునం:** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ఇల్లు మారతారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

**కర్కాటకం :** ఆర్థిక వ్యవహారాలు పరిరక్షించుకోవడం కష్టం అవుతుంది .

**సింహం:** ఇతరుల విషయాల్లో జోక్యం వద్దు. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**కన్య:** శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు. రాజకీయ పైరవీలు లాభిస్తాయి.

**తుల :** ముఖ్య వ్యవహారాలలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. కార్య జయం.

**వృశ్చికం:** కుటుంబం క్షేమం కోసం ఆలోచిస్తారు. వాహన అమ్మకం, కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** బంధువులను కలిసి, ఆనందంగా గడుపుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మకరం :** సోదరుల నుంచి ధనలాభం పొందుతారు. పొగడ్తలకు పొంగిపోవద్దు.

**కుంభం:** ఇంటా బయటా ఏర్పడిన సమస్యలు తొలగును. ఆర్థిక లావాదేవీలు అనుకూలం.

**మీనం :** ఇతరుల నుండి సహాయం అందుకుంటారు. ముఖ్య విషయాలు గ్రహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోల, హైదరాబాద్

## ఎండ మంటలే!

>> 37.7 డిగ్రీలు, కామారెడ్డిలో 38.6 డిగ్రీలు, నాగర్‌కర్నూలులో 39 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 39.2 డిగ్రీలు, సిరిసిల్లాలో 39.1 డిగ్రీలు, కొత్తగూడెంలో 38.7 డిగ్రీలు, వరంగల్‌లో 37.8 డిగ్రీలు, సూర్యాపేటలో 38.9 డిగ్రీలు, ఖమ్మంలో 39.3 డిగ్రీలు, సంగారెడ్డిలో 39 డిగ్రీలు, రంగారెడ్డిలో 38.6 డిగ్రీలు, సిద్దిపేటలో 37.9 డిగ్రీలు, భువనగిరిలో 38.5 డిగ్రీలు, మల్కాజిగిరిలో 38.2 డిగ్రీలు, గద్వాల్‌లో 39.2 డిగ్రీలు, మహబూబాబాద్‌లో 38.7 డిగ్రీలు, వికారాబాద్‌లో 38.5 డిగ్రీలు, ములుగులో 39.4 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 37.6 డిగ్రీలు, జగిత్యాలలో 37.8 డిగ్రీలు, నారాణ్‌పేట్‌లో 38.2 డిగ్రీలు, భూపాలపల్లిలో 38.6 డిగ్రీలు, మెదక్‌లో 38.4 డిగ్రీలు, హైదరాబాద్‌లో 38.5 డిగ్రీలు, కరీంనగర్‌లో 37.4 డిగ్రీలు, పెద్దపల్లిలో 37.7 డిగ్రీలు, మంచిర్యాలలో 38 డిగ్రీలు, జనగామలో 37.1 డిగ్రీలు, హన్మకొండ జిల్లాలో 36.9 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలంగాణ ప్లానింగ్ బోర్డు వెల్లడించింది.

## కొండెక్కిన బంగారం

>> 1000కిపైగా పెరగింది. అంతర్జాతీయంగా పసిడికి డిమాండ్‌పెరగడంతో దేశీయంగాను ధరలు పెరుగుతున్నాయి. వెండిసైతం కిలో ఒక్కింటికి 1120మేర పెరిగి 78,570కి చేరింది. అమెరికాలో వెలువడిన ద్రవ్యోల్బణ గణాంకాలు ఆశించిన స్థాయిలో ఉన్నాయి. దీనితోజూన్‌నుంచి వడ్డీ రేట్లు తగ్గవచ్చన్న అంచనాలు పెరగడంతో పసిడిపైకి ఇన్వెస్టర్లు పెట్టుబడులు మళ్లించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్‌గోల్డ్ ఔన్స్ 31.10 గ్రాములు ఒక్కింటికి 2265.73 డాలర్ల వద్దట్రేడ్ అవుతోంది. ఇక పిఎంఐ సూచీ సహా అమెరికానుంచి వెలువడనున్న కీలక గణాంకాలు అమెరికా సెంట్రల్ బ్యాంకు ఫెడ్ రిజర్వు పరపతి విధాననిర్ణయాలను నిర్దేశించేవిధంగా ఉంటాయని బిఎన్‌పి పరిబాస్ అసోసియేట్ ఉపాధ్యక్షుడు ప్రవీణ సింగ్ వ్యాఖ్యానించారు.కొన్ని ప్రాంతాల్లో 24 క్యారెట్ల బంగారం ధరలు 69380వంతున ట్రేడ్ అయ్యాయి. అలాగే 22 గ్రాముల ధరలు కూడా కొన్ని చోట్ల పదిగ్రాములు 63,600వరకూ ట్రేడ్ అయినట్లు బులియన్ మార్కెట్ నిపుణులు చెపుతున్నారు. డిమాండ్‌ను బట్టి ప్రాంతాలవారీగా రేట్లుమారుతుంటాయని చెపుతున్నారు. అలాగే వెండిధరలు కూడా ఆకాశంలో విహరిస్తున్నాయి. కిలో వెండి ధరలు 78,600 రూపాయలుగా ఉన్నాయి. ముందురోజు 78వేలు మాత్రమే ఉన్న ధరలు సోమవారం 78,600వరకూ ఉన్నట్లు బులియన్ వర్తకులు చెపుతున్నారు. అదే హైదరాబాద్‌పరిస్థితినిచూస్తే కిలో ఒక్కింటికి 81,600రూపాయలుగాట్రేడ్ అయింది. ఢిల్లీలో మాత్రం 78,600గానే కొనసాగింది. హైదరాబాద్, కేరళ మార్కెట్లలోమాత్రమే కిలో వెండిధరలు 81,600గా కొనసాగినట్లు స్పష్టం అవుతోంది. డాలరుతోరూపాయి మారకం విలువలతోపాటు అంతర్జాతీయ మార్కెట్లలోని స్పాట్ మార్కెట్‌ధరలకు అనుగుణంగా దేశీయంగా బులియన్‌ధరలు మారుతుంటాయి.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:01/04/24

DAY - SINGAM SERIES Dr No:233
1st Prize Rs.100000/- 562886
2nd Prize Rs.7000/- 00755
3rd Prize Rs.3500/-
07831 18557 18943 34526 47854
49886 62370 68096 73189 76288
4th Prize Rs.200/-
1665 1753 2555 2569 4820 5410 5670
6573 9416 9672
5th Prize Rs.100/-
0365 1012 2496 4160 5194 5314 6300
7108 9380 9627
6th Prize Rs.50/-
0021 1698 3058 4842 6599 8199 9391
0066 1774 3123 4923 6619 8305 9550
0130 1820 3226 4957 6726 8356 9648
0203 1938 3604 5032 6787 8391 9665
0468 2006 3833 5325 6994 8404 9758
0515 2113 3906 5362 7070 8498 9766
0667 2142 3913 5472 7144 8538 9783
0959 2250 3958 5597 7613 8608 9802
0994 2405 3968 5751 7889 8627 9828
1015 2581 4156 5786 7935 8719 9894
1023 2615 4191 5952 7940 8720
1084 2641 4229 6208 7957 8792
1149 2713 4314 6221 7963 8930
1327 2809 4341 6366 8018 9145
1611 2960 4737 6534 8132 9365

DAY - KUIL SERIES Dr No:233
1st Prize Rs.100000/- 425585
2nd Prize Rs.7000/- 43025
3rd Prize Rs.3500/-
08090 08311 08802 26471 30606
36969 38107 74380 75923 99020
4th Prize Rs.200/-
0226 0343 3187 3240 4118 5416 6871
7440 7924 8082
5th Prize Rs.100/-
1374 1435 1669 2202 3424 3649 6137
6378 7087 7433
6th Prize Rs.50/-
0038 1061 1978 3744 5261 6464 8706
0093 1137 1989 3831 5376 6480 8908
0163 1214 2126 3973 5396 6494 8922
0174 1238 2196 4011 5430 6525 9105
0371 1252 2733 4026 5455 6586 9136
0591 1332 2740 4122 5606 6734 9329
0681 1436 2769 4166 5619 6761 9373
0688 1702 2813 4430 5787 6771 9778
0694 1754 3011 4481 6034 6792 9935
0786 1756 3065 4674 6189 6819 9978
0966 1860 3098 4701 6197 6822
0978 1864 3296 4899 6346 7229
0989 1866 3304 4945 6351 7260
1018 1942 3633 4958 6420 7556
1038 1949 3712 5232 6445 7745

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:01/04/24

DAY - ROSA SERIES Dr No:233
1st Prize Rs.100000/- 192372
2nd Prize Rs.7000/- 92805
3rd Prize Rs.3500/-
03953 09647 22130 30833 39591
64361 72184 73073 86463 92109
4th Prize Rs.200/-
1416 3152 3561 4274 4852 4996 5338
7772 7890 8383
5th Prize Rs.100/-
0493 1348 4127 4466 5064 5176 6251
7165 8505 9327
6th Prize Rs.50/-
0081 1892 3547 4888 7147 8255 9624
0152 2042 3821 5027 7216 8470 9652
0220 2298 3943 5477 7219 8700 9674
0363 2319 3948 5811 7242 8704 9680
0514 2347 3957 5862 7245 8839 9717
0763 2417 4085 5884 7323 8939 9732
0774 2584 4105 5939 7615 9014 9736
0824 2754 4455 5964 7642 9190 9754
1139 2970 4469 6041 7704 9193 9858
1235 3064 4510 6360 7791 9311 9884
1242 3066 4519 6405 7795 9332
1383 3098 4616 6671 7832 9402
1453 3329 4666 7000 7836 9428
1464 3361 4700 7002 7987 9431
1467 3458 4781 7083 8140 9498

DAY - DEAR SERIES Dr No:233
1st Prize Rs.100000/- 387384
2nd Prize Rs.7000/- 57638
3rd Prize Rs.3500/-
09544 19345 21129 32316 33685
36657 52296 85879 89744 90770
4th Prize Rs.200/-
1251 1779 2052 2827 3556 3878 5457
7564 9596 9986
5th Prize Rs.100/-
0286 0435 1583 1842 2278 2368 2533
3921 4337 6434
6th Prize Rs.50/-
0052 2156 3681 4898 6187 7540 9342
0547 2182 3844 4910 6198 7739 9448
0741 2196 4321 5031 6319 7751 9482
0750 2480 4368 5060 6368 8057 9511
0881 2549 4403 5208 6433 8487 9571
0903 2631 4434 5246 6497 8548 9731
0935 2810 4484 5402 6645 8561 9746
1074 2962 4502 5403 6664 8565 9776
1211 3001 4515 5466 6832 8632 9972
1305 3043 4552 5512 6881 8642 9988
1606 3083 4652 5519 6926 8904
1662 3144 4685 5541 6989 8967
1705 3293 4729 5553 7260 9026
1839 3301 4745 5922 7315 9251
2141 3543 4769 6183 7529 9319

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:01/04/24

DAY - THANGAM SERIES Dr No:233
1st Prize Rs.100000/- 848637
2nd Prize Rs.7000/- 84798
3rd Prize Rs.3500/-
10349 48440 54505 75474 77031
80529 81944 82037 93499 99175
4th Prize Rs.200/-
2395 2830 5142 5351 5465 6162 6499
8053 8553 8952
5th Prize Rs.100/-
0113 0357 0605 1687 1857 6890 7488
7767 8814 9298
6th Prize Rs.50/-
0048 1220 3977 5279 6908 8021 9327
0073 1495 4200 5367 7171 8138 9376
0191 1555 4306 5460 7186 8164 9635
0247 1841 4393 5488 7291 8239 9649
0283 2072 4405 5517 7295 8343 9652
0334 2110 4571 6009 7430 8482 9653
0401 2233 4703 6282 7637 8488 9668
0543 2302 4711 6288 7638 8494 9692
0664 2584 4779 6366 7702 8684 9707
0769 3205 4871 6388 7710 8743 9787
0790 3318 4888 6490 7823 8836
0816 3373 4942 6601 7869 8840
0904 3552 5153 6637 7890 8920
1153 3836 5166 6690 7897 9031
1177 3896 5264 6896 7938 9268

DAY - VAIRAM SERIES Dr No:92
1st Prize Rs.50000/- 321838
2nd Prize Rs.7000/- 58863
3rd Prize Rs.3500/-
02259 02592 05429 08870 28513
37855 38588 60795 70901 77311
4th Prize Rs.200/-
0156 0330 1826 2817 6552 6581 6802
7331 7869 9906
5th Prize Rs.100/-
0043 0077 1138 3191 3364 3741 4246
4772 5218 7298
6th Prize Rs.50/-
0115 1997 3657 5022 6265 7859 9228
0196 2004 3716 5119 6643 7980 9318
0212 2014 3827 5227 6654 8006 9325
0419 2026 3844 5304 6690 8013 9402
0621 2063 3904 5306 6838 8077 9464
0721 2241 4166 5454 7007 8080 9484
0903 2270 4225 5584 7052 8269 9574
1009 2282 4252 5598 7132 8272 9746
1028 2388 4265 5613 7371 8330 9815
1458 2637 4521 5680 7492 8450 9946
1464 2672 4562 5829 7522 8523
1663 2685 4728 5857 7615 8570
1734 3354 4964 6105 7625 8717
1785 3557 4997 6170 7634 8848
1800 3588 5008 6241 7729 9081

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:01/04/24

DAY - NALLANERAM SERIES Dr No:233
1st Prize Rs.50000/- 541727
2nd Prize Rs.7000/- 16890
3rd Prize Rs.3500/-
00886 06148 06242 23201 31923
34021 61040 84859 89380 97330
4th Prize Rs.200/-
0622 0930 1740 1797 3007 6323 6359
6846 8697 8715
5th Prize Rs.100/-
0876 1224 2020 2418 3207 4403 4850
6457 9206 9493
6th Prize Rs.50/-
0138 1758 2995 4210 5635 6953 8874
0246 1908 3002 4262 5676 6983 9091
0267 1959 3129 4885 5851 7024 9249
0459 1961 3281 5145 5971 7277 9284
0477 1963 3324 5183 5998 7303 9307
0554 1984 3348 5211 6027 7317 9354
0804 1993 3533 5232 6168 7368 9562
0855 2471 3704 5340 6246 7460 9573
1082 2512 3713 5382 6342 7572 9627
1159 2523 3752 5390 6648 7812 9977
1396 2688 3843 5457 6687 7946
1397 2692 3905 5524 6715 8006
1679 2753 4002 5542 6797 8102
1684 2877 4061 5604 6841 8466
1723 2895 4187 5610 6899 8748

DAY - MANI SERIES Dr No:92
1st Prize Rs.50000/- 913688
2nd Prize Rs.7000/- 46533
3rd Prize Rs.3500/-
09437 09958 17380 30457 33674
34291 45833 66887 76105 99002
4th Prize Rs.200/-
1978 4342 4554 5558 6144 6314 6698
6756 6816 6869
5th Prize Rs.100/-
1614 2239 2504 4294 5789 6308 7768
8769 9127 9491
6th Prize Rs.50/-
0148 1005 2894 4933 6497 7775 9229
0176 1035 3191 5039 6606 8006 9274
0203 1233 3290 5098 6713 8312 9301
0395 1290 3488 5103 6724 8447 9370
0419 1345 3508 5287 6782 8510 9505
0458 1506 3654 5328 6823 8536 9519
0493 1703 3807 5454 6838 8649 9600
0495 1706 3863 5484 6867 8661 9757
0546 1768 4022 5553 6949 8746 9810
0573 2227 4126 5721 7066 8767 9811
0615 2459 4352 5795 7268 8782
0662 2467 4408 5931 7305 8832
0770 2497 4581 6142 7314 8902
0876 2660 4596 6229 7425 8954
0970 2736 4876 6484 7766 9124

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:01/04/24

DAY - KUMARAN SERIES Dr No:233
1st Prize Rs.50000/- 522659
2nd Prize Rs.7000/- 36933
3rd Prize Rs.3500/-
03491 10666 21829 31268 45297
68224 71077 82183 83445 92628
4th Prize Rs.200/-
1397 2498 3240 3405 3857 5271 6400
8203 8723 9196
5th Prize Rs.100/-
3108 3570 4826 5115 6576 6949 8117
8694 9365 9525
6th Prize Rs.50/-
0148 1778 3249 5047 5945 7306 8794
0150 1819 3727 5077 5964 7396 8823
0499 1869 3945 5114 5972 7413 8980
0550 1894 3957 5185 6189 7441 9084
0833 2077 4136 5187 6264 7665 9618
0945 2086 4138 5283 6322 7766 9642
1103 2196 4395 5462 6341 7814 9692
1248 2209 4441 5541 6351 8110 9725
1465 2378 4509 5655 6433 8171 9749
1692 2550 4599 5662 6616 8312 9787
1709 2621 4769 5724 6876 8330
1711 2646 4778 5738 6947 8336
1736 2768 4819 5867 7159 8497
1737 2838 4827 5877 7172 8560
1754 3170 4968 5926 7190 8635

DAY - VISHNU SERIES Dr No:233
1st Prize Rs.50000/- 532912
2nd Prize Rs.7000/- 58489
3rd Prize Rs.3500/-
00169 42503 46450 67461 74082
77472 79885 86248 88346 97474
4th Prize Rs.200/-
0827 2121 3510 4927 5047 6191 6952
7808 7852 9133
5th Prize Rs.100/-
1015 1390 1486 1705 3876 5622 5859
7113 8295 8303
6th Prize Rs.50/-
0119 1192 3222 5573 6369 7440 9209
0227 1245 3392 5650 6547 7544 9263
0259 1555 3450 5743 6608 7692 9277
0292 1929 3701 5757 6609 7779 9552
0387 1957 4267 5779 6651 7997 9660
0475 1999 4285 5837 6654 8009 9688
0531 2012 4365 5865 6665 8033 9691
0540 2014 4708 5921 6675 8128 9704
0619 2030 4719 5935 6729 8302 9928
0848 2035 4937 5937 6782 8416 9946
0856 2248 4971 5967 6814 8510
0864 2501 5137 6096 7086 8588
0987 2511 5200 6099 7107 8627
0998 2659 5204 6108 7378 8706
1130 3057 5424 6119 7427 8854

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:01/04/24

DAY - SWARNALAXMI SERIES Dr No:233
1st Prize Rs.50000/- 735437
2nd Prize Rs.7000/- 68663
3rd Prize Rs.3500/-
13574 24896 35831 46846 57218
68111 79117 79816 81509 92427
4th Prize Rs.200/-
0466 0569 1109 1212 1507 1769 2061
5159 5917 7947
5th Prize Rs.100/-
1350 1655 2372 2775 3239 3244 4658
6898 8095 8602
6th Prize Rs.50/-
0158 1839 3026 4499 5539 7512 8820
0279 1870 3030 4597 5779 7532 8827
0289 2153 3216 4608 5955 7772 8914
0331 2171 3358 4654 6250 7790 8933
0416 2219 3408 4917 6413 7797 9190
0463 2242 3620 4924 6421 7842 9392
0758 2279 3710 4942 6442 7914 9545
0814 2281 3788 4971 6486 7919 9724
0939 2305 3894 5008 6618 8315 9767
1394 2480 3937 5040 6726 8389 9793
1398 2707 3977 5175 6851 8503
1583 2742 4285 5262 7087 8509
1639 2804 4367 5331 7191 8707
1680 2946 4429 5390 7345 8728
1733 2963 4487 5460 7487 8771

DAY - LION SERIES Dr No:92
1st Prize Rs.50000/- 178970
2nd Prize Rs.7000/- 45992
3rd Prize Rs.3500/-
12473 23124 34192 45495 56397
67401 67816 78468 89932 91372
4th Prize Rs.200/-
1160 1435 3090 4043 4127 4334 6529
7408 8694 9168
5th Prize Rs.100/-
1150 2170 2905 2963 3328 4001 5628
6636 8505 9463
6th Prize Rs.50/-
0127 1109 2369 4059 5949 7453 8770
0137 1191 2443 4296 5952 7499 8880
0143 1427 2619 4327 6206 7586 8904
0232 1456 2681 4363 6284 7643 9060
0252 1460 2700 4433 6302 7823 9147
0256 1497 3040 4589 6596 7850 9165
0311 1714 3206 5187 6612 7903 9393
0494 1840 3236 5251 6785 8013 9553
0630 1991 3332 5332 6859 8105 9730
0638 1996 3377 5390 6905 8109 9916
0689 2055 3621 5440 6923 8535
0696 2216 3788 5467 6970 8559
0745 2218 3801 5487 7034 8632
0888 2317 3886 5863 7085 8710
0943 2340 3905 5906 7283 8711

# టెట్ ఫీజుల పెంపు విద్యార్థులు, నిరుద్యోగులను మోసగించడమే

## సిఎం రేవంత్‌రెడ్డికి బిఆర్ఎస్ నేత, మాజీమంత్రి హరీశ్‌రావు లేఖ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 1:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫీజులను భారీగా పెంచడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ విద్యార్థులకు ఇచ్చే రాయితీని విస్మరించడం విద్యార్థులు, నిరుద్యోగులను మోసం చేయడమేనని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆక్షేపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. అనేక కష్టాలకు ఓర్చి ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమయ్యే విద్యార్థులు, నిరుద్యోగుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడం బాధకరమన్న ఆయన దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టెట్ ఒక పేపర్ రాసినా, రెండు పేపర్లు రాసినా ఫీజు రూ.400లు మాత్రమే అన్న హరీశ్‌రావు, ఇప్పుడు టెట్ ఒక పేపర్‌కు రూ.1000, రెండు పేపర్లకు రూ.2000 ఫీజుగా వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. సిబిఎస్ఈ నిర్వహించే సీటెట్‌తో పోల్చితే, టెట్ ఫీజులు రెట్టింపుగా ఉన్నాయని పేర్కొన్నారు. రిజర్వుడ్ విద్యార్థులకు ఫీజు రాయితీ కల్పించకుండా జనరల్ కేటగిరీ విద్యార్థులతో సమానంగా ఒకే తరహా ఫీజులను అమలు చేయడం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమని ఆక్షేపించారు. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న సీ-టెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు సిబిఎస్ఈ ఫీజు రాయితీని అమలు చేస్తున్నారని కానీ, టెట్‌లో మాత్రం తెలంగాణ ప్రభుత్వం రాయితీ ఇవ్వడం లేదని అన్నారు. టెట్ ఫీజుల పెంపు, రిజర్వుడ్ విద్యార్థులకు ఫీజు రాయితీ కల్పించపోవడాన్ని నిరసిస్తూ బిఎడ్, డిఎడ్ అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా పోరాడుతున్నారని, పుస్తకాలు వదిలి రోడ్లకెక్కి ఉద్యమిస్తున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం, ఇదేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన అని ప్రశ్నించారు. నిరుద్యోగుల నుంచి రూపాయి ఫీజు తీసుకోకుండా దరఖాస్తులు స్వీకరి స్తామని మేనిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్, ఇప్పుడు ఫీజుల పేరుతో నిరుద్యోగుల నడ్డి విరిస్తోందని అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వెంటనే టెట్ ఫీజులు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే విద్యార్థులు, నిరుద్యోగుల తర ఫున పోరాటం తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు. ఉపా ధ్యా య అర్హత పరీక్ష(టెట్) దరఖాస్తుకు తెలంగాణ విద్యాశాఖ ఇటీ వల రుసుములను భారీగా పెంచిన విషయం తెలిసిందే. గతంలో ఒక పేపర్ రాస్తే రూ.200 రుసుము ఉండగా, దాన్ని రూ.వెయ్యికి పెంచింది. రెండు పేపర్లు రాస్తే గతంలో రూ.300 రుసుము ఉండ గా, దాన్ని రూ.2000కు పెంపుదల చేసింది. ఈ మేరకు టెట్‌కు సంబంధించిన సమాచార పత్రాన్ని శుక్రవారం విడుదల చేసింది. ఇందులో రుసుము వివరాలు, ఇతర అంశాలను వెల్లడించింది.

# జ్ఞానవాపి మసీదు సెల్లార్‌లో పూజలకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** ఉత్తరప్రదేశ్ వారణాసిలోని జ్ఞానవాపి మసీదు వివాదంపై సుప్రీంకోర్టు సోమవారం కీలకతీర్పు ఇచ్చింది. మసీదు దక్షిణం వైపున్న సెల్లార్‌లో హిందువులు ప్రార్థన లకు అనుమతి నిరాకరించాలన్న మసీదు కమిటీ అభ్యర్థనను సుప్రీంకోర్టు తిర స్కరించింది. అయితే మసీదు ఆవరణలో హిందువులు పూజలు చేసుకునే అంశంలో మాత్రం ప్రస్తుతానికి యథాతథ స్థితి కొనసా గించాలని స్పష్టం చేసింది. మసీదు సెల్లార్‌లో హిందువులు పూజ లు చేసేందుకు అనుమతి నిరాకరించాలన్న మసీదు కమిటీ పిటిషన్‌ను ఫైనల్‌గా జులైలో విచారిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. కాగా మసీదు సెల్లార్‌లో హిందువులు పూజలు చేసుకోవచ్చని గతంలో వారణాసి జిల్లా కోర్టు తీర్పునివ్వగా ఈ తీర్పును అలహాబాద్ హైకోర్టు కూడా ధ్రువీకరించింది.

# రూ.151 చెల్లిస్తే భక్తుల ఇంటికే భద్రాద్రి కల్యాణ తలంబ్రాలు

## టిఎస్ఆర్టీసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే శ్రీసీతారామచంద్రుల కల్యాణోత్సవ తలంబ్రాలను భక్తులకు అందజేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ఆర్టీసి) యాజమాన్యం నిర్ణయించింది. గత యేడాది మాదిరిగానే ఈసారి కూడా రాష్ట్ర దేవాదాయ శాఖ సహకారంతో రాములోరి కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇళ్ల వద్దకు చేరవేసే పవిత్రకార్యానికి శ్రీకారం చుట్టింది. ఎంతో విశిష్టత కలిగిన ఈ తలంబ్రాలు కోరుకునే భక్తులు టిఎస్ఆర్టీసి లాజిస్టిక్స్ కేంద్రాల్లో రూ.151 చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. శ్రీసీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు టిఎస్ఆర్టీసి హోండెలివరీ చేస్తుంది. హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో సోమవారం భద్రాద్రి శ్రీసీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్, తలంబ్రాల బుకింగ్‌ను టిఎస్ఆర్టీసి ఎండి విసి సజ్జనార్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియమనిష్టలతో గోటితో ఒలిచి తీసిన కోటి బియ్యం గింజలను తలంబ్రాలుగా ఎన్నోయేళ్లుగా రాములోరి కల్యాణంలో ఉపయోగిస్తున్నారని చెప్పారు. విశిష్టమైన ఈ తలంబ్రాలను భక్తుల ఇంటికి చేర్చాలని రెండేళ్ల క్రితమే టిఎస్ఆర్టీసి నిర్ణయించిందనీ, ఈ ప్రయత్నానికి భక్తుల నుంచి మంచిస్పందన లభించిందన్నారు. సంస్థపై ఉన్న విశ్వాసంతో భక్తులు భారీసంఖ్యలో తలంబ్రాలను బుక్ చేసుకుంటున్నారని తెలిపారు. 2022లో దాదాపు 89 వేల మంది భక్తులు తలంబ్రాలను బుక్ చేసుకోగా, గత యేడాది 1.17 లక్షల మంది భక్తులకు తలంబ్రాలను సంస్థ అందజేసిందన్నారు. భద్రాదిలో ఈనెల 17న అంగరంగవైభవంగా జరిగే శ్రీరామ నవమి వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ సేవల్ని వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని టిఎస్ఆర్టీసి లాజిస్టిక్స్ కౌంటర్లలో తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చనీ, అలాగే, తలంబ్రాల సేవలను పొందగోరే భక్తులు టిఎస్ఆర్టీసి కాల్‌సెంటర్ 040 23450033, 69440000, 69440069ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఆర్టీసి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా.వి. రవీందర్, ఇడి కృష్ణకాంత్, సిటిఎం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



సోమవారం హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో భద్రాద్రి శ్రీసీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టిఎస్ఆర్టీసి ఎండి విసి సజ్జనార్

# 2023-24లో రూ.52 వేల కోట్లు దాటిన అప్పులు

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** గత నెలాఖరుతో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరాంతానికి తెలంగాణ సర్కార్ చేసిన మొత్తం అప్పు 52,148 కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌లో ఆర్థిక సంవత్సరాంతానికి 38,234.94 కోట్ల రూపాయల మేర రుణాలను సేకరించాలని ప్రతిపాదించింది. అయితే వార్షిక అంచనా బడ్జెట్‌లో పేర్కొన్న మొత్తం కంటే 13,913 కోట్ల రూపాయలు ఎక్కువ అప్పులు చేసింది.

ఈ మొత్తం అప్పుల్లో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో చేసిన అప్పులు 18,100 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. ఇందులో రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను బహిరంగ మార్కెట్లో వేలం వేయడం ద్వారా 15,100 కోట్ల రూపాయలు, హడ్కో నుండి మరో 3 వేల కోట్ల రూపాయలను తీసుకొచ్చింది. నెలవారీగా తెచ్చిన రుణాలను పరిగణలోకి తీసుకుంటే డిసెంబరు 23న 1,400 కోట్ల రూపాయలు, జనవరి 16న 2,000 రూపాయలు, ఇదే నెల 23న మరో 1,000 రూపాయలు, ఫిబ్రవరి 6న 2,000 రూపాయలు, 13న 1,000 రూపాయలు, మార్చి 5న 2,000 రూపాయలు, 12న 2,000 రూపాయలు, 19న 2,000 రూపాయలు, 26న మరో 1,700 రూపాయల మేర నూతన సర్కార్ అప్పులు తీసుకొచ్చింది. వీటితో పాటు హడ్కో నుండి ఇంకో 3,000 రూపాయలను కూడా రుణంగా సేకరించింది.

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL -II**
**At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad**
**O.A. No.686 of 2023**
**Between:**
**IDBI Bank Ltd, Kukatpally Branch, Hyderabad, Rep by its Asst General Manager ...Applicant**
**And**
**M/s Smartex Plastic Industires & Others ..Defendants**
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1) **M/s Smartex Plastic Industries,** Rep by its **Prop: Mrs Ch Malleswari,** Shop No.103, HMT Welfare Bhavan HMT, JNTU, Kukatpally, Hyderabad-500 085.
2) **Mrs Chavan Malleswari, W/o Sri Maheswara Rao,** R/o Flat No.2018, Block G, Bhavyas Tulsivanam, Navodaya Colony, Kukatpally, Hyderabad-500072.
3) **Mr Suresh Raju, S/o Not Known to applicant,** R/o Flat No.2018, Block G, Bhavyas Tulsivanam, Navodaya Colony, Kukatpally, Hyderabad-500072.
**..Defendant/s**
Please take the summons in the above **O.A.No.686/2023** filed by the Applicant for Recovery of Money of **Rs.39,99,778.00** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha"** Daily Newspaper and posted the matter to **09.05.2024.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and Properties disclosed under serial number 3A of the original allpication, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are directed to appear before Debts Recovery Tribunal-II, 1st floor, Triveni complex, Abids, Hyderabad - 500001, in person or through an Advocate and file written statement on **09-05-2024 at 10.30 am,** and show cause as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
**(By order of the DRT II, Hyderabad)**
**REGISTRAR**
**DEBTS RECOVERY TRIBUNAL-II,**
**HYDERABAD.**

# కెసిఆర్, జగన్ నల్లగొండపై కుట్రల ఫలితమే కరవు

### కట్టిన ప్రాజెక్టు తన హయాంలో కూలినందుకు కెసిఆర్ సిగ్గుపడాలి

### 23 టిఎంసిల మేడిగడ్డ నీరు బిఆర్ఎస్ ప్రభుత్వమే సముద్రంలో వదిలింది

### ఎంఎస్‌పికి ధాన్యం కొనుగోలు చేయని మిల్లర్లపై చర్యలు : మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** కెసిఆర్, జగన్ ఇద్దరు కలిసి నల్లగొండపై కుట్రలు చేశారని అందుకే కరువు వచ్చిందని నీటిపారుదల, సివిల్‌సప్లయ్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్ ప్రస్టేషన్ లో కెసిఆర్ వాస్తవాలు వక్రీకరణ చేస్తూ మాట్లాడినారని ఆయన మాట్లాడినది ప్రతిదీ అబద్దమే అని ఆయన అన్నారు. ప్రభుత్వం పోయింది పార్టీ పోతుందని ఆయనకు భయం పట్టుకొందని ఉత్తమ్ నిందించారు. టిఆర్ఎస్ బిఆర్ఎస్‌గా మారింది ఇక అది విఆర్ఎస్‌గా మారుతుందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్‌కు ఒక్కసీటు రాదు అని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రెస్‌మీట్ జనరేటర్‌మీద పెట్టారు కరెంటు పోయిందని తప్పుడు ప్రచారం చేశారు అని ఆయన అన్నారు. జనరేటర్ ఆగితే కూడా అది మా తప్పా అని ఆయన అన్నారు. మేం ఇరువైనాలుగు గంటలు కరెంటు ఇస్తున్నాం అని అన్నారు. రాష్ట్రంలో 7149 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం సేకరణ చేస్తున్నామని ఉత్తమ్ తెలిపారు. మిల్లర్లు కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని ఎవరైనా రైతును మోసం చేస్తే పూర్కొమని తెలిపారు. ఎన్టీపిసి నాలుగువేల మెగావాట్ల పవర్ ఉత్పత్తి అన్నారు. వాస్తవానికి 1600మెగావాట్లు ఉత్పత్తిచేస్తుంది అని తెలిపారు. యాదాద్రికి ఎక్కడ నష్టం వాటిల్లుతుందో అని కెటిఆర్ ఎన్‌టిపిసికి సహకరించలేదని ఉత్తమ్ ఆరోపించారు. రైతుకు కెసిఆర్ క్షమాపణ చెప్పాలి పంటనష్టం బాధ్యత ఆయనదే అని అన్నారు. వరదలు వస్తే రైతుకు పైసా ఇవ్వలేదు. ఎన్నికల ముందు రెండు జిల్లాలలో డ్రామాలు చేస్తున్నాడు అని ఆయన అన్నారు. సాగునీటి రంగాన్ని పూర్తిగా సర్వనాశనంచేశారని అన్నారు. కెసిఆర్ సిగ్గుతో తలవంచుకోవాలి అని ఆయన అన్నారు. ఇంతదోపిడిఎక్కడకూడా జరగలేదు. కాళేశ్వరం గురించి మాట్లాడాలి అంటే కామన్‌సెన్స్ ఉండాలి కెసిఆర్ మాటలు వికారంగా ఉన్నాయి. నువ్వుకట్టిన ప్రాజెక్టు నీహయంలోనే కూలింది సిగ్గు ఉందా అని ఆయన అన్నారు. వర్షాలు తక్కువ పడ్డాయి నీళ్ళు తక్కువ ఉన్నాయని ఆయన అన్నారు. రైతులను ఆదుకొనే ప్లాన్ చేస్తున్నాం అని ఆయన తెలిపారు. పోలీస్‌శాఖను ఉపయోగించుకొని ఫోన్ ట్యాప్ చేసి ఇప్పుడు వాళ్ళను న్యూట్రల్‌గా ఉండాలనిహితవు చెప్పడం నీకే చెల్లు అని ఆయన అన్నారు.




సోమవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

# పదేళ్లు సిఎంగా ఉన్న వ్యక్తి ఇంతలా దిగజారుతారా?

### కెసిఆర్‌పై ఉపముఖ్యమంత్రి భట్టి ఆగ్రహం

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** గులాబి నేతలు భారీగా కాంగ్రెస్‌లో చేరుతుంటే కెసిఆర్ తట్టుకోలేక అవాస్తవాలను ఆపాదిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టీవిక్రమార్క అన్నారు. ఢిల్లీలో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ పదేళ్ళ పాలనలో ఆర్థిక క్రమశిక్షణ లేకుండా రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల పాలుచేశారని భట్టీ దుయ్యబట్టారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తాను కట్టిన ఇల్లును తానే తగలబెట్టిపోయరని డిప్యూటీ ముఖ్యమంత్రి విమర్శించారు. ఏడు లక్షల కోట్లకు పైగా అప్పులతో రాష్ట్ర ప్రజలపై రుణభారం మోపారని భట్టి ఆక్షేపించారు. సూర్యాపేటలో కెసిఆర్ చేసిన వ్యాఖ్యలకు ఆయన స్పందిస్తూ పదేళ్ల సిఎంగా ఉన్న వ్యక్తి ఇంతగా దిగజారుతారా అని ప్రశ్నించారు. కట్టుకథలు చెప్పి ప్రజలను మభ్య పెట్టాలని ప్రయత్నించారని మండిపడ్డారు. పదేళ్లపాలనలో ఆయన ఇచ్చిన హామీలు ఏవి ఆచరించారో చూపాలని సవాల్ విసిరారు. రాష్ట్రానికి నాలుగువేల మెగావాట్ల విద్యుత్ ఇవ్వాలని విభజన చట్టంలో ఉందని భట్టి తెలిపారు. విభజనచట్టం ప్రకారమే తెలంగాణకు ఎన్టీపిసిసి మంజూరైందని తెలిపారు.

# బేగంపేట, శంషాబాద్ విమానాశ్రయాల్లోనూ తనిఖీలు

### ఎన్నికల ప్రవర్తనా నియామావళి పటిష్టంగా అమలు చేయాలి: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుపై సోమవారం సచివాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాంతిభద్రతల పరిస్థితి, చెక్‌పోస్టులలో సీజ్ చేసిన నగదు, ఓటర్లను ప్రభావితం చేసే ఇతర వస్తువుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. బేగంపేటతో పాటు శంషాబాద్ విమానాశ్రయంలో కూడా తనిఖీలు చేయాలని సిఎస్ ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పొరుగు రాష్ట్రాలలో ఎన్నికలు జరిగినప్పుడు సరిహద్దు జిల్లాల్లో డ్రై డేలను తెలియజేయాలన్నారు. స్మగ్లర్లు ఉపయోగించే రహస్య మార్గాలను గుర్తించాలన్నారు. దీని ద్వారా సీజ్‌లకు సహాయపడే నిఘా పెంచాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు.

అన్ని పొరుగు రాష్ట్రాలలో అంతరాష్ట్ర సమావేశాలు నిర్వహించామని, రాష్ట్రంలో 85 సరిహద్దు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని డిజిపి రవిగుప్త తెలిపారు. ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు నిఘాను పెంచామని, దీని ఫలితంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిన ఈ పక్షం రోజులలో సుమారు రూ.35కోట్లు స్వాధీనం చేసుకోగలిగామని అధికారులకు సిఎస్‌కు వివరించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకటించిన తరువాత సమీకృత సరిహద్దు చెక్‌పోస్టుల ద్వారా వానిజ్య పన్నుల శాఖ నిఘాను పెంచిన ఫలితంగా రూ.5.19 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ టికె శ్రీదేవి వివరించారు. వాణిజ్య పన్నుల శాఖ రాష్ట్రం నుంచి బయటకు వచ్చి వెళ్లే వస్తువులను కూడా మ్యాప్ చేసిందన్నారు. ఫలితంగా నేరస్తులను పట్టుకోవడం సులభతరం అయిందని, ఓటర్లను ప్రభావితం చేసే వస్తువుల తయారీ, వ్యాపారం గోడౌన్‌లపై కూడా నిఘా పెంచామని టికె శ్రీదేవి తెలిపారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, హోంశాఖ ముఖ్యకార్యదర్శి జితేందర్, సీనియర్ పోలీసు అధికారులు, మహేష్‌భగవత్, సంజయ్ జైన్, రవాణా, రహదారులు భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీనివాసరాజు, రవాణాశాఖ కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్‌లు పాల్గొన్నారు.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II**
**1st Floor, Triveni Complex, Abids, Hyderabad**
**O.A. No.201 of 2023**
**HDFC Bank Ltd ... Applicant**
**And**
**Lavudya Ravinder ..Defendant(s)**
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1) **Lavudiya Ravinder, S/o Shankar Lavudiya,** Age: 32 Years, Occ: Business, #27, Narasipalle, Ananthavaram Balmoor, Mahabubnagar-509401, Telangana State. **Also at: Lavudiya Ravinder, S/o Shankar Lavudiya,** Age: 32 Years, Occ: Business, Flat No.302, Star Avenue, Bandlaguda, Hyderabad-500091, Telangana State. **Also at: Mr Lavudiya Ravinder, S/o Shankar Lavudiya,** Age: 32 Years, Occ: Business, C/o Eswara Rice Traders, Plot No.3/P, KK Nagar II, Gandhamguda, Gandipet, Hyderabad-500091, Telangana State. **Also at: Mr Lavudiya Ravinder, S/o Shankar Lavudiya,** Age: 32 Years, Occ: Business, Door No.44-617/2A, Moulali, Hyderabad-500091, Telangana State. **Also at: Mr Lavudiya Ravinder, S/o Shankar Lavudiya,** Age: 32 Years, Occ: Business, R/o P.No.28, Sy No.20, 2nd Floor, Gandhamguda, Hyderabad-500091, Telangana State. **..Borrower**
**..Defendants**
Please take the summons in the above **O.A.No.201of 2023** filed by the Applicant for Recovery of Money of **Rs.34,12,619.13 Ps.** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha"** Telugu Daily and posted the matter to **02.05.2024.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **02.05.2024 at 10.30 a.m** at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence **07th Day of March, 2024.**
**(By order of the Court)**
**ASST REGISTRAR**
**DEBTS RECOVERY TRIBUNAL-II,**
**HYDERABAD.**

**IN THE COURT OF HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD**
**O.S. No. 5705 OF 2023**
**BETWEEN :**
**M/s. ICICI Bank Ltd. ....Plaintiff**
**Versus**
**Mr. Badugu Srinivas ...Defendant**
**TO,**
Mr. Badugu Srinivas, S/o. Badugu Ramulu, Aged : 45 Years, Occ: Senior Executive, R/o. H.No. 10-80/7, Ambedkar Colony, Patancheruvu, Near Nalla Pochamma Temple, Hyderabad, Telangana- 502 319
**And also at**
5-129, SC Colony, Veeravaram Kadiiam, East Godavari, Andhra Pradesh- 533 126
**And also at**
Aurobindo Pharma Ltd. Borapatla Village, Hatnoor Mandal, Medak, Telangana- 502 296.
(M) 8008550883
Email: 125 srinivasb@gmail.com
**...Defendant**
Whereas the Plaintiff herein has instituted the suit **O. S. No. 5705 of 2023** against you for recovery of an amount of **Rs. 3,95,409.57/-** along with interest. Take notice that the above suit is posted to **22.04.2024** for your appearance on which day you are required to be present before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court, Hyderabad, at **10.30 A.M.** either personally or through a counsel duly instructed, in case you fail to appear before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court, Hyderabad, on **22.04.2024** at **10.30 A.M.** the suit will be heard and determined in your absence.
**(BY THE ORDER OF THE COURT)**
**B. Ravindra Reddy,**
**Advocate,**
**Off : Flat No. 204, 3rd Floor, H. No.2-2-14/2, Praveen Residency, D.D Colony, Near OU Campus, Hyderabad-500 007.**

# ఆ పాపం బిఆర్ఎస్ నేతలదే

### వారి ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేశాం

### వాహనాల్లోని డబ్బు జప్తు చేశాం

### మాజీ డిసిపి రాధాకిషన్‌రావు రిమాండు రిపోర్టులో వెల్లడి

### పోలీసు వాహనాల్లో డబ్బు తరలింపుపై బిఆర్ఎస్ నేతల విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచల నం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయిన టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావు రి మాండు రిపోర్టులో సంచలన విషయాలు వెలుగు చూశాయి. తాను టాస్క్‌ఫోర్స్ డిసిపిగా పనిచేసిన సమయంలో అప్పటి బిఆర్ఎస్ ముఖ్య నేతల ఆదేశాల ప్రకారం, నాటి ఎస్ఐబి సూచనలకు అనుగుణంగా కాంగ్రెస్, బిజెపి నేతలను టార్గెట్ చేసి వారి ఫోన్‌లను ట్యాపింగ్ చేసినట్లు, దీని ఆధారంగా దుబ్బాక, హుజూర్‌నగర్, మును గోడు ఉప ఎన్నికల్లో వారి సంబంధీకుల వాహనాలపై దాడిచేసి కోట్ల రూపాయలను జప్తు చేసినట్లు రాధాకిషన్ రావు వెల్లడించినట్లు రిమాండు రిపోర్టులో వుంది. అప్ప ట్లో జరిగిన మూడు ఉప ఎన్నికల వేళ ప్రతిపక్ష నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చేసిన మాట నిజమేనని ఆయన అంగీకరించారని రిమాండు రిపోర్టులో వుంది. ఎస్ఐబి ఫో న్ ట్యాపింగ్ కేసులో రాధాకిషన్ రావు ఎ4గా వుండడం తెలిసిందే. ఈ కేసులో ఆయనను అరెస్టు చేసిన పశ్చిమ మండల పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించడం విదితమే. ఆయనను విచారించిన సందర్భంగా వెల్లడైన వివరాలను, ఇందులో రాధాకిషన్ రావు అంగీకరించిన విషయాలను పోలీసులు రిమాండు రిపోర్టుగా నాంపల్లి కో ర్టుకు సమర్పించారు. ఇందుకుగానూ హైదరాబాద్‌కు సంబంధించి అదనపు ఎస్పిగా వున్న తిరుపతన్నను నియమించుకున్నట్లు రిమాండు రిపోర్టులో వుంది. అప్పట్లో భ వ్య సిమెంట్ యజమాని ఆనంద్ ప్రసాద్‌కు సంబంధించి జప్తు చేసిన 70 లక్షల రూపాయల నగదు ఫోన్ ట్యాపింగ్‌లో వెల్లడైన సమాచారం ఆధారంగా పట్టుకోవడం జ రిగిందని, దుబ్బాక ఉప ఎన్నికల వేళ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు బంధువులకు సంబంధించి జప్తు చేసిన కోటి రూపాయలు, మునుగోడు ఉప ఎన్నికల సందర్భం గా కోమటి రాజగోపాల్ రెడ్డి సంబంధీకుల వద్ద జప్తు చేసిన మూడున్నర కోట్ల రూపాయలు ఇందులో భాగంగా జరిగినవేనని ఆ రిమాండు రిపోర్టులో వుంది. ఇదంతా అప్పట్లో బిఆర్ఎస్‌లో ముఖ్య నేతలుగా వున్న వారి ఆదేశాల మేరకు, నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు సూచనల ప్రకారం జరిగిందని, ఇందులో తనతో పాటు తన సహచర అధికారులు సిబ్బంది ప్రత్యేకంగా ఏర్పాటైన బృందంలో వున్నామని రాధాకిషన్ రావు రిమాండు రిపోర్టులో వుంది. కాగా రాధాకిషన్ రావు అరెస్టు సమయం లో గత అసెంబ్లీ ఎన్నికల వేళ తాను తన సహచర అధికారులు, ఇతర సిబ్బంది పోలీసు వాహనాలలో ఒక ప్రధాన పార్టీ అభ్యర్థుల కోసం డబ్బులను తరలించినట్లు అ ంగీకరించడం తెలిసిందే. రాధాకిషన్ రావు టాస్క్‌ఫోర్స్ డిసిపిగా వుంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మండల పోలీసులు వెల్లడించడం విదితమే. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎ4గా వున్న రాధాకిషన్ రావు ఇదే సమయంలో గత అసెంబ్లీ ఎన్నికల వేళ పోలీసు వాహనాలలో డబ్బులను తరలించినందుకు ఆయనపై మరో కేసును నమోదు చేసేందుకు పోలీసులు నిర్ణయించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో రాధాకిషన్ రావుతో పాటు అదనపు ఎస్పిలు భుజంగరావు, తిరుపతన్న, ప్రణీత్‌రావులను నిందితులుగా చేర్చగా ఎన్నికల సమయంలో పోలీసు వాహనాలలో డబ్బులను తరలించినందుకు ఇప్పటి వరకు రాధాకిషన్ రావును మాత్ర మే నిందితుడుగా చూపారు. ఇందులో అప్పట్లో రాధాకిషన్ రావుకు సహాయపడిన మరికొందరు అధికారులను విచారిస్తున్నారు. వీరిలో కొందరిని నిందితులుగా చూపు తూ అరెస్టు చేసే వీలుండగా మరికొందరిని సాక్షులుగా చూపనున్నట్లు తెలిసింది.

### రాధాకిషన్‌రావు కస్టడీ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా

ఇదిలావుండగా ఫోన్ ట్యాపింగ్ కేసుతో పాటు గత అసెంబ్లీ ఎన్నికల వేళ పోలీసు వాహనాలలో ఒక పార్టీ అభ్యర్థులకు డబ్బులు తరలించిన విషయంలో మరింతగా విచారించేందుకు రాధాకిషన్ రావును పది రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పశ్చిమ మండల పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై నాంపల్లి కోర్టు విచారణను మంగళవా రానికి వాయిదా వేసింది. పోలీసుల పిటిషన్‌పై రాధాకిషన్ తరపు న్యాయవాది అభ్యంతరాల నేపథ్యంలో కస్టడీ పిటిషన్‌ను నాంపల్లి కోర్టు విచారణను వాయిదా వేసిం ది. దీనిపై మంగళవారం నాంపల్లి కోర్టు నిర్ణయం వెలువరించే వీలుంది. మరోవైపు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోలీసు వాహనాలలో డబ్బులను తరలించిన వి షయాన్ని రాధాకిషన్ రావు అంగీకరించడంతో అప్పట్లో డబ్బులు అందుకున్న నేతలను విచారించేందుకు పోలీసులు నిర్ణయించారు. వీరికి ముందుగా నోటీసులు ఇచ్చి వా రిని వరుసగా విచారించేందుకు పోలీసులు నిర్ణయించారు. రాధాకిషన్ రావు ఆయనతో పాటు వున్న అధికారుల నుంచి డబ్బులు అందుకున్న నేతలను గుర్తించేందుకుగా నూ అప్పట్లో టాస్క్‌ఫోర్స్‌లో పనిచేసిన క్షేత్రస్థాయి సిబ్బందిని పశ్చిమ మండల పోలీసులు విచారించ సాగారు. ఈ విచారణలో కొందరు బిఆర్ఎస్ నేతల పేర్లు వెలుగు చూడగా మొదటి దఫాగా వారిని విచారించేందుకు పోలీసులు నిర్ణయించారు.

వార్త

పొరపాట్లు చేయకుండా ఉండటానికి ఏకైక మార్గం అనుభవం సంపాదించడం.

-ఎమ్.షాగిన్యాన్

# ప్రకృతితో పరాచకాలొద్దు

తమలపాకుతో నువ్వట్లంటే, తలుపు చెక్కతో నేన్నిట్లంటా అన్నట్లుగా వ్యవహరిస్తున్నది మానవాళితో ప్రకృతి. విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదానివెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా వాతావరణంలో ఊహించని మార్పులు వస్తున్నాయి. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టి అన్నట్లుగా ప్రకృతి మానవునిపై పగబట్టి వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. వాతావరణంలో వస్తున్న మార్పులతో అటువ్యవసాయ రంగమే కాదు ఇటు సామాన్యుల జీవితాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఒకపక్క గుక్కెడు మంచినీటి కోసం అల్లాడుతుంటే మరొకపక్క అకాల వర్షాలు, వడగండ్లతో ప్రకృతి కొన్ని ప్రాంతాల్లో విరుచుకుపడుతున్నది. ఫలితంగా నోటికొచ్చిన పంట నీటిపాలైపోతున్నది. ఈసారి తెలుగు రాష్ట్రాలకు వడగాల్పుల ముప్పు ఉన్నదని వాతావరణ శాఖ తాజాగా హెచ్చరికలు జారీ చేసింది. ఉత్తర తెలంగాణ జిల్లాలతోపాటు ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలకు జారీ చేయడంతోపాటు మరో పదహారు జిల్లాలకు పసుపురంగు హెచ్చరికలు విడుదల చేసింది. మార్చి చివరివారం నాటికే రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు కొన్ని ప్రాంతాల్లో నలభైమూడు డిగ్రీల సెలియస్‌కు చేరుకున్నది. ఏప్రిల్, మే నెలల్లో ఉష్ణోగ్రతలు ఏస్థాయికి పోతాయోనని ఆందోళన వ్యక్తమవుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా పరిస్థితులు ఇందుకు భిన్నంగా లేవు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో వడగాల్పులు వీస్తున్నాయి. వాతావరణంలో వస్తున్న మార్పులతో ఈ పరిస్థితులు ఏర్పడుతున్నట్లు వాతావరణ శాస్త్రజ్ఞులు స్పష్టం చేస్తున్నారు. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది,నిందించాల్సింది. మానవుడి పర్యావరణ విధ్వంసం చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణం అవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతున్నదని ఎందరో పర్యావరణ శాస్త్రజ్ఞులు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాధుడే లేకుండాపోయాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి కొన్ని చేటు చేస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు మొదలుపెడితే కొండను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాలు సాగు భూములను జనావాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్నిమార్గాల్లో నిత్యం అన్వేషణ జరుగుతున్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో పదేళ్లలో ఇండియాజనాభా నూటనలభైఐదు కోట్లకు చేరుకుంటుందని, అందుకు తగినట్లుగా దేశంలోని సహజవనరులపై ఒత్తిడి పెరుగుతున్నదని ప్రధానంగా అటవీ సంపద తరిగిపోతున్నదని స్పష్టం చేసింది. భారత్‌లో రోజుకూ 330 ఎకరాలకుపైగా అటవీభూమి అదృశ్యమైపోతున్నదని ఐక్యరాజ్యసమితి నివేదికలో వెల్లడించింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, నదీలోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించలేకపోతున్నారు. రోజురోజుకూ ఆ వినియోగం పెరిగిపోతున్నది. అందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతా ఇంతా కాదు. ఒక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. పెట్రోల్, డీజిల్ లాంటి వాడకం గూర్చి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యంతోపాటు పరిశ్రమలు వదులుతున్న పొగ అన్నీ కలిపి వాయుకాలుష్యాన్ని విపరీతంగా పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత క్రమేపీ పెరుగుతున్నది. ఇదేపరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీరప్రాంతాలు, దీవులతో సహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఏనాటినుంచో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతికగా ప్రకృతి కూడా తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతినడం కారణంగానే సకాలంలో వర్షాలు కురియకపోవడం, అకాలవర్షాలు ఒకే ప్రాంతంలో కుంభవృష్టివి లాంటివి పెరిగిపోతున్నాయి. అంతేకాదు వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు లాంటి ఉపద్రవాలు మానవాళిపై దాడి చేయడం పెరిగిపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా 380పైగా యేటా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాదిమంది ఉపద్రవాలతో ప్రాణాలు వదులుతుంటే మరెందరో రోగపీడితులు అవుతున్నారు. ఇక ఆస్తుల నష్టాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే పాలకులు తీసుకుంటున్న ముందుజాగ్రత్తల వల్ల ఇటీవల కాలంలో ప్రాణ, ఆస్తి నష్టాలను కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కాని పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా విజృంభిస్తున్న ప్రకృతికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఏదిఏమైనా ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగా కృషిచేయాల్సిన అవసరంఉంది.ప్రజల్లో కూడా అవగాహన పెంచాలి.ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా భవిష్యత్‌లో భారీ మూల్యం చెల్లించక తప్పదు.

మనిషి పరిపూర్ణత అతని ఆస్తులలో ఉండదు. అతని స్వభావంలో ఉంటుంది.



మహాత్మాగాంధీ

బలహీనతకి పరిష్కారం దాని గురించి చింతించడం కాదు. బలం పెంచుకోవడం గురించి ఆలోచించడం.



జార్జి ఎలియట్

# ప్రజావాక్కు



## విస్తరిస్తున్న యుద్ధమేఘాలు

ఇప్పటికే ఇజ్రాయిల్ పాలస్తీనా యుద్ధం గాజా దాటి రఫాను చేరడం ప్రమాదకరం.అంతేకాదు రఫామీదుగా సరఫరా అయ్యే రొట్టెముక్కలు కూడా ఇప్పుడు అక్కడి జనానికి అందకుండాపోయాయి.బహుశాపరిస్థితిఇలాగే కొనసాగితే ప్రపంచంలోని అతిపెద్ద ఆకలి చావులకి నిలయంగా ఇవాళరఫా,గాజానిలవబోతున్నాయి.అయితే ప్రపంచానికి స్వేచ్ఛ సామర్థ్యం నేర్పిన ఫ్రెంచ్ కానీ,మనదేశానికి ప్రాథమిక హక్కులను అందించినఅమెరికా కానీ ఇవాళ నిలబడి చోద్యం చూస్తున్నాయి. బహుశా ఈ దశాబ్దపు అత్యంత అమానవీయ సన్నివేశంగా నిలువబోతున్నది. ఆధిపత్యం రాజ్యమేలుతున్న ఈ సందర్భంలో మనుషుల ప్రాణాలకు వారి జీవించే హక్కుకు ఇంత అభివృద్ధి చెందిన దేశాలు తమఆర్థికవ్యవస్థలనుట్రిలియన్లకోణంలోనే చూస్తున్నాయి.

-భారత అవినాష్, జనగామ

## శుభ్రమైన తాగునీరు అందించాలి

మంచినీరు జీవకోటి జీవించుట కోసం అత్యంత ప్రధానమైనది. తిండి లేకున్నా దోసెడు నీళ్లు తాగి బతకవచ్చు అనే నానుడి కూడా ఉన్నది. బయటి నుండి వచ్చిన ప్రతి వారికి మంచినీళ్లు ఉచితంగా అందించడం ఒక బాధ్యత, సాంప్రదాయం కూడా. కానీ ఇటీవల కాలంలో హోటళ్లలో శుభ్రమైన నీరు పేరుతో మినరల్ వాటర్‌సీసాలను అదనంగా ఖరీదుకు అందిస్తున్నారు. చాలావరకు హోటళ్లలో మినరల్ వాటర్ అడగకముందే టేబుళ్లపై పెడుతున్నారు. మామూలు నీరును అందించడం లేదు. వసతి కోసం వచ్చే వారికి అదనపు ఖరీదుతో మినరల్ వాటర్ సరఫరా చేస్తున్నారు.

-దండంరాజు రాంచందర్‌రావు,హైదరాబాద్

## తూకాలలో మోసాలు ఆగేదెలా?

రాష్ట్రవ్యాప్తంగా వివిధజిల్లాల్లోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, చికెన్, మటన్ విక్రయించే షాపులలో తూకంలలో భారీ మోసాలు జరుగుతున్నాయి. దీనివల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు. ఒక కిలో కూరగాయలు కొన్నాఎనిమిది వందల గ్రాములు వస్తున్నాయి. వారు పెట్టే తూకంబాట్లుకిలో ఉండడం లేదు.ఇకనైనా తూనికలు కొలతల శాఖ అధికారులు స్పందించి నిఘావేసి పట్టుకుని కేసులు నమోదు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ఆహార నాణ్యతా తనిఖీలు

నేషనల్ క్రైమ్స్ బ్యూరో ఇటీవల 19 నగరాల్లో ఆహార నాణ్యతపై తనిఖీలు చేసి ఇచ్చిన నివేదికలతో హైదరాబాద్ దేశంలోనే 246 కేసులతో అగ్రస్థానంలో నిలిచిందని, ఇది దేశవ్యాప్త కేసుల్లో 84శాతమని బ్యూరో గణాంకాలతో సహా ప్రకటించడం ఆరోగ్యరంగ నిపుణులను ఆందోళనపరుస్తోంది. అత్యధిక జనసాంద్రత, వేలాది హోటళ్లున్న హైదరాబాద్ ఆహార కల్తీని నిరోధించే అధికారులు కేవలం 30 మంది మాత్రమే ఉన్నారంటే నియంత్రణ పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కల్తీ ఆహారపదార్థాలు మార్కెట్‌లో రాజ్యమేలుతున్నాయి. తయారీదారులు కనీస నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. ఆయా ఆహార పదార్థాలపై తయారీ తేదీ, ముగింపు తేదీని ముద్రించకుండానే విక్రయిస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## దేశంలో తగ్గని పేదరికం

నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి వ్యక్తిగత ప్రతిష్ట కోసం పాకులాడారు. ఆర్భాటపు ప్రచారానికి ప్రాధాన్యత నిచ్చారు. కార్పొరేట్ శక్తులకు దాసోహమంటూ వారి కోసమే పని చేశారు. వారు తమ సంపదను పెంచుకోవడానికి సాయపడ్డారు. పేదలను నిర్లక్ష్యం చేశారు.తన పదేళ్ల పాలనలో వారిని ఎన్నో విధాలుగా ఇబ్బంది పెట్టారు. పేదరికాన్ని నిర్మూలించడంలో పూర్తిగా విఫలమయ్యారు. త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల తరువాత ఏర్పడబోయేప్రభుత్వం ఇలా ఉండకూడదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ఓటు వేయడం మన హక్కు

పద్దెనిమిది సంవత్సరాల వయస్సు దాటిన వారు సార్వత్రిక ఎన్నికలకోసం ఓటరుగా నమోదు చేసుకోవాలి. యువతీయువకులు తమ సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా ఓటు ప్రాధాన్యత గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. అర్హత ఉన్న సభ్యులను ఓటర్లుగా నమోదు చేయించుకోవాలి. గత ఎన్నికల ఓటింగ్ సరళిని పరిశీలిస్తే హైదరాబాద్ వంటి పెద్ద పెద్ద నగరాలలో ఓటింగ్‌శాతం 40శాతం దాటట్లేదు.ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదకరం. ఈసారిఎన్నికల్లో 90శాతం పైగా ఓటింగ్ జరగాలి. ఈ దేశంలో మనం కోరుకుంటున్న ఉచిత విద్య, వైద్యం, సమాన ఉపాధి అవకాశాలు వంటి మార్పులు మన ఓటుతోనే సాధ్యం.

-అరుణ్‌కుమార్, నాగర్ కర్నూల్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఆహార వృధాను అరికట్టలేమా?

ఐక్యరాజ్యసమితి తాజాగా ఆహార వృధా సూచిక నివేదిక 2024 విడుదల చేసింది దీని ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఒకవైపు కోట్లాదిమంది తిండి లేక క్షుద్బాధను అనుభవి స్తుంటే మరోవైపు టన్నుల కొద్దీ ఆహారం వృధా అవుతోందని తాజా నివేదిక స్పష్టంచేసింది. ఈపరిస్థితి అధిగమించడానికి ప్రపంచవ్యాప్తంగా రీటైల్ వినియోగదారులు స్థాయిల్లో తలసరి ఆహార వృధాకు అడ్డుకట్టువేసి 2030 నాటికి పరిమాణాన్ని సగానికిసగం తగ్గించాలన్నది సమితి సుస్థిరాభివృద్ధి కీలకమైనది. ఈ లక్ష్యసాధనలో భారత్‌కు ఇక ఆరు సం॥ల సమయం మిగిలి ఉంది. చట్టాలు ఆశయాలు ప్రకటిస్తే సరిపోదు. క్షేత్రస్థాయి పౌరసమాజంతో సమన్వయం చేసుకొని ముందుకుసాగితేనే ఆహార వృధాను అరికట్టగలుగుతాం.



రుద్రరాజు

అన్నమో రామచంద్రా ..అంటూ కోట్ల మంది అన్నార్తుల ఆకలి కేకలు ఒక వైపు, ఆహారపు వృధాలు వేరొకవైపు మనకు సర్వత్రా కనిపించే పరిస్థితి. ఆహారం విలువ కొంతమందికే తెలుసు.ఎందుకంటే ఆహారం తినేవారికన్నా దానిని పండించే వారికే దాని విలువ ఎక్కువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్కక్షణం చాలు, కాని ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. దీనినిదృష్టిలో ఉంచుకుని పెద్దలు అన్నం పరబ్రహ్మ స్వరూపం దానిని వృధా చేయకూడదు అని అంటారు. ఈ విషయం తెలిసినప్పటికీ కూడా చాలా మంది దానిని వృధా చేస్తున్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆధునిక ఉత్పత్తి విధానాల ద్వారా ఆహారఉత్పత్తి మెరుగైనప్పటికీ ఆకలి మరణాలకు మరొక ప్రధాన కారణం ఆహారపు వృథాగా చెప్పవచ్చు.ప్రపంచంలో ఒకవైపు కొందరు ఆకలితో అలమటిస్తుంటే, మరొకవైపు కొందరు నిర్లక్ష్యంగా ఆహార పదార్థాలను వృధా చేస్తున్నారు.ఈ వృధా అనేది భారీ స్థాయిలో నెలకొంది. ప్రపంచవ్యాప్తంగా ఈ ఆహార వృథాల పరిమాణం చూస్తే ప్రతి ఏటా 931 మిలియన్ టన్నులు కాగా, ఇందులో 569మిలియన్ టన్నుల గృహ వ్యర్థాలు(61శాతం),244మిలియన్ టన్నులు ఆహార సేవల వ్యర్థాలు (26శాతం),118 మిలియన్ టన్నుల రిటేల్ ఆహార వ్యర్థాలు(13శాతం) ఉన్నాయని విశ్లేషించారు. ప్రపంచ దేశాల వార్షిక తలసరి వ్యర్థాలు 121కేజీలు ఉండగా, అందులో 74 కేజీలు గృహవ్యర్థాలు, 32కేజీలు ఆహార సేవల్లో వ్యర్థాలు, రిటేల్‌లో 15కేజీల ఆహారం వ్యర్థమవుతున్నది. 68.7 మిలియన్ టన్నుల ఆహారాన్ని వ్యర్థపదార్థంగా ఇంట్లోంచి చెత్తకుప్పలో వేస్తున్నాయని ఐక్యరాజ్యసమితి ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్'ఆహార వ్యర్థాల సూచిక-2021(ఫుడ్ వేస్ట్ ఇండెక్స్ రిపోర్ట్-2021)' నివేదిక బహిర్గతపరిచింది. అంతేకాదు సంపన్న దేశాలతో పాటు నిరుపేద దేశాల్లో సైతం ఆహార వృథా దాదాపు ఒకే స్థాయిలో జరుగుతోందని ఆహార వ్యవసాయ సంస్థ(ఎఫ్ఏఓ)చెబుతోంది. ప్రపంచవ్యాప్తంగా చూస్తే యేటా దాదాపు 130 కోట్ల టన్నుల ఆహారం వృధా అవుతోంది. జనాభా వినియోగించే ఆహార పరిమాణంలో ఇది దాదాపు మూడోవంతు వృధా అవుతున్న ఆహారం విలువ సుమారు 2.6లక్షల కోట్ల డాలర్లు. ఎఫ్ఏఓ లెక్కల ప్రకారం సంపన్న దేశాల్లో సగటున యేటా 67కోట్ల టన్నుల ఆహారం వృధా అవుతుంటే, పేద దేశాల్లో సగటున 63 కోట్ల టన్నుల ఆహారం వృధా అవుతోంది. మనదేశంలో పెరుగుతున్న జనాభాతోపాటు ఆహారంఉత్పత్తి కూడా అనూహ్యంగా పెరిగింది. అయితే మనదేశంలో ఉత్పత్తి అయ్యే ఆహారంలో 40 శాతం వృధా మట్టిపాలవుతోందని, దాని విలువ ఏడాదికి దాదాపు లక్షకోట్ల రూపాయలని ఐరాస ఆహారవ్యవసాయసంస్థ లోగడే లెక్కగట్టింది. ఆహార ధాన్యాలను భవిష్యత్ అవసరాల కోసం నిల్వచేసుకునేందుకుతగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల చాలాదేశాల్లో దాదాపు 40 శాతం మేరకు తిండి గింజలు వినియోగానికి పనికిరాకుండా నాశనమైపోతున్నాయి. ఈ పరిస్థితి ఆకలి సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది.పంటకోతల ఆధునికపరికరాలుఅందు



బాటులో లేకపోవడం వంటి కారణాల వల్ల భారీ స్థాయి ఆహార నష్టం వాటిల్లుతోంది. ప్రత్యేకించి మన దేశంలో వివాహాలు,సామాజిక వేడుకలు వంటి సందర్భాలలో వృథా కాబట్టేఆహార పదార్థాలు పరిమాణాలు మనం చూస్తునే ఉన్నాం. ఆహార పదార్థాల వృధాను సమర్థంగా అరికట్టగలిగితే ఆకలి సమస్యను చాలావరకు అరికట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు.ఎందుకంటే ఆహారవృధాలను అరికడితే ఆహార ఉత్పత్తిని చేపట్టినట్టే. ఆహారవృధా కారణంగా పర్యావరణంపై చాలా ప్రతికూల ప్రభావం పడుతోంది. వృధా అవుతున్న ఆహార పదార్థాల కారణంగా ఏటా330 టన్నుల కార్బన్ డయాక్సైడ్ పర్యావరణంలో కలుస్తుంది. వృధాగా పారవేసిన ఆహార పదార్థాలు కుళ్లిపోయే దశలో విడుదలయ్యే మీథేన్ వాయువు కూడా పర్యావరణంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. కేవలం బొగ్గు, చమురు ఇంధనాల వల్ల మాత్రమే కాదు. ఆహార వృధా కారణంగా కూడా భూతాపం అంతకంతకు పెరిగి పర్యావరణానికి తీవ్రహాని కలిగిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వెలువడుతున్న కర్బన ఉద్గారాల్లో 8-10 శాతానికి వృధా అవుతున్న ఆహారమే కారణం. రెండేళ్ల క్రితం ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం వెలువరించిన నివేదిక ప్రకారం ప్రపంచ ఆహార సరఫరాలో పంటకోత తరువాత చిల్లర విపణికి చేరేలోగా 14శాతం వృధా అవుతోంది. ఆ తరువాత దాన్ని వినియోగించేలోగా మరో 17శాతాన్ని నష్టపోవాల్సివస్తోందని అంచనా. భారత్లో యేటా 6.88కోట్ల టన్నుల ఆహారం వృధా అవుతోంది. ప్రపంచ ఆహారవృధాలో భారత్‌వాటా ఏడు శాతం. చైనాలో ఒక్కో ఇంటి నుంచి సగటున ఏటాదికి 64కిలోల ఆహారాన్ని బయట పారబోస్తున్నారు. మరోవంక అమెరికన్లు సగటున 59 కిలోలు,భారతీయులు 50కిలోల ఆహార వృధా చేస్తున్నా. అవసరానికి మించి కొనుగోలు చేయడం, శీతలీకరణ సదుపాయలు లేకపోవడం మనదేశంలో ఆహార వృధాకు కారణం చెప్పవచ్చు. 2018లో విడుదలైన ఓ నివేదిక ప్రకారం భారత్లో వృధా అవుతున్న ఆహారం-యూకేలోని ప్రజలు వినియోగించే మొత్తం ఆహారానికి సమానం! మరో అంచనా ప్రకారం-దేశంలో సుమారు 10 శాతం నుంచి 20 శాతం వరకూ ఆహారం వివాహాది శుభకార్యాల్లోనే వృధా అవుతోంది. భారత్లో పంట కోత తరువాత అత్యధికంగా పండ్లు 6-15 శాతం, కూరగాయలు 5-12శాతం వృధా అవుతున్నాయి. మత్స్యరంగంలో వృధా తొమ్మిది శాతం ఉంది. ఈ మేరకు ఆహార శుద్ధి పరిశ్రమ మంత్రిత్వశాఖ అధ్యయనం వెల్లడించింది. 2021లో వెలువడిన నివేదిక ప్రకారం ..2019లో ప్రపచం వ్యాప్తంగా ఉత్పత్తి అయిన ఆహారంలో 17శాతం వృధా అయినట్టు అంచనా వేశారు. ఇది 93.1 కోట్ల టన్నులకు సమానం కాగా ప్రతి వ్యక్తి ఏడాదికి దాదాపు 79 కిలోల ఆహారాన్ని వృధా చేస్తున్నట్టుగా పరిశోధకులు గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా ఇది రోజులకు కనీసంవందకోట్ల భోజనాలవృధాకు సమానంగా పేర్కొన్నారు. ఈ వృధాలో ఎక్కువగా అంటే 60 శాతం గృహాల నుంచే ఉంటోంది.ఆహార సర్వీసులు లేదా రెస్టారెంట్లనుంచి వృధా దాదాపు 28శాతం ఉండగా రిటైలర్ల వృధా దాదాపు 12శాతంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా 78.3 కోట్లమంది తీవ్రమైన క్షుద్బాధను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆహార వృధా పెరిగిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం అవుతోంది. ఐక్యరాజ్యసమితి తాజాగా ఆహార వృధా సూచిక నివేదిక 2024 విడుదల చేసింది దీని ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఒక వైపు కోట్లాదిమంది తిండి లేక క్షుద్బాధను అనుభవిస్తుంటే మరోవైపు టన్నుల కొద్దీ ఆహారం వృధా అవుతోందని తాజా నివేదిక స్పష్టంచేసింది. ఈపరిస్థితి అధిగ మించడానికి ప్రపంచవ్యాప్తంగా రీటైల్ వినియోగదారులు స్థాయిల్లో తలసరి ఆహార వృధాకు అడ్డుకట్టువేసి 2030 నాటికి పరిమాణాన్ని సగానికిసగం తగ్గించాలన్నది సమితి సుస్థిరాభివృద్ధి కీలకమైనది.ఈ లక్ష్యసాధనలో భారత్‌కు ఇక ఆరు సం॥ల సమయం మిగిలిఉంది.చట్టాలు ఆశయాలు ప్రకటిస్తే సరిపోదు.క్షేత్రస్థాయి పౌరసమాజంతోసమన్వయం చేసుకొని ముందుకుసాగితేనే ఆహార వృధాను అరికట్టగలుగుతాం.•

# బిఆర్ఎస్,బిజెపి పంథాలో కాంగ్రెస్!



డాక్టర్ సంగని మల్లేశ్వర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత రేవంత్ మార్క్ చూపెట్టి ప్రజల మన్ననలు పొందేందుకు నిరంతరం పోరాడుతున్నారు. అధికారదాహంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువకాలం నిలువదనిబిజెపి, బిఆర్ఎస్ చవకబారు విమర్శలు చేశాయి. అయితే అందుకు తగ్గట్టుగానే ముప్పైమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని మేము గేట్లు తెరిస్తే తెలంగాణ పార్టీఖాళీ అవుతుందనిఅధినాయకత్వం చెప్పుకొచ్చింది. పిల్లికి గంట ఎవ్వరు కట్టాలనే దానికి 100 రోజులు పట్టింది. దీనికి కారణం లేకపోలేదు. దుశ్చర్యలకు పాల్పడిన నాయకులను ఉరితీయండి? రాళ్లతో కొట్టి చంపండి అంటూ ప్రతి సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి చెప్పసాగారు. కేటిఆర్ వచ్చే ఆగస్టు కల్లా మనదే ప్రభుత్వం అంటూ రెచ్చగొట్టడం వల్ల రేవంత్‌రెడ్డి గేట్లు తెరవక తప్పలేదు. కానీ లోక్‌సభ ఎన్నికల సమయంలో ఫిరాయింపులు రేవంత్‌ను ఇరకాటంలో పడేసింది. చక్రవర్తులే చేలో మేస్తున్నప్పుడు సామంతులు గట్టున మేస్తారా? అని పట్టుమని ఎనిమిది సీట్లు కూడాలేని బిజెపి ఏకంగా 48 గంటల్లో మేము కూలగొడదాం అంటూ ప్రగల్భాలుపలుకుతుంది. ఒకపార్టీ తరపునఎన్నికై మరోపార్టీలోకి అదీ ఓటర్లవేళ్ల మీద ఇంకు గుర్తు ఆరకముందే మారిపోవడం అందుకు కావలసిన బేరసారాలన్నీ ఏమాత్రం బెరకులేకుండా చకచకా జరిగిపోవడం రెండు దశాబ్దాలుగా చూస్తున్నాం. తతంగం చూస్తుంటే మనంఎక్కడఉన్నాం? తెలంగాణలో జరుగుతున్నదాన్నితప్పు పట్టడానికేముంది? ఆనాడు ఫిరాయింపులను ప్రోత్సహించక పోతే ఈగతి పట్టేదికాదుకదా? వలస నాయకులు దశాబ్దకాలంపాటు పదవులను అనుభవించి, ఆస్తులు కాపాడుకునేందుకు కొందరు బిజెపిని ఎంచుకోగా అధికారం కోసం ఫిరాయింపులకు వెనుకాడడంలేదు.వంచనకు మారు పేరు ఈ కాలం రాజకీయాలు అని అనుకుంటే సరిగ్గా సరిపోతుంది. రేవంత్ ప్రభుత్వం గేట్లు బార్లా తెరిచిపెట్టినందువల్ల ఈ అనాచరం జరుగుతోందని అను కుంటే అదిపొరపాటు, ఏ మాటకు ఆ మాటే చెప్పుకోవాలి. తాను స్వయంగా ఈ అనైతికతకు పాల్పడడానికి ఒకప్పుడు బిఆర్ఎస్, కాంగ్రెస్ కూడా బాధితురాలే. ప్రత్యేక రాష్ట్రం రాకముందు ఉద్యమ దశ కాలంలో ప్రజలుప్రేమగా ఎన్నుకున్న కొద్దిమంది శాసన సభ్యుల్ని తన్నుకుపోయారు. వైఎస్సార్ రెండో దఫాల్లో పంచభూతాల సాక్షిగా హెలిక్యాప్టర్ క్రాష్‌లో కాలంచెల్లక పోయి ఉంటే నాటి టిఆర్ఎస్ విలీనం కాదు. నిమజ్జనం జరిగి ఉండేది. ఆ రోజు అలా చేసింది కాబట్టి ఇప్పుడు మేమిట్లా చేయాల్సివచ్చిందని టిఆర్ఎస్ నాయకులు వాదించారు. సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీమారితే తప్పేందని ఎదురుదాడి చేశారు. రేవంత్ పిసిసి అధ్యక్షులుగా బాధ్యతతీసుకున్న తర్వాత ఫిరాయింపులను ఎండగట్టారు. ఇప్పుడు ఎందుకో తెలంగాణ పునరేకీకరణ పేరుతో అదే తప్పులకు, ప్రతిగా తప్పులు చేసి, తప్పును ఒప్పు చేసే పనిలో పడ్డారు. దానికి కారణం లేకపోలేదు.బిఆర్ఎస్‌కానీ, కాంగ్రెస్ కానీ రాజకీయ నైతికత గురించి చెప్పుకునే నాయకులు కడిగిన ముత్యంబిజెపిపార్టీ అని డంబాచారం చేయడానికే సరిపోయింది. ఉద్యమకారులను కాదని,వలసలుప్రోత్సహించి బిఆర్ఎస్ నిండామునిగింది. ఫ్యామిలీ ప్యాక్‌తోనే అనే ప్రచారంఉంది.ఆశ్చర్యం ఏమిటంటే సిద్ధాంతాలకు కట్టుబడి ఉందని చెప్పుకునే హిందుత్వపార్టీ సైతం ఫిరాయింపులను ప్రోత్సహించి దాదాపు ఎనిమిదిమంది బిజెపి యేతర ప్రభుత్వాలను కూల దోసినచరిత్ర ఉంది. ఇటీవలభారతీయ జనతాపార్టీ అనుసరించిన పద్ధతులు,జన సంఘీయులకే కాదు, వాజపేయి కాలపు పార్టీ నేతలకు కూడా మింగుడు పడడంలేదంటే అతిశయోక్తికాదు.ప్రజాప్రతినిధులను కేవలం సంఖ్యాబలంగా పరిగణిస్తూ, అధికారాన్ని నిలబెట్టుకుంటున్న పార్టీల నేరంలేదనికాదు, ఆ పార్టీలు మొత్తంగా దేశరాజకీయ వృక్షానికే చీడపట్టిస్తున్నాయి. దాన్ని నిరోధించవల్సిన రాజకీయపార్టీలు అవకాశ ధోరణితో ఏ ఎండకా గొడుగు పడుతున్నారు. ఏకంగా లెజిస్లేచర్ పార్టీని విలీనం చేసుకుంటున్నారు. రక్షించండి అంటూ గవర్నర్ దగ్గరికి, న్యాయస్థానాలకు మొరపెట్టుకున్నా ప్రయోజనం ఉండడంలేదు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వాల కనుసన్నుల్లో ఒకటి, రెండుసీట్లు లేకున్నా షిండేలను తయారుచేసి, కనుసైగలతో కూలదోస్తున్నారు. రేవంత్ రాజకీయ చతురత ఉపయోగించి ముల్లును ముల్లుతోటే తీయాలనే బలమైన సంకల్పంతో నయాన్నోభయాన్నో బలగంతయారు చేసుకుంటున్నారు.దీనికి ఎవరిని తప్పుపట్టవలసిన అవసరం లేదు.ఈ ప్రతీకార్చేఈనాటిది కాదు.నాడు 2014లో టిడిపిని, 2018లో కాంగ్రెస్‌ను విలీనంచేసుకున్నందుకు తగిన శాస్తిజరిగింది. ప్రజలు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉండకుండా రేవంత్ ప్రభుత్వాన్ని అస్థిరపర్చే కుట్రను పసిగట్టి, గెలిచి నిలిచేందుకు అనుసరిస్తున్న వ్యూహంలో భాగం గానే రాజకీయ పునరేకీకరణ జరుగుతున్నదని స్పష్టంగా అర్థమవుతున్నది. లోతుగా ఆలోచిస్తే ఎటువంటి తరహా నేతలను మనం తయారు చేస్తున్నాం. ఎటువంటి వారిని మనం ప్రతినిధులుగా ఎన్నుకుంటున్నాం. వాళ్లు నమ్మక ద్రోహం చేస్తే ఎంత తేలికగా తీసుకుంటున్నాం. ప్రజలు ఈప్రశ్నలు వేసుకోవడం మొదలు పెడితే పార్టీ మారినా పదవి వదులు కోని సంప్రదాయం రాజశేఖర్ రెడ్డికాలం నుంచే పాతుకుపోయిందనేది జగద్విదితం. దేశంలో గాలిఎటువైపు వీస్తుందో అటువైపు పయనించడం రాజకీయనాయకుల లక్షణం. పార్టీ లు ఫిరాయించడం ఏ ఎండకాగొడుగు పట్టం నాయకుల లక్షణం.అయితే రాజకీయ పార్టీలు సిద్ధాంతాల ప్రాతిపదికగా నడుస్తాయని ఎవరైనా అనుకుంటే పొరపాటే. సిద్ధాంతాలు పట్టుకొనే పార్టీలు తక్కువైనాయి. చేతులు కాలినాక ఆకులు పట్టుకున్నట్లు 138ఏళ్ల చరిత్రఉన్న కాంగ్రెస్ బిజెపి మార్గంలో నడిచేందుకు కూడా వెనుకాడడంలేదు. రేవంత్ నాయకత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పాటుచేస్తే సహకరించకుండా గోతులు తవ్వడం తప్పప్రతిపక్షంగా ఉన్నప్పుడు అధికార పక్షానికి ఉన్నంత చెలాయింపు కుదరదు కదా? రాజకీయ స్థిరత్వం కోసం కెసిఆర్ చేసిన తప్పు రేవత్ చేయకుండా ఉండాలని ప్రజల నుంచి ఒత్తిడి మొదలైంది. •

# కాల్పుల విరమణకు కట్టుబడి ఉండాలి

జె.జె.సి.పి. బాబూరావు

గత ఆరు నెలలుగా 'రక్తపు రుచి మరిగిన ఫాసిస్ట్ ఇజ్రాయిల్ దేశం' పాలస్తీనా ప్రజానీకంపై నరమేధాన్ని నిరాటంకంగా కొనసాగిస్తూనే ఉంది. నేడు గాజాలో భీకర పోరు సాగిస్తూ భారీగా పౌర మరణాలకు, మరచిపోలేని నెత్తుటి గాయాలకు ఇజ్రాయిల్ కారణమవుతూనే అనేక యుద్ధ నేరాలకు పాల్పడుతూనే ఉంది. యావత్ ప్రపంచం ఆక్షేపిస్తున్నా కూడా ఇజ్రాయిల్ ఏకపక్షంగా యుద్ధోన్మాదంతో ముందుకెళుతోంది. హమాస్ అంతమే లక్ష్యం అని పేర్కొంటూ ఇజ్రాయిల్ మారణహోమాన్ని సమర్థించుకుంటోంది. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద బాంబుదాడులతో నేడు గాజా ఒక 'మృత్యు కూపం'గా మారిపోయింది. లక్షలాది మంది ప్రజానీకం అనేక సమస్యలతో విలవిల్లాడుతుండడం హృదయవిదారకరం. శాంతిభద్రతా పరిస్థితులు రోజురోజుకు మరింతగా క్షీణిస్తుండడంతో నేడు గాజా అంతటా అమానవీయ విషమ పరిస్థితులు నెలకొని ఉండడం కడు విషాదకరం.కాల్పుల విరమణ పాటించి నరమేధాన్ని ఆపాలి అని అంతర్జాతీయంగా ఒత్తిడి వస్తున్నప్పటికీ కూడా వాటిన్నింటిని తోసిపుచ్చుతూ ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు యుద్ధోన్మాదంతో దుందుడుకుగా వ్యవహరిస్తుండడం ఏమాత్రం సహేతుకం కాదు. ఈ తరుణంలోనే స్లోవేనియా, స్విట్జర్లాండ్‌తోసహా భద్రతా మండలిలోని అరబ్ దేశాల కూటమి అల్జీరియా ద్వారా గాజాలో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న యుద్ధకాండను పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తక్షణమే ఆపివేసే దిశగా వెంటనే కాల్పుల విరమణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తొలిసారి తీర్మానాన్ని ప్రతిపాదించడం గమనార్హం. గాజాలో కాల్పుల విరమణ జరిగి అంతిమంగా ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలి అని తీర్మానం నొక్కి చెప్పింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి మొట్టమొదటిసారిగా చేసిన తీర్మానాన్ని ప్రపంచవ్యాప్తంగా అత్యధిక దేశాలు స్వాగతించాయి.గతంలో గాజాపై రూపొందించిన మూడు ముసాయిదా తీర్మానాలను వీటో అధికారాన్ని ఉపయోగించి అడ్డుకున్న అమెరికా ఈసారి ఓటింగ్ సమయంలో గైర్హాజరు కాబడి తన వీటో అధికారాన్ని వినియోగించుకోకపోవడాన్ని



ప్రత్యేకంగా గమనించవచ్చు. కాగా భద్రతా మండలిలోని మిగతా 14దేశాలు తీర్మానానికి అనుకూలంగా ఓటువేశాయి. ఈ అన్యాయ యుద్ధోన్మాద పరిస్థితులలో నేడు ఇజ్రాయిల్ క్రమంగా ప్రపంచ దేశాల మద్దతును కోల్పోతూనే ఉంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఒంటెద్దుపోకడలతో దుందుడుకుగా వ్యవహరిస్తున్న ఇజ్రాయిల్ భవిష్యత్తులోనూ ఒంటరిగా మిగిలిపోయే ప్రమాదం లేకపోలేదు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి చేసిన తీర్మానాన్ని ఇజ్రాయిల్ ఉల్లంఘించి గాజాపై కొనసాగించిన దాడుల్లో మరుసటి రోజే 80 మందికిపైగా చనిపోగా మరో 90మందికిపైగా గాయాలపాలు కావడం విచారకరం. గాజా ప్రజలకు మానవతాసాయాన్ని అందించేందుకు ఇజ్రాయిల్ ఆంక్షలు సైతం అడ్డుగా ఉండడాన్ని అంతర్జాతీయ సమాజం చాలా తీవ్రంగా వ్యతిరేకిస్తూనే ఉంది. ఈ రకంగా ఇజ్రాయిల్ ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఆమోదించిన తీర్మానానికి తూట్లు పొడిచి అన్యాయంగా కాల్పుల మోతలను కొనసాగిస్తూ కర్కశంగా వ్యవహరించడం ఏ రకంగానూ సహేతుకం కాదు. అందువలన ఇకనైనను ఇజ్రాయిల్ తన ఫాసిస్ట్ యుద్ధోన్మాద విధానాలను విడనాడాల్సిన అవసరం ఉంది. నేడు గాజా ప్రజానీకం కడు దయనీయ పరిస్థితులతో కొట్టుమిట్టాడుతూనే బిక్కుబిక్కుమంటూ యుద్ధం నడుమ దుర్భర జీవితాలను గడుపుతున్నారు. ఉత్తర గాజాలో ఇప్పటికే 70 శాతానికిపైగా ప్రజలు తీవ్రమైన ఆహార కొరతతో ఇబ్బంది పడుతున్నారు. నేడు గాజాలో అక్కడిప్రజలు ఆకలి కేకలతో అల్లాడుతూ విమానాల నుండి జారవిడచబడే ఆహార పొట్లాల కోసం ఎగబడుతూనే మృత్యువు లోగిళ్లకు బలైపోవడం కడు విచారకరం. గాజాలో 2023, అక్టోబరు ఏడు నుండి నేటి వరకు ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 33వేల మందికిపైగా పాలస్తీనా ప్రజలు చనిపోగా 74 వేల మందికిపైగా ప్రజలు గాయపడడం ఇజ్రాయిల్ నరహంతక యుద్ధోన్మాదానికి పరాకాష్ఠగా నిలుస్తుంది.వీరిలో మూడింట రెండొంతుల మంది మహిళలు, బాలలు ఉండడం గమనార్హం. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద క్రూరత్వాలకు గాజా ప్రజలు బలి కావడం కడు విషాదకరం. ఏదిఏమైననూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆమోదించిన తీర్మానానికి కట్టుబడి ఉండాల్సిన అవసరం తప్పకుండా ఉంది. తద్వారా గాజాలో కాల్పుల విరమణ జరిగి అంతిమంగా నరమేధాన్ని నిలువరించి శాంతిని నెలకొల్పవచ్చు. గాజాలో కాల్పుల విరమణ జరిగి అంతిమంగా శాంతిస్థాపన జరిగే వరకు అంతర్జాతీయంగా ప్రగతిశీల ప్రజాస్వామ్యశక్తులు నిరవధికంగా ఉద్యమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. •

# ఎన్నికల సమయంలో ఎలాంటి రికవరీ చర్యలు చేయబోం..

## సుప్రీంకు సొలిసిటర్ జనరల్ స్పష్టీకరణ, కాంగ్రెస్ ఐటి నోటీసులపై విచారణ జులై4కు వాయిదా



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1:**కాంగ్రెస్ పార్టీకి జారీచేసిన ఐటి నోటీసులు, 3500కోట్ల పన్ను వసూళ్లకు సంబంధించి తాము ఎలాంటి చర్యలు తీసుకో వడం లేదని కేంద్రం సుప్రీంకోర్టుకు స్పష్టం చేసింది. పన్ను బకాయిలు రికవరీకి కాంగ్రెస్ పార్టీపై ఎలాంటి చర్యలుచేపట్టబోదని కోర్టుకు వివరించింది. దీనితో కోర్టు ఈ కేసును వచ్చే జులై 24వ తేదీ విచారిస్తామని వాయిదా వేసింది. కాంగ్రెస్ పార్టీ ఈ పన్ను డిమాండ్ నోటీసులపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆదాయపు పన్నుశాఖనుంచి నోటీసులు వచ్చాయని, పన్ను బకాయిలు సుమారు 3567 కోట్లవరకూ ఉంటాయని ఐటిశాఖ నోటీసుల్లో వెల్లడించిందని అది అసాధ్యమని వాదించింది. కేవలం బిజెపి పన్ను ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని, ఆదాయపు పన్నుశాఖ చర్యలు ఇందుకు దోహదంచేస్తున్నాయని అన్నారు.ఎన్నికల్లో ఆర్థికంగా బలహీనపరిచేందుకు అనుగుణంగానే తమకు ఈ పన్ను బకాయిల నోటీసులు వచ్చా యని కాంగ్రెస్ పార్టీ వాదించింది. అంతకు ముందు పన్ను అధికారులు సుమారు 135 కోట్ల రూపాయలను పార్టీ ఖాతాలనుంచి విత్డ్రా చేసుకున్నారు. జస్టిస్ బివినాగరత్న ఆధ్వర్యంలోని బెంచ్పైకి వచ్చిన తర్వాత ఈకేసు విచారణలో సొలిసిటర్ జనరల్ తుషార్మెహతా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వివరించారు. ఈ ఏడాది 20శాతం చెల్లించాలన్న ఆప్షన్ ఇచ్చామని, 135 కోట్లను ఇప్పటికే రికవరీ చేసామని, 1700 కోట్ల డిమాండ్ నోటీసులు తర్వాత జారీ చేస్తారన్నారు. అందువల్ల కేవలం 1700కోట్లకు సంబంధించి మాత్రమే ప్రస్తావనకు వస్తుందని అందువల్ల ఈ విచారణను ఎన్నికల తర్వాతకు వాయిదా వేయాలని కాంగ్రెస్ తరపున న్యాయవాది కోరారు. అప్పటివరకూ మేం ఎలాంటి చర్యలు కూడా తీసుకోబోమని సొలిసిటర్ జనరల్ కూడా స్పష్టం చేసారు. సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వి మాట్లాడుతూ కేంద్రం ఇప్పటికే 135 కోట్ల పన్నులు చేసిందని, ఆస్తులు జప్తుచేసిందని, అయితే కాంగ్రెస్ పార్టీ లాభాపేక్షలేని సంస్థగా లేదని గుర్తించిందని, ఇది కేవలం ఒక రాజకీయ పార్టీమాత్రమేనని కోర్టుకు నివేదించారు. అధికారంలో ఉన్న బిజెపి కూడా పన్ను చట్టాలను ఉల్లంఘిస్తోందని, అయినా కూడా ఆదాయపు పన్నుశాఖ ఆ పార్టీకి నోటీసులు ఇవ్వడంలేదని గుర్తు చేసారు. కాంగ్రెస్నేత రాహుల్ గాంధీ అయితే ప్రభుత్వం మారిన వెంటనే ఇలా ఉద్దేశ్యపూర్వకంగా వ్యవహరించిన వ్యక్తులు సంస్థలపై కఠిన చర్యలు ఉంటాయని మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడకుండా వీరికి గుణపాఠం తప్పదని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్న వ్యక్తులు సంస్థలు మళ్లీ ఇలాంటి చర్యలు చేపట్టకుండా కఠినాతి కఠినమైన చర్యలు తీసుకుంటామని అందుకు నాదీ గ్యారంటీ అని అన్నారు. సీనియర్పార్టీ నాయకులు జైరామ్రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ఎన్నికల సమయంలో ఆర్థికంగా బలహీనపరచాలన్న ఏకైక లక్ష్యంతో బిజెపి ఐటి సంస్థలను ప్రయోగిస్తోందన్నారు. పార్టీ నాయకుడు ఢిల్లీ పిసిసి మాజీ అధ్యక్షుడు అజయ్ మాకెన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని కావాలనే టార్గెట్ చేస్తున్నారన్నారు. 1993-94 కాలానికి సంబంధించి నోటీసులను చెపుతున్నారని, నాటి కాలంలో పార్టీ కోశాధికారిగా సీతారామ్కేసరి ఉన్నారన్నారు. బిజెపి అనుబంధ సంఘాలు, ట్రస్ట్లపైనా చేసిన ఆనాంథిక దాడులతో ఇలాంగ ఐటి ఉత్తర్వులు వస్తున్నాయని, అంతేకాకుండా ఐటి శాఖ సైతం హైకమాండ్ ఆదేశాలను తూచా పాటిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తోందన్నారు. అయినా న్యాయం తమవైపే ఉంటుందని, ఎన్నికల తర్వాతకూడా ఇదే అంశంపై పోరాటం చేస్తామని మాకెన్ అన్నారు.

# లిబియా ప్రధాని నివాసంపై రాకెట్ గ్రెనేడ్ దాడి



**ట్రిపోలి, ఏప్రిల్ 1:** లిబియాలో ఎన్నికల నిర్వహణ జరిగే వరకు అధికారం నుంచి తప్పుకోనని లేదని ప్రధాని అబ్దుల్ హమీద్ అల్-దబీబా తేల్చి చెప్పారు. ఈ తరుణంలో ఆయన నివాసంపై ఆదివారం గ్రెనేడ్ దాడి జరిగింది. ఈ ఘటనలో ఎవరికీ హాని జరగలేదని ఓ మంత్రి వెల్లడించారు. భవనం స్వల్పంగా ధ్వంసమైనట్లు చెప్పారు. ప్రధాని ఇంటికి సమీపంలో పెద్ద పేలుడు శబ్దాలు వినిపించినట్లు పరిసర ప్రాంతాల్లో ఉన్న పౌరులు చెప్పినట్లు రాయిటర్స్ తెలిపింది. వెంటనే పెద్దఎత్తున భద్రతా బలగాలను మోహరించినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. 2011 నుంచి లిబియాలో శాంతి భద్రతల సమస్యలు కొనసాగుతున్నాయి. పాలనపై పట్టుకోసం 2014లో తూర్పు, పశ్చిమ కింద వైరివర్గాలు ఏర్పడి ఎవరికి వారు సొంతంగా పాలనను కొనసాగిస్తున్నాయి. 2021లో అబ్దుల్ హమీద్ అల్-దబీబా నేతృత్వంలోని నేషనల్ యూనిటీ ప్రభుత్వాన్ని ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసింది. కానీ, ఆ యేడాది వివరకల్లా తూర్పు ప్రాంతంలోని పార్లమెంట్ దీన్ని అధికారికంగా గుర్తించడానికి నిరాకరించింది. జాతీయ స్థాయి ఎన్నికల నిర్వహణను చేసిన ప్రయత్నం ఫలించకపోవడమే దీనికి కారణం. తాజాగా అప్పటి నుంచి రాజకీయ అస్థిరత కొనసాగుతోంది. సుదీర్ఘకాలంగా వాయిదా పడుతూ వస్తున్న ఎన్నికల నిర్వహణ సజావుగా చేపట్టేలా కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని దేశంలోని ముఖ్య గ్రూపు కీలక నేతలు మార్చి ఆరంభంలో అంగీకరించారు. కానీ, ప్రధాని మాత్రం ఎన్నికలు జరిగే వరకు పదవి నుంచి తప్పుకునేది లేదని తేల్చి చెప్పారు.

# కచ్చాతీవులు సరే...చైనా ఆక్రమించిన భూభాగం మాటేమిటి?

## ప్రధాని మోడీపై ధ్వజమెత్తిన కేంద్రమాజీమంత్రి చిదంబరం



**శివగంగ, ఏప్రిల్ 1:** భారత్ పరిధిలో ఉన్న కచ్చాతీవులను అప్పనంగా శ్రీలంకకు కట్టబెట్టేసారని పదేపదే ప్రస్తావన చేస్తున్న ప్రధానిమోడీ సరిహద్దుల్లో చైనా చొరబాట్లపై నోరు మెద పరెందుకని కేంద్ర మాజీ మంత్రి చిదంబరం ప్రశ్నించారు. భారత భూభాగంలో చైనా ఆక్రమణలపై ఏం చర్యలు తీసుకున్నారని చిదంబరం ప్రశ్నించారు. కొన్ని లక్షలమంది తమిళుల జీవితాలను రక్షించేందుకే ఆనాటిపరిస్థితులకు లోబడి కచ్చతీవులను శ్రీలంకకు ఆనాడు అప్పగించారని అదేదో భారీ ఉపద్రవం, కుంభకోణం జరిగిందంటూ గడచిన కొన్నిరోజులుగా పెద్ద దుమారం రేపుతున్నారని చిదంబరం ఎద్దేవా చేసారు. 1974లో శ్రీలంకతో సెటిల్మెంట్ జరిగిన అంశాన్ని ఇపుడు కావాలనే ఎన్డీయే కూటమి ప్రస్తావిస్తోందని, ఆనాటి చర్యలవల్లనే లక్షలమంది తమిళులను పరిరక్షించగలిగామని ఆయన అన్నారు. 1.9 చదరపు కిలోమీటర్ల నిడివి ఉన్న అతిచిన్న ద్వీపమని కచ్చతీవుల్లో కేవలం చేపల వేట మాత్రమే జరుగుతుందని,జనసంచారం ఉండదని ఆయన గుర్తుచేసారు. అందుకు ప్రతిగా ఆరు లక్షలమంది తమిళులను భారత్కు వచ్చేందుకు అనుమతించిందని, వారంతా ఇక్కడకు వచ్చారని, వారి కుటుంబాలు వచ్చాయని, వారికి పూర్తి స్వేచ్ఛ ఉందని స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నారని అన్నారు. వారి పిల్లలు, మనవలు మనవరాళ్లకూడా ఇక్కడ ఉన్నారన్నారు. 50 ఏళ్లక్రితమే ఈ అంశం ముగిసిపోయిందని అన్నారు. రెండువేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనా దళాలు ఆక్రమిస్తే పట్టించుకోని ప్రధాని మోడీ కచ్చా తీవులు ఎందుకు ప్రస్తావిస్తున్నారని, చొరబాట్లను పక్కదారి పట్టించేందుకే ఈ అంశం లేవనెత్తి తన అసమర్థతను మరోసారి చాటి చెప్పారన్నారు. లడక్ ఎంపి జామ్యాంగ్త్సే రింగ్ నాంగ్యాల్ మాట్లాడుతూ భారత్ చైనాతో ఇప్పటివరకూ 21 సార్లు చర్చలు జరిపిందని అన్నారు. చొరబాట్లు, ఆక్రమణలు యధేచ్ఛగా జరుగుతున్నా ప్రధాని మాత్రం భారత భూభాగంలో చైనా దళాలు లేవని, భారత భూభాగం ఎక్కడా చైనా ఆక్రమణలో లేదని బుకాయిస్తున్నారని చిదంబరం మరోసారి స్పష్టం చేసారు. అందుకు ప్రతిగా ప్రధాని మోడీ బహిరంగంగానే చైనాకు క్లీన్చిట్ ఇచ్చారని, అందువల్లనే ఇపుడు చైనా మీడియా భారతప్రధాని తమదేశానికి క్లీన్చిట్ ఇచ్చారని పొగుడుతున్నాయని అన్నారు.గడచిన రెండు మూడేళ్లుగా ఏం జరుగుతున్నదో ప్రధానికి తెలియదా, పరస్పర చర్చలు సంప్రదింపుల ద్వారానే 1974లో అంటే 50 ఏళ్ల క్రితం కచ్చతీవుల సమస్యను పరిష్కరించామని ఇపుడు రెండువేల కిలోమీటర్లు విస్తరించిన చైనా ప్రాబల్యంపై ఏంచెపుతారని చిదంబరం మోడీకి సూటి ప్రశ్నలు వేసారు.

# తన సహచరులను కూడా మభ్యపెడుతున్న కేజ్రీవాల్

## రిమాండ్‌రిపోర్టు బయటికి రావడంతో ధ్వజమెత్తుతున్న బిజెపి

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1:**లిక్కర్ పాలసీ కేసులో కేజ్రీవాల్ కీలక నిందితుడని ఆప్ తన సహచరులను కూడా గందరగోళంలోనికి నెడుతూ మరో ఇద్దరిని కూడా అరెస్టుచేయవచ్చున్న సందేహాలను లేవెనెత్తుతూ అందరినీ అయోమయానికి గురిచేస్తున్నారని భారతీయ జనతాపార్టీ నాయకులు ధ్వజమెత్తారు. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులోకేజ్రీవాల్ తప్పించుకునే సమాధానాలిస్తూ సమాచారం మొత్తం దాటవేస్తున్నారని, ఈ కుంభకోణంలో విచారణకు సంబంధించి పక్కదారి పట్టించేయత్నాలుచేస్తున్నారని ఆరోపించింది. ఈడీ అధికారులు ముఖ్యమంత్రిని మరో 15 రోజులపాటు రిమాండ్కు కోరుతున్నారు. అయితే ఈ విజ్ఞప్తిని మంజూరుచేసింది. ఏప్రిల్ 15వ తేదీ మళ్లీ తీహార్జైలుకు పంపించాలని ఆదేశాలు కూడా జారీచేసింది. ఈ కేసులో సంబంధం ఉన్న విజయ్నాయర్ ఢిల్లీ మంత్రులు అతిషి, సౌరభ్భరద్వాజ్లకు రిపోర్టుచేస్తారని తనకు కాదని, తాను నాయర్తో మాట్లాడినట్లు చెపుతున్న ఈడి వాదనలు కేవలం అతితక్కువ మాత్రమేనని అన్నారు. అయితే ఈడీ అధికారులు ఇందుకు సంబంధించి నాయర్ వాంగ్మూలాలను ప్రస్తావించారు.

కేబినెట్మంత్రికి కేటాయించిన బంగ్లాలో తను బసచేసానని, కేజ్రీవాల్ కార్యాలయంనుంచే పనిచేసినట్లు చెప్పారు. అరవింద్కేజ్రీవాల్ మాత్రం నాయర్ అతిషి, సౌరభ్ భరద్వాజ్లకు రిపోర్టు చేసేవా డన్నారు. ఢిల్లీప్రభుత్వ మద్యం పాలసీ పరిస్థితి మరింతగా స్పష్టత వస్తున్నదని అన్నారు. రానురాను చూస్తుంటే కేజ్రీవాల్ రాజీనామాచేసి కొత్త రాజకీయాల్లోకి వస్తున్నట్లుగా కనిపిస్తోందని బిజెపి ప్రతినిధి సుధాంశు త్రివేది పేర్కొన్నారు. గుప్తాను ఒక సీనియర్ నాయకుడిగా తాను తొలిసారి చూసానని ఈకుంభకోణంలో కేజ్రీవాల్ పాత్రపై చేసిన వ్యాఖ్యల తర్వాత అతడిని పక్కనపెట్టినట్లు ఈడీ ఆరోపించింది. రాజ్యాంగబద్ధంగా నైతిక విలువలు పాటించి కేజ్రీవాల్ ఇప్పటికైనా రాజీనామా చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేసారు. అవినీతికేసుల్లో ఉన్నట్లు ఆధారాలున్న వెంటనే బీహార్ ముఖ్యమంత్రి లాలూప్రసాద్యాదవ్ నైతిక విలువలు పాటించి రాజీనామా చేసారని, రాజీనామా చేసిన తర్వాతనే ఆయన జైలుకు వెళ్లారని బిజెపి నేత గుర్తుచేసారు.

అయితే కేజ్రీవాల్ మాత్రం ఇప్పటికీ రాజీనామా చేయలేదన్నారు. ఈడీ రిమాండ్ కాపీ బహిరంగం అయినప్పటినుంచి బిజెపి కేజ్రీవాల్పై ధ్వజమెత్తుతోంది. ఇదిలా ఉంటే తీహార్నెంబర్2 జైలులో కేజ్రీవాల్ రానున్న రెండువారాలు గడపాల్సి ఉంటుంది. మాజీ డిప్యూటి సిఎం మనీష్‌సి సోడియా, మాజీ ఆరోగ్యమంత్రి సత్యేందర్జైన్, రాజ్యసభ ఎంపి సంజయ్సింగ్ తదితరులు కూడా ఇదే జైలులో ఉన్నారు. ఇదే స్కామ్లో వారిని కూడా ఈడీ అధికారులు అరెస్టులు చేసిన సంగతి తెలిసిందే.

# తీహార్ జైలుకు కేజ్రీవాల్: 15 రోజుల జ్యుడీషియల్ కస్టడీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కస్టడీని కోర్టు మరోసారి పొడిగించింది. ఈ కేసులో 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధిస్తూ రౌజ్ అవెన్యూ కోర్టు సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో ఆయనను తిహార్ జైలుకు తరలించారు. ఈ కేసులో మార్చి 21న కేజ్రీవాల్ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం విదితమే. అనంతరం కోర్టులో హాజరుపర్చగా, తొలుత ఏడు రోజులు, ఆ తర్వాత నాలుగు రోజుల పాటు ఈడీ కస్టడీకి న్యాయస్థానం అప్పగించింది. సోమవారంతో ఆ కస్టడీ ముగియడంతో సిఎంను కోర్టులో హాజరుపర్చారు. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థ తరపున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు, ఈడీ కస్టడీ పొడిగింపు కోరడం లేదని తెలిపారు. ఆయనను జ్యుడిషియల్ కస్టడీకి అప్పగించాలని కోరారు. 'విచారణకు సిఎం సహకరించడం లేదు. ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. దర్యాప్తును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే ఆయన డిజిటల్ పరికరాల పాస్వర్డ్లను చెప్పడం లేదు. కొన్ని రోజుల తర్వాత ఆయనను మళ్లీ కస్టడీలోకి తీసుకుంటాం. అప్పటి వరకూ జ్యుడిషియల్ కస్టడీ విధించాలి' అని ఈడీ వాదించింది. ఇందుకు న్యాయస్థానం అంగీకరించింది. దీంతో అధికారులు సోమవారమే ఆయనను జైలుకు తరలించారు. కోర్టు లోపలికి వెళ్లే ముందు కేజ్రీవాల్ మాట్లాడుతూ, 'ప్రధాని మోడీ చేస్తున్న చర్యలు దేశానికి మంచిది కాదు' అని వ్యాఖ్యానించారు. ఈ కేసులో ఇప్పటికే ఆప్ నేతలు మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టై తిహార్ జైల్లో ఉన్న విషయం విదితమే.

**జైలులో కేజ్రీవాల్ దినచర్య**

తీహార్ జైల్లో ఇతర ఖైదీలతో పాటు కేజ్రీవాల్ దినచర్య సూర్యోదయం నుంచి ప్రారంభమవుతుంది. ప్రతి రోజు ఉదయం 6.30 గంటలకు ఆయన లేవనున్నారు. అల్పాహారంగా టీ, కొన్ని బ్రెడ్ ఇవ్వనున్నారు. స్నానం చేసిన తర్వాత ఒకవేళ విచారణ ఉంటే కేజ్రీవాల్ కోర్టుకు హాజరు అవుతారు. లేదా తన న్యాయ బృందంతో సమావేశమవుతారు. ఉదయం 10:30 నుంచి 11 గంటల మధ్య భోజనం అందించనున్నారు. లంచ్లోకి అయిదు రోటీలు లేదా అన్నంతో పాటు పప్పు, మరో కూర ఇవ్వనున్నారు. భోజనం అనంతరం మధ్యాహ్నం 3 గంటల వరకు కేజ్రీవాల్ తన సెల్లోనే ఉండనున్నారు. 3:30కు కప్పు టీ, రెండు బిస్కెట్లు స్నాక్స్ కింద తీసుకుంటారు. సాయంత్రం 4 గంటలకు తమ న్యాయవాదులను కలుసుకునే వెసులుబాటు ఉంది. అదే విధంగా సాయంత్రం 5.30 గంటలకే రాత్రి భోజనం అందించనున్నారు. ఆ తర్వాత రాత్రి 7 గంటలకు మళ్లీ తన సెల్లోకి వెళ్లనున్నారు. జైలు కార్యకలాపాల సమయంలో తప్ప కేజ్రీవాల్ టెలివిజన్ చూసే వెసులుబాటు కల్పించారు. వార్తలు, వినోదం, క్రీడలతో సహా 18నుంచి 20 ఛానళ్లు చూసేందుకు అనుమతి ఉంది. వైద్యులు, వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారు. కేజ్రీవాల్కు డయాబెటిస్ ఉండడం వల్ల ఆయనకు రోజు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయనున్నారు వైద్యులు. అంతేకాకుండా సిఎం అనారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తనకు ప్రత్యేక ఆహారం అందచేయాలని ఆయన న్యాయవాది కోరారు. కేజ్రివాల్కు వారానికి రెండు సార్లు కుటుంబ సభ్యులను కలుసుకోవచ్చు. అయితే జైలు అధికారుల వద్ద వారి పేర్లు తప్పనిసరిగా లిస్ట్ చేసి ఉండాలి.కాగా ఢిల్లీ లిక్కర్ స్కామ్కేసులో ప్రధాన నిందితుడిగా ఢిల్లీ సిఎం ఈడీ నుంచి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.ఈ క్రమంలో విచారణ కోసం రావాలంటూ తొమ్మిది సార్లు ఈడీ ఆయనకు సమన్లు జారీచేసింది. ఊరట కోసం కేజ్రీవాల్ కోర్టులను ఆశ్రయించినా లాభం లేకపోయింది.

# అరుణాచల్‌లో మరో 30 ప్రాంతాలకు మళ్లీ కొత్త పేర్లు పెట్టిన చైనా



**చైనా, ఏప్రిల్ 1:** భారత్తో వాస్తవాధీన రేఖ వెంబడి సరిహద్దు వివాదం కొనసాగుతున్న వేళ చైనా మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడింది. భారత్లో అంతర్భాగమైన అరుణాచల్ ప్రదేశ్ తమదేనంటూ వితండవాదం చేస్తున్న డ్రాగన్, మరోసారి అక్కడి ప్రాంతాలకు అధికారికంగా పేర్లు పెట్టింది. ఈ మేరకు చైనా పౌర వ్యవహారాల శాఖ ఇటీవల ఈ కొత్త పేర్లను విడుదల చేసినట్లు ఆ దేశ అధికారిక కథనం వెల్లడించింది. అరుణాచల్లోని 30 ప్రాంతాలకు చైనా కొత్త పేర్లను పెట్టినట్లు తెలుస్తోంది. వీటిల్లో 11 నివాస ప్రాంతాలు, 12 పర్వతాలు, నాలుగు నదులు, ఒక సరస్సు, ఒక పర్వత మార్గం, కొత్త భూభాగం ఉన్నాయని సదరు కథనం పేర్కొంది. ఆ పేర్ల ఏంటనే దానిపై స్పష్టత లేనప్పటికీ, చైనీస్ క్యారెక్టర్లు, టిబెటన్, పిన్యిన్ భాషల్లో వీటిని పెట్టినట్లు సమాచారం. చైనా కేబినెట్ నిర్ణయం మేరకు 'జాంగ్నన్లోని భూభాగాల' పేరుతో కొత్త జాబితాను ఆ దేశం విడుదల చేసింది. మే 1వ తేదీ నుంచి కొత్త పేర్లు అమల్లోకి రానున్నట్లు కూడా తెలిపింది. అరుణాచల్ ప్రదేశ్ తమ భూభాగమని చాలా యేళ్లుగా వాదిస్తున్న చైనా, ఆ ప్రాంతాన్ని 'జాంగ్నన్' అని పిలుస్తోంది. అక్కడి ప్రాంతాలకు డ్రాగన్ ఇలా పేర్లు పెట్టడం ఇదఇ నాలుగోసారి కావడం విశేషం. 2017లో తొలిసారిగా ఆ రాష్ట్రంలో 6 ప్రాంతాలకు చైనీస్ పేర్లను విడుదలచేసింది. ఆ తర్వాత 2021లో 15 ప్రాంతాలకు రెండోసారి పేర్లు పెట్టింది. ఇక గతేడాది ఏప్రిల్లో 11 ప్రాంతాలకు చైనీస్, టిబెటన్, రోమన్ అక్షరాలతో కూడిన పిన్యిన్ భాషల్లో అధికారిక పేర్లను ఖరారు చేసింది. చైనా తీరును గతంలోనే భారత్ పలుమార్లు ఖండించింది. పేర్లు మార్చినంత మాత్రాన ఆ ప్రాంతాలు భారత్లో భాగం కాకుండా పోవని, నిజాన్ని మార్చలేరని స్పష్టం చేసింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ తమ దేశ అంతర్భాగమేనని తేల్చి చెప్పింది. ఇదిలా ఉండగా, ఇటీవల ఆ రాష్ట్రంలో మోడీ పర్యటనను బీజింగ్ ఖండించిన విషయం విదితమే.

# జల్పాయిగురి తుఫానుకు 8 మంది మృతి

## 200 మందికిపైగా గాయాలు, వందలాది ఇళ్లు నేలమట్టం






**జల్పాయిగురి(బెంగాల్), ఏప్రిల్ 1:** ఎన్నికలవేళ పశ్చిమబెంగాల్లో రాజకీయాలు వేడెక్కితే మరోపక్క ప్రజలపై ప్రకృతికూడా పగబట్టింది. జల్పాయిగురి పట్టణం, పరిసరప్రాంతాలు ఒక్కసారిగా భారీ తుపానుకు గురికావడంతో ఎనిమిదిమంది మృతిచెందగా 200 మందికిపైగా నిరాశ్రయులయ్యారు. తుపానుధాటికి ఇళ్లకూలిపోయాయి. తీవ్ర గాయాలతో అనేకమంది ఆసుపత్రులపాలయ్యారు. జల్పాయిగురితోపాటు మెయినాగురిలోకూడా తుపానుభీభత్సం సృష్టించింది. 200 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. అనేక ఇళ్ల ధ్వంసం అయ్యాయి. భారీవృక్షాలు నేలకొరిగాయి, విద్యుత్స్తంభాలు కూలిపోయి ట్రాఫిక్కు విపరీతమైన ఆటంకాలు సృష్టించాయి. తుపాను తగ్గిన వెంటనే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ టిఎంసి నాయకులతో కలిసి జల్పాయిగురి వైద్యకళాశాల ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. బిజెపి నాయకుడు సువేందు అధికారి మాట్లాడుతూ సహాయక పనులను రాజకీయం చేయకూడదని, సర్వం కోల్పోయిన వారికి తక్షణ సాయం అందాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజార్హట్, బార్నిష్, బాకాలి, జోర్పాక్డి, మాధబ్దంగా, సప్తిబారి ప్రాంతాలు ఎక్కువ నష్టపోయినట్లు తేలింది. అనేకెకరాల్లోని వ్యవసాయ భూములు పంటలు దెబ్బతిన్నాయి. గవర్నర్ సివి ఆనంద్బోస్ కూడా సోమవారం జల్పాయిగురి ప్రాంతాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. ప్రధాని నరేంద్రమోడీ తన ఎక్స్ ఖాతాలో తుపాను భీభత్సం పట్ల ఆందోళన వ్యక్తంచేసారు. బాధితులకు తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. తక్షణ వైద్యసాయం అందించాలని రాష్ట్రాన్ని కోరారు. ధూప్గురి ఎమ్మెల్యే నిర్మల్చంద్రరాయ్ మాట్లాడుతూ అనేకమంది గాయాలతో ఆసుపత్రుల్లో చేరారని చెప్పారు. రాజ్భవన్లో ఎలాంటి పరిస్థితిని అయినా అధిగమించేందుకు వీలుగా ప్రత్యేక అత్యవసర సెల్ ఏర్పాటుచేసామని రాజ్భవన్ ప్రకటన విడుదలచేసింది.

# రాష్ట్రీయ లోక్‌దళ్‌కు జాతీయ ఉపాధ్యక్షుడి రాజీనామా

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1:** రాష్ట్రీయ లోక్దళ్ పార్టీకి చెందిన షాహిద్ సిద్దిఖీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి సైతం రాజీనామాచేసారు. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమిలో పార్టీని విలీనం చేయడం సుతరాము ఇష్టంలేని సిద్ధికి పార్టీ అధినేత విధానాలు నచ్చక వైదొలిగినట్లు చెపుతున్నారు. తాను తన కుటుంబం భారత్లోని ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా నడిచామని, ఇపుడున్న పరిస్థితులు వేరని పార్టీ విధానాలు తనకు సరిపడక పోవడంవల్లనే వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా పార్టీలో తనకు పూర్తిగా సహకరించిన పార్టీ అధ్యక్షుడు జయంత్చౌదరి, ఇతర పార్టీ సహచరులకు ఆయన ధన్యవా దాలు తెలిపారు. కొన్ని నెలల పాటు ప్రచారం జరిగిన తర్వాత జయంత్ చౌదరి ఎన్డీయే కూటమిలోచేరారు. తన తాత మాజీ ప్రధాని చౌదరి చరణ్సింగ్కు భారతరత్న పురస్కారం లభించిన తర్వాతనే ఆయన ఎన్డీయే కూటమిలో చేరుతున్నట్లు ప్రకటించారు. పశ్చిమ యూపిలో పట్టుకోసం బిజెపి మరింతగా కృషిచేస్తోంది. 370 సీట్లు పార్టీగుర్తుపైనా, మరో 30 సీట్లు కూటమి మిత్రపక్షాలనుంచి గెలవాలన్న లక్ష్యంతో ఉంది. అందుకోసం జాట్ ఓటుబ్యాంకుకోసం ఆర్ఎల్డీకి మంచి బేస్ ఉన్నందున ఎన్డీయే తనవైపునకు తిప్పుకుంది. 2014లో బిజెపి 27 స్థానాల్లో 24 స్థానాలు పశ్చిమయూపినుంచి రాబట్టుకుంది. 2019లో 19స్థానాలకు తగ్గాయి. ఎస్పీబిఎస్పీ ఆధ్వర్యంలో గట్టిపోటీ రావడంతో ఎనిమిదిస్థానాలు వాటికి వెళ్లిపోయాయి. ఇపుడు ఆరెల్డీనుంచి జాతీయ ఉపాధ్యక్షుడు కూడా వెళ్లిపోతుండటంతో పార్టీకి కొంతమేర విఘాతం కలు గుతుందని విధిగా చెప్పవచ్చు.



# అమెరికా అధ్యక్షుడి 'ఎయిర్‌ఫోర్స్ వన్'లో వరుస చోరీలు..



**వాషింగ్టన్, ఏప్రిల్ 1:** ప్రపంచంలోనే అత్యంత భద్రత మధ్య ఉండే వ్యక్తి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్. అలాంటి వ్యక్తి ఉపయోగించే 'ఎయిర్ఫోర్స్ వన్' విమానంలో వరుస చోరీలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని ఇటీవల గుర్తించిన భద్రతా సిబ్బంది హస్తలాఘవం ప్రదర్శిస్తున్న సదరు వ్యక్తులను హెచ్చరించారు. కొన్ని వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అమెరికా అధ్యక్షుడి అధికారిక పర్యనటల్లో భాగంగా కొందరు మీడియా కరస్పాండెంట్లను తనతో పాటు ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో తీసుకెళతారు. ఈ సమయంలో సదరు సిబ్బంది ఆ విమానంలోని విస్కీ, వైన్ గ్లాసులు ఇలా ఒకటేమిటీ శ్వేతసౌధం చిహ్నం ఉన్న వస్తువులను వారి బ్యాగ్ల్లో సర్దుకొంటున్నారు. ఆ తర్వాత విమానం దిగేస్తున్నారు. ఈ విషయాన్ని ది వైట్ హౌస్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కెల్లీ ఓడేనియల్ (ఎన్బిసి) తెలిపారు. ఇక ముందు అలాంటి చర్యలు మానుకోవాలని తోటి సభ్యులను ఆయన సున్నితంగా హెచ్చరించారు. ఎయిర్ఫోర్స్ వన్లో ప్రయాణించామనే జ్ఞాపకం కోసం అక్కడి వస్తువులను చాలా కాలంగా మీడియా సిబ్బంది తీసుకెళ్లేవారు. ఈ అంశాన్ని ఉద్దేశించి కెల్లీ మాట్లాడుతూ మీరు ఎయిర్ఫోర్స్ వన్లో ప్రయాణించారని ప్రజలు నమ్మాలంటే ఆ వస్తువులను తీసుకెళ్లాల్సిన అవసరం లేదు. ఆ విమానంలో మీరు ఉన్న చిత్రాన్ని మా సిబ్బంది మీకు మెయిల్ చేస్తారని పేర్కొన్నారు.

ఇటీవల ఫిబ్రవరి 5న శ్వేతసౌధం ట్రావెల్ ఆఫీస్ ఎయిర్ఫోర్స్ వన్లో కొంత సామగ్రి కనిపించడం లేదని గుర్తించింది. వీటిల్లో ఓ పిల్లోకేస్ కూడా ఉంది. దీంతో సిబ్బంది ఆ సమయంలో అధ్యక్షుడి పర్యటనకు వెళ్లిన మీడియా ప్రతినిధులకు ఒక ఇ-మెయిల్ పంపారు.దీంతో ఒకరు పిల్లోకేస్ను వాపస్ ఇచ్చారు. దానిని సైలెంట్గా తీసుకెళ్లి పెన్సిల్వేనియా అవెన్యూ సమీపంలోని ఆండ్రూ జాక్సన్ విగ్రహం వద్ద సిబ్బందికి అప్పగించారు. ఈ ఘటనపై శ్వేతసౌధం అధికారులు మాట్లా డుతూ మీడియా సిబ్బందిని ఇబ్బందిపెట్టడం తమ ఉద్దేశం కాదని, ఆ తస్కరణలు ఆపటమే లక్ష్యమని వెల్లడించారు.

# యుపిపై గురి.. ఏకంగా 40 మంది స్టార్ క్యాంపెయినర్లు

**లక్నో, ఏప్రిల్ 1:** రానున్న లోక్సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలున్న ఉత్తరప్రదేశ్పై కాంగ్రెస్ గురి పెట్టింది. ఇక్కడ ఎన్నికల కోసం ఏకంగా 40 మంద స్టార్ క్యాంపెయినర్లను రంగంలోకి దించుతోంది. ఈ మేరకు ఎలక్షన్ కమిషన్కు సమర్పించిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు సీనియర్ కేంద్ర, రాష్ట్ర నాయకులు, మూడు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ జాబితాలో ఉన్నారు. రాష్ట్రంలోని అన్ని దశల ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్లు పార్టీ కోసం ర్యాలీలు, బహిరంగ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఉత్తరప్రదేశ్కు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో జాతీయ ప్రధాన కార్యదర్శి ఉత్తరప్రదేశ్ ఇన్ఛార్జి అవినాష్ పాండే, రాష్ట్ర అధ్యక్షుడు అజయ్రాయ్, ఎమ్మెల్యే అరాధన మిశ్రా, రాష్ట్ర మాజీ స్పీకర్ సల్మాన్ ఖుర్షీద్, లోక్సభ మాజీ స్పీకర్ మీరాకుమార్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్సింగ్ సుఖు ఉన్నారు. అలాగే కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమర్, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్, ఛత్తీస్గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్బఘేల్, ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి హరీష్రావత్, రాజస్థాన్ మాజీ డిప్యూటీ సిఎం సచిల్ పైలట్ స్టార్ క్యాంపెయినర్లుగా ప్రసంగించనున్నారు. వీరితో పాటు రాజ్యసభ ఎంపి ప్రమోద్ తివారీ, రాజీవ్శుక్లా, ఇమ్రాన్ ప్రతాప్గర్హి, దీపేంద్ర సింగ్ హుడా, రంజిత్ రంజన్, ప్రదీప్ జైన్ ఆదిత్య, నిర్మల్ ఖత్రీ రాజ్బబ్బర్, బ్రిజ్లాల్ ఖబ్రీ, అజయ్కుమార్ లల్లు, పీఎల్ పునియా, ఇమ్రాన్ మసూద్, మీమ్అఫ్జాద్ నదీమ్ జావేద్, సుప్రియాసింగ్, ధీరజ్ గుర్జార్, ప్రదీప్ నర్వాల్, తౌకీర్ ఆలం, రాజేశ్ తివారీ, సత్యన్నారాయణ పటేల్, నీలాన్షు చతుర్వేది, అల్కాలాంబా ఉత్తరప్రదేశ్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.

# రాహుల్‌గాంధీపై ఇసికి బిజెపి ఫిర్యాదు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎన్నికల కమిషన్కు సోమవారం బిజెపి ఫిర్యాదు చేసింది. లోక్సభ ఎన్నికల్లో అధికార పార్టీ మ్యాచ్ ఫిక్సింగ్కు పాల్పడిందని, ఎన్నికలను బిజెపి రిగ్గింగ్ చేస్తోందని రాహుల్ ఢిల్లీలో జరిగిన ఇండియా కూటమి ర్యాలీలో ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ నేతృత్వంలోని బిజెపి ప్రతినిధుల బృందం ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేసింది. అనంతరం పూరీ మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ ఇవిఎంలపైనా, ఎన్నికల కమిషన్ విశ్వసనీయతపైనా దారుణమైన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘంలో తన మనుషులను పెట్టిందని ఆరోపించారు. రాహుల్ పదేపదే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇందుకుగాను ప్రస్తుత ఎన్నికల్లో అతడి ప్రచారంపై ఆంక్షలు విధించాలి అని పూరీ డిమాండ్ చేశారు.

ప్రకృతి వైపరీత్యాన్ని గుర్తించకుండా కరవు పేరిట

# బిఆర్ఎస్, బిజెపి రాజకీయం

## పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మంత్రి పొన్నం

**కోహేడ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** ప్రకృతి వైపరీత్యాన్ని గుర్తించకుండా కరవు పేరుతో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రాజకీయం చేస్తున్నాయని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కేం ద్రంలోని లక్ష్మీగార్డెన్స్ లో నిర్వ హించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమా వేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీని న మ్ముకొని ఉన్న ప్రతి కార్య కర్తకు పదవులు వచ్చేలా చూస్తా మన్నారు. కార్య కర్తలు సమన్వయంతో మెదిలి పార్లమెంటు ఎన్ని కలలో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ కరవు తెచ్చిందని మాజీ సిఎం కెసిఆర్ అనడాన్ని అయన తప్పుపట్టారు. కరువుకు కాంగ్రెస్ కారణమని చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించాలన్నారు. ఎంపిగా బండి సంజయ్ 5 యేళ్ల కాలంలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అరు గ్యారెంటీలను అమలుచేసి తీరుతుందన్నారు. అంతకుముందు మండల పరిధిలోని చెంచల్‌చెరువుపల్లిలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం, నవగ్రహ ధ్వజ శిఖర యంత్రం, ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మంద ధర్మయ్య, దొమ్మాట జగన్‌రెడ్డి, గొరిట్యాల లక్ష్మణ్, శెట్టి సుధాకర్, మల్లారెడ్డి, వేల్పుల వెంకటస్వామి, బందెల బాలకిషన్, బోయిని జయరాజ్, దూలం శ్రీనివాస్, అబ్దుల్ రఫీ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

# 2023-24లో సరకు రవాణా రంగంలో దక్షిణ మధ్య రైల్వే అత్యుత్తమ పనితీరు


సరకును లోడ్ చేస్తున్న సిబ్బంది

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గత ఆర్థిక సంవత్సరం 2023...24లో సరుకు రవాణా రంగంలో, సరుకు రవాణా ఆదాయంలో అత్యుత్తమ పనితీరును నమోదు చేసిందని దక్షిణ మధ్యరైల్వే అధికారులు పేర్కొన్నారు. జోన్ మునుపెన్నడూ లేని విధంగా మొట్టమొదటసారిగా సరుకు రవాణాలో 140 మిలియన్ టన్నుల మార్కును ఆదిగమించిందని, 141.117 మిలియన్ టన్నుల సరుకు లోడింగ్‌ను సాధించింది. ఇది గత సంవత్సరం కంటే 8.785 మిలియన్ టన్నుల అధికం అని పేర్కొన్నారు. అదేవిదంగా జోన్ 2023..24 ఆర్థిక సంవత్సరంలో సరుకు రవాణా ఆదాయంలో మొట్టమొదటసారి రూ. 13,000 కోట్ల రూపాయలను అధిగమించింది. రూ. 13,438.76 కోట్లకు చేరుకుంది. ఇది గతేడాది కంటే రూ. 506 కోట్లు ఎక్కువ. దక్షిణ మధ్య రైల్వేలోని అత్యుత్తమ పనితీరు జోన్‌లోని మొత్తం ఆరు డివిజన్లు ప్రదర్శించిన సమిష్టి కృషి ఫలితంగా సాధ్యమైంది. జోన్‌లోని ప్రస్తుత సరుకు రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూనే, సరుకు రవాణా విభాగంలో నూతన పంథాలను ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఈ దిశలో భాగంగా సరుకు రవాణా వినియోగ దారులను ఆకర్షించడానికి గతి శక్తి కార్గో టెర్మినల్స్, గూడ్స్ షెడ్‌ల మెరుగుదలలు మొదలైన వాటితో సామర్థ్యాన్ని పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించింది. గత ఆర్థిక సంవత్సరం 2023...24లో భారతీయ రైల్వేలలోని మొత్తం సరుకు రవాణా పెంపుదలలో దక్షిణ మధ్యరైల్వే నుంచి దాదాపు 11.18 శాతం పెంపుదలకు దోహదం చేసింది. దక్షిణ మధ్య రైల్వే అత్యుత్తమ సరుకు రవాణా పనితీరును సాధించడం, మునుపెన్నడూలేని విధంగా అత్యధిక సరుకు రవాణాను నమోదు, ఆదాయాన్ని నమోదు చేయడం ద్వార ఈ కీలక విభాగంలో వృద్ధిని కలుగజేయడంలో జోన్ నిబద్ధత, ప్రత్యేక దృష్టి సారించడాన్ని నొక్కి చెబుతుంది. ఈ అత్యుత్తమ విజయానికి ఆపరే టింగ్, కమర్షియల్ టీం చేసిన కృషిని జీఎం అభినందించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అదే చొరవను కొనసాగించాలని వారికి సూచించారు.

# సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌లో పోలీసుల తనిఖీలు

## ప్రయాణికుడి వద్ద భారీగా నగదు పట్టివేత


ప్రయాణికుడిని స్వాధీనం చేసుకున్న నగదుతో పోలీసులు

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ స్టేషన్‌లోని పోలీసుల తనిఖీల్లో సరైన పత్రాలు లేని రూ.37 లక్షల డబ్బు బయటపడింది. వివరాల్లోకి వెళ్తే, ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలోని నగరంలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. తనిఖీల్లో భాగంగా సికిం దరాబాద్ రైల్వేస్టేషన్‌లోని అనుమా నాస్పద ప్రాంతా ల్లోనూ, ప్రయాణికుల్లో అను మానించదగ్గ వారిపైనా తని ఖీలు చేపట్టారు. సర్వ సాధారణంగా పోలీ సుల తనిఖీ జరుగుతుండగా తమిళ నాడుకు చెందిన లక్ష్మణ రామ్ అనే ప్రయాణికుడు పోలీసుల నుంచి తప్పించుకునే ప్రయ త్నంలో బరువైన లగేజీతో తన దారిన తాను వేగంగా నడ వడం ప్రారంభించగా, అనుమా నం వచ్చిన రైల్వే పోలీసులు అతనిని పట్టుకుని సోదాలు చేశారు.
అతని బ్యాగ్గులో ఉన్న రూ.37 లక్షల డబ్బుని గుర్తిం చిన పోలీసులు ఈ డబ్బు తనకెలా వచ్చిందని అడుగగా అతడు తడబడుతూ సరైన సమాధానం చెప్పలేక పోయాడు. దాంతో ఆ డబ్బుని స్వాధీనం చేసుకున్న పోలీసులు సరైన పత్రాలు చూపించని కారణంగా ఆ నగదుని సీజ్ చేశారు. లక్ష్మణ రామ్‌పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్టు రైల్వే పోలీసు శాఖ వారు తెలిపారు.

# తెగుళ్ల బారిన మిర్చి.. ఆందోళనలో రైతన్న

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** తెలంగాణలో మిర్చి పంటపై తెగుళ్ల విజృంభిస్తుండటంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రధానంగా మిర్చి తోటలకు ముడత తెగులు వ్యాపిస్తోంది. మొక్కలు నాటిన నెల రోజుల వరకూ పంట బాగానే ఉన్నా తెగులు సోకడంతో చెట్టు పెరుగుదల నిలిచిపోయినట్లు పలువురు చెబుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో చేతికి రావాల్సిన మిర్చి పంటకు ముడత తెగులు సోకడంతో ఇప్పటికీ పూత కూడా రాలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్టు పెరుగుదల లేక పూత, పిందె, కాయ రావడం లేదని అంటున్నారు. కొన్ని చోట్ల ఒక్కో చెట్టుకు 5 కాయలకు మించి దిగుబడి రావడం లేదని వాపోతున్నారు. దీంతో జగిత్యాల, మెదక్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్, నల్లగొండ తదితర జిల్లాలో తెగుళ్లతో చివరికు మిర్చి తోటలను పశువులకు మేతగా వదలివేస్తున్నారు. గడ్డి దొరక్క అల్లాడుతున్న జీవాలకు కనీసం ఆకులైనా ఉండాలని వదలివేస్తున్నారు. ఒక్కో మొక్క 2 రూపాయల చొప్పున ఒక్క ఎకరానికి గాను నారు కొనుగోలుకు 16 వేల రూపాయలకు పైగా ఖర్చవుతోంది, అంతేకాకుండా పాటు పొలాన్ని సాగుకు సిద్ధం చేసుకునేందుకు ఖర్చులు, ఎరువులు, కూలీల తదతర వాటికి ఎకరానికి 50 వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టినట్లు పలువురు రైతులు చెబుతున్నారు. ఒక్క జగిత్యాల జిల్లాలోనే దాదాపు 900 ఎకరాలకు పైగా తెగుళ్లతో పంట పూర్తిగా నష్టపోగా, మరో వెయ్యి ఎకరాల్లో దిగుబడి సగానికి పైగా తగ్గిపోయిందని రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాజన్న ఆలయ అభివృద్ధి

## దేవాదాయ శాఖలో అవినీతిపై విచారణ జరిపిస్తున్నాం

### రాజన్నను దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ


సోమవారం శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి మొక్కులు చెల్లించుకున్న తర్వాత మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి వారిని సోమవారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో అర్చకులు ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతానికి గురయ్యాయని, వాటిపై విచారణ జరిపించి, దేవుడు పేరు మీదనే రిజిస్ట్రేషన్ చేసి, పాస్ బుక్‌లు అందజేస్తామని చెప్పారు. ఆలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించి ప్రపంచ వ్యాప్తంగా నిధులను తీసుకు వచ్చే ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. కాకతీయుల కాలంలో నిర్మించిన అన్ని ఆలయాలను తిరుపతి దేవస్థానం నిధుల ద్వారా అభివృద్ధి చేస్తామని తెలిపారు. గతంలో జరిగిన దోపిడీలు లేకుండా ఆలయాలను అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. బాసరలో జరిగిన అవినీతిపై అనేక ఫిర్యాదులు వచ్చాయని, విచారణకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. త్వరలోనే రాజన్న ఆలయ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించి, అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, రాజన్న ఆలయ మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు రాకేష్, కాంగ్రెస్ నాయకులు పుల్కం రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేను ప్రజాశాంతి పార్టీలోనే ఉన్నాను

## ఆ పార్టీ నుండే పోటీ చేస్తా : వరంగల్ ఎంపి అభ్యర్థి బాబుమోహన్


మీడియాతో మాట్లాడుతున్న బాబుమోహన్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** పార్టీ మారుతున్నట్లు వచ్చే వదంతులను ప్రజలు నమ్మవద్దని నేను ప్రజాశాంతి పార్టీలోనే ఉన్నానని ఆ పార్టీ నుండి ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర అద్యక్షులు, వరంగల్ ఎంపి అభ్యర్థి బాబుమోహన్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేను పార్టీలో చేరిన రోజు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏపాల్ నన్ను ఎంపి అభ్యర్థిగా ఎంపిక చేశారని, తెలంగాణ రాష్ట్ర ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులుగా కూడా నేను కొనసాగుతున్నానన్నారు. నేను పుట్టింది పెరిగింది నాబాల్యమంతా వరంగల్‌తోనే అనుబంధం ఉందన్నారు.పార్టీ మారుతున్నానని వదంతులు పుట్టించడం చీఫ్ పాలిటిక్స్ చేయొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. వరం గల్ ప్రజలకు సేవలు అందించేందుకు మీ ముందుకు వస్తు న్నానన్నారు. 25 సంవత్సరాలుగా పాలిటిక్స్‌లో ఉన్నాను ఎక్కడ అబద్ధం ఆడలేదన్నారు. బిజెపికి వెట్టి చాకిరి చేశారు. ఎంతో మంది సభలు నిర్వహించానన్నారు. ఫేర్ బాబు మోహన్ అనే పేరుందన్నారు. పేద విద్యార్థులకు ఉచిత హాస్టళ్లు, విద్యకేఏపాల్ అందిస్తున్నామన్నారు.

# కడియంకు గుణపాఠం చెప్పాలి

## ఆయన వెళ్లాక పార్టీలో జోష్ కనిపిస్తోంది: మాజీ మంత్రి హరీశ్‌రావు


సోమవారం వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:** పదవులను, కూతురికి టికెట్‌ను తీసుకొని పార్టీకి ద్రోహం చేసిన శ్రీహరికి గట్టిగా గుణపాఠం చెప్పాలనే కసి కార్యకర్తల్లో కనిపిస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ మారేదే లేదని చెప్పిన శ్రీహరి ఎందుకు మారాడో సమాధానం చెప్పాలన్నారు. కడియంకు నైతిక విలువలు ఉంటే బీఆర్ఎస్ ద్వారా వచ్చిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్నారు. దొంగల కందువ కప్పించుకునే స్థాయికి శ్రీహరి దిగజారుడు అవసరమా అన్నారు. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు పడిపోతున్నాయన్నారు. ఆ పార్టీలోకి శ్రీహరి పోయిండని కష్టపడే కార్యకర్తలకు తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. ద్రోహం చేసిన వాళ్లను మళ్లీ చేర్చుకునే ప్రసక్తే లేదన్నారు. వరంగల్ తొలి నుంచి ఉద్యమాల గడ్డ బీఆర్ఎస్‌కు అండగా ఉందన్నారు. కార్యకర్తల కాళ్లు కడిగి నెత్తిపై చల్లుకున్నా తక్కువే అన్నారు. వరంగల్ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ ఎంతో కృషి చేసిందన్నారు. ఐదు మెడికల్ కాలేజిలు, సూపర్‌స్పెషాలిటి ఆసుపత్రి, టెక్స్‌టైల్ పార్కు తెచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికార చిహ్నంలోని కాకతీయ తోరణాన్ని తీసేస్తామని రేవంత్ అంటున్నారని అదే జరిగితే వరంగల్ అగ్నిగుండమవుతుందన్నారు. కాంగ్రెస్ నామరూపాలు లేకుండా పోతుందన్నారు. కాకతీయ తోరణం వరంగల్ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. రెండు లక్షల రుణమాఫీ పింఛన్, రైతుబంధు పెంపు, వడ్లకు బోనస్, మహిళలకు 2500 కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామి కూడా అమలు కాలేదన్నారు. ఈ హామీలు అమలు అయిన వారు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని, కాని వాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలన్నారు. కార్యకర్తలు ధైర్యం కోల్పోవద్దు కష్టాలు మనకు కొత్తకాదు రేవంత్ నాయకులను కొనగలడే కాని ఆత్మగౌరవం ఉన్న ఉద్యమ నాయకులను కొనలేడన్నారు. నిరుద్యోగులకు రూ.4వేల భృతి ఇస్తామని వాళ్లను మోసం చేసింది కాంగ్రెస్ అన్నారు. ఆ హామినే ఇవ్వలేదని అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి బట్టివిక్రమార్క అబద్ధమాడిండన్నారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. వడ్లను రూ.2500 కొన్నాకనే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అడుగాలన్నారు. హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాన్ని ప్రజలకు వివరించి చెప్పాలని, అన్ని చోట్ల చర్యకు పెట్టాలన్నారు. ఎంపి ఎన్నికల్లో ఓటు అడిగేందుకు బిజెపి కూడా వస్తుందన్నారు.

# మంత్రి కొండా సురేఖ దంపతులతో కడియం భేటీ

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కూతురు కావ్య సోమవారం రాష్ట్ర అటవీ,పర్యాటక, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై వారు చర్చించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతున్నదనీ, దీంతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతోందని అభిప్రాయపడ్డారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచార వ్యూహాలపై నేతలు సుదీర్ఘంగా చర్చించారు. కాగా, తమ ఇంటికి వచ్చిన సందర్భంగా కడియం శ్రీహరి, కావ్యలను కొండా దంపతులు నూతన వస్త్రాలతో సత్కరించారు.

# టిక్కెట్ల కేటాయింపులో బిసిలను విస్మరిస్తున్న పార్టీలు

## 7న హైదరాబాద్‌లో విస్తృతస్థాయి సమావేశం : జాజుల


సమావేశంలో మాట్లాడుతున్న జాజుల

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాత వార్త:** గత అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లోనూ ప్రధాన రాజకీయ పార్టీలు బిసిలకు టిక్కెట్ల కేటా యింపులో అన్యాయం చేశా యని, అదేవిధంగా జనాభా దామాషా ప్రకారం టికెట్ ఇవ్వకుండా పూర్తిగా విస్మరిం చాయని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని బిసి భవన్‌లో జరిగిన బిసి సంఘాల సమావేశంలో శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ బిజెపి 17 పార్లమెంట్ స్థానాల్లో బిసిలకు 5, టిఆర్ఎస్ 6 టికెట్లు కేటాయిస్తే, కాంగ్రెస్ పార్టీ మాత్రం 13 మంది అభ్యర్థులను ప్రకటిస్తే అందులో బిసిలకు మూడు టికెట్లు కేటాయించడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన పేరుతో కులపాలన చేయవద్దని స్వేచ్ఛ, సమానత్వం ఆత్మగౌరవ నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సబ్బండ వర్గాల మద్దతు కూడగట్టుకోవాలన్నారు. ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిసిల రాజకీయ భవిష్య త్తుపై రాజకీయ కార్యచరణ కోసం ఈనెల 7న నగరంలో బిసిల రాజకీయ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. సమావేశంలో బిసి కులసంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్‌చారి, బిసి సం క్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారం పోయిందని కోపంతో కెసిఆర్ అబద్ధాలు చెబుతున్నారు!

## టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత వల్లే కరవు పరిస్థితులు మళ్ళీ వచ్చాయని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆరోపించడం సిగ్గుచేటని టిపిసిసి అధికార ప్రతినిధి బండిసుధాక్ గౌడ్ విమర్శించారు.
సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్‌కు పంటలు వాడిపోవడానికి ఎండిపోవ డానికి తేడా తెలియదని ఎద్దేవా చేశారు. జనగామాజిల్లాలో లక్షా 80వేల ఎకరాలలో వరిపంటసాగు చేయగా లక్ష ఎకరాల పంట వారం రోజులలో కోయబోతున్నారని ఆయన తెలిపారు. కెసిఆర్ పొలం బాట అని కొత్తనాటకంకు తెరలేపారని ఆయన ఆరోపించారు.
బిఆర్ఎస్ హాయంలో ఖమ్మంలో రైతుకు బేడిలు వేశారని ఆయన గుర్తుచేశారు. 200మంది రైతులు ఆత్మహత్యచేసుకున్నారని అబద్ధంను ఆయన ప్రచారంచేస్తున్నారని బండి ఆరోపించారు. గత ప్రభుత్వం ఎక్కడకూడా 24గంటలు కరెంటు ఉచితంగా ఇవ్వలేదని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో కాంగ్రెస్‌పాలన పట్ల ప్రజాదరణ పెరగడంతో ఓర్వలేక అవాస్తవాలను కెసిఆర్ ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణలోకరెంటు పోయి గుంటభూమి కూడా ఎండిపోలేదని ఆయన తెలిపారు.

# 70 మిలియన్ టన్నులతో 100 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించిన సింగరేణి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంకు నిర్దేశించిన 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని ఈ ఆర్థిక సంవత్సరంలో 100శాతం సాధించింది. తాజాగా ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 700,00,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించుకోగా, మార్చి ముగింపు వరకు 700,20,810 టన్ను లతో ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగ మించి వంద శాతం ఉత్పత్తిని సాధించింది. సింగరేణి వ్యా ప్తంగా ఉన్న 11 డివిజన్లలో ముగింపు మాసం మార్చిలో సింగరేణిలోనే అత్యధికంగా ఆర్జీ 1 నుంచి 4,01,300 టన్నులకు గాను 6,01,779 టన్నులతో 150శాతం బొగ్గు ఉత్పత్తి సాధించింది. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 డివిజన్లలో నాలుగు డివిజన్లు మినహా మిగతా అన్ని డివిజన్లలో వంద శాతానికిపైగా ఉత్పత్తి సాధించింది. డివిజన్ల వారిగా ఇల్లందులో 109.2శాతం, ఆర్జీ 3లో 107.5శాతం, కొత్తగూడెంలో 106.6శాతం, మణుగూర్‌లో 106.2శాతం, బెల్లంపల్లిలో 102.7శాతం, ఆర్జీ 1లో 102.6శాతం, ఆర్జీ 2లో 102.1శాతం, మందమర్రిలో 91శాతం, శ్రీరాంపూర్‌లో 88.9శాతం, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్‌లో 85శాతం, భూపాలపల్లి ఏరియాలో 72.6శాతం బొగ్గు ఉత్పత్తి జరిగింది. కాగా వంద శాతం ఉత్పత్తి సాధించడం పట్ల సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం ఉద్యోగులను, అధికారులను అభినందిస్తూ, ఇదేస్ఫూర్తితో కొనసాగాలని అన్నారు. సింగరేణిలో ఈ ఆర్థిక సంవత్సరం వంద శాతం ఉత్పత్తి సాధించడం పట్ల సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాంను హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో అధికారుల సంఘం కలిసి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు.


ఉద్యోగులు, అధికారులతో సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం

# నెట్‌వర్క్ హాస్పిటళ్ల సమస్యలు పరిష్కరించండి

## మంత్రి దామోదరకు అసోసియేషన్ ప్రతినిధుల విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్స్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు డా.వి.రాకేశ్, కార్యదర్శి డా.హరి ప్రకాశ్, డా.ఎం ప్రసాద్, డా.రమేశ్, డా.మధుతో కూడిన ప్రతినిధి బృందం సోమవారం మంత్రి దామోదరను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా నెట్వర్క్ హాస్పిటల్స్ ఎదుర్కొంటునున్న సమస్యలపై రూపొందించిన వినతిపత్రం మంత్రికి సమర్పించారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రుల సమస్యల పరిష్కారంపై మంత్రి దామోదర సానుకూలంగా స్పందించారనీ, సమస్యలన్నీ త్వరలోనే పరిష్కారం అవుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# నల్గొండలో ఓటమి నమ్మలేకపోతున్నా

## ఉద్యోగులకు 73 శాతం వేతనాలు పెంచిన బిఆర్ఎస్

### చేసిన అభివృద్ధిని ప్రచారం చేసుకోలేకపోయాం: కెటిఆర్

**ప్రభాతవార్త, సూర్యాపేట :** దశాబ్ద కాలంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశాం. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టి అమలు చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు దేశంలోని పలు రాష్ట్రాల్లో అమలు చేశారు. చేసిన అభివృద్ధిని గడిచిన శాసనసభ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసుకోలేకపోయాం. నిరుద్యోగుల మనస్సును దోచుకోవడంలో విఫలమయ్యామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. సోమవారం నల్గొండ పర్యటనలో భాగంగా ఎండిన వరిపైర్లను పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. శాసనసభ ఎన్నికల్లో నల్గొండలో బీఆర్ఎస్ ఓటమిని నమ్మలేక పోతున్నామని కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచార సభల్లో ప్రజల నుంచి వచ్చిన స్పందనను చూసి మెజార్టీ సీట్లు గెలుచుకుంటామని ఆశించామని, దురదృష్టవశాత్తు ఓటమి పాలయ్యామని అన్నారు. ఉద్యోగులకు 73 శాతం వేతనాలు పెంచింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు.

# రాజకీయాలతో బాగుపడిన డికె అరుణ కుటుంబం

## టిపిసిసి అధికార ప్రతినిధి కల్వల సుజాత


గాంధీభవన్‌లో సోమవారం మీడియాతో మాట్లాడుతున్న కల్వల సుజాత

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాత వార్త :** రాజకీయాలతో డికె అరుణ కుటుంబం మాత్రమే బాగుపడింది, పాలమూరు జిల్లాకు ఏమీ ఒరగలేదని టిపిసిసి అధికార ప్రతినిధి కల్వల సుజాత ఆరోపించారు. గాంధీభవన్‌లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ దొరసాని అన్నందుకు జడుసు కుంటున్న డికె గతంలో రేవంత్‌రెడ్డిని ఎలాంటి మాటలు మాట్లాడిందో పాలమూరు ప్రజలకు తెలుసని ఆమె అన్నారు. పాలమూరు కరవుకు కారణం నీవే అని ఆమె ఆరోపించారు. జాతీయనాయకురాలుగా మంచి పరిచయాలు ఉన్న నీవు మహబూబ్‌నగర్‌కు ఏం అభివృద్ధి పనులు తీసుకొచ్చావని నిలదీశారు. పాలమూరు రంగారెడికి జాతీయ హోదా ఎందుకు ఇప్పించలేదని ఆమెను సుజాతప్రశ్నించారు. నీ ఓటమి ఖాయం అని ఆమె అన్నారు.

# మూలనపడ్డ వజ్ర ఏసి బస్సులు

### నాలుగైదు లక్షలే తిరిగినా తుక్కు జాబితాలోకి

### అమ్మేసేందుకు నిర్ణయించిన టీఎస్ఆర్టీసీ

### వేసవి కాలంలో నడిపితే సంస్థకు ఆదాయం




**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** తెలంగాణ రాజధాని హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని ముఖ్యమైన పట్టణాలకు ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చేందుకు టీఎస్ఆర్టీసీ ప్రవేశపెట్టిన వజ్ర ఏసీ బస్సులు మూలనపడ్డాయి. ఏడేళ్ల క్రితం సంస్థ ప్రవేశపెట్టిన ఈ బస్సులు వర్కింగ్ కండీషన్‌లో ఉన్నప్పటికీ సంస్థ యాజమాన్యం నిరుపయోగంగా ఎందుకు ఉంచిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హైదరాబాద్ నుంచి వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ వంటి నగరాలకు దాదాపు వంద వజ్ర ఏసీ బస్సులను ఏడేళ్ల క్రితం టీఎస్ఆర్టీసీ ప్రవేశపెట్టింది. అయితే, రోడ్డెక్కిన నాలుగైదేళ్లకే వీటిని తుక్కు జాబితాలోకి పంపించింది. ఇతర బస్సుల్ని 12 నుంచి 13 లక్షల కి.మీ.ల వరకు నడిపిస్తున్న సంస్థ వీటిని మాత్రం కేవలం 4లక్షల కి.మీ.లు తిరిగిన వెంటనే మూలన పడేసింది. టీఎస్ఆర్టీసీ రాష్ట్ర ప్రధాన కార్యాలయమైన బస్‌భవన్ పక్కనే పెద్ద సంఖ్యలో వజ్ర ఏసీ బస్సులను పార్క్ చేసి పెట్టారు. చిన్నపాటి మరమ్మతులు చేస్తే మరోనాలుగైదు లక్షల కి.మీ.ల వరకు నడిచే స్థితిలో ఉన్నాయి. 18 సీట్ల వరకు ఉండే ఈ బస్సులను మరమ్మతులు చేసినా పెద్దగా ఆదాయం రాదని సంస్థ ఈ బస్సులను అలాగే వదిలేసినట్లు తెలిసింది. ఈ చిన్న బస్సులను నడపడం వల్ల ఎక్కువ నష్టాలు వస్తున్నాయనీ, ఈ కారణంగానే వీటిని మూలన పడేసినట్లు ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. నాలుగైదేళ్లే నడచిన బస్సులను తుక్కు కింద అమ్మేసేందుకు టీఎస్ ఆర్టీసీ నిర్ణయించినట్లు సమాచారం. ముఖ్యంగా వేసవి కాలంలో ఈ ఏసీ బస్సులను ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసేందుకు వినియోగిస్తే సంస్థకు ఆదాయం వస్తుందని ఆ మేరకు చర్యలు తీసుకుంటే సంస్థకు ఆదాయం కూడా సమకూరుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 12లక్షల వరకు తిరిగిన ఇతర బస్సులకు సైతం మరమ్మతులు నిర్వహించి నడిపిస్తున్న టీఎస్ఆర్టీసీ కేవలం 4లక్షలు కి.మీ.లు తిరిగిన బస్సులను విక్రయించేందుకు నిర్ణయించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే, పాత బస్సులను మాత్రమే తుక్కు కింద అమ్మేందుకు నిర్ణయించామని ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, కేవలం టికెట్ చార్జీల పైనే కాకుండా ఇతర ఆదాయ మార్గాలపై దృష్టి సారిస్తున్న టీఎస్ఆర్టీసీ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాలు, పట్టణాల్లో ఉన్న విలువైన ఖాళీ స్థలాలను సద్వినియోగం చేసుకోవడం లేదు. గతంలో ఆర్టీసీకి చెందిన విలువైన ఖాళీ స్థలాలను ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలకు వ్యాపార కార్యకలాపాలు నిర్వహించేందుకు లీజు ప్రాతిపదికన ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఆ ప్రతిపాదన ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ఖాళీగా ఉన్న విలువైన భూములను ఆదాయ వనరులుగా మార్చుకోవడానికి పుష్కలమైన అవకాశాలున్నాయి. కానీ, సంస్థ యాజమాన్యం అందుకు భిన్నంగా తుక్కు కింద అమ్మే బస్సుల పార్కింగ్ కోసం వినియోగిస్తోంది. హైదరాబాద్ నడిబొడ్డున టీఎస్ఆర్టీసీ ప్రధాన కార్యాలయం బస్‌భవన్ పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో గత రెండేళ్లుగా దాదాపు 350 డొక్కు బస్సులు పడి ఉన్నాయి. వీటిని బాగు చేయకుండా, విక్రయించకుండా నిరుపయోగంగా వదిలేయడంతో తుప్పుపట్టి పోతున్నాయి. పైగా విలువైన స్థలాన్ని వీటి పార్కింగ్ కోసం వినియోగిస్తున్నారు. ఉప్పల్ వర్క్‌షాప్, జవహర్‌నగర్ ప్రతిపాదిత డిపో స్థలం, హకీంపేట ఆర్టీసీ కళాశాల ప్రాంగణాల్లోనూ ఇలానే పార్కింగ్ చేశారు. ఈ నాలుగు చోట్ల కలిపి దాదాపు వెయ్యి బస్సులను పార్క్‌చేసినట్లు తెలిసింది. ఈ విలువైన స్థలాలన్నీ ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉండటం గమనార్హం.

# అధిక ఉష్ణోగ్రతలపై ప్రజలను అప్రమత్తం చేయండి

### వడదెబ్బ, డీ-హైడ్రేషన్ వ్యాధులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి



సోమవారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తున్న సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్,న ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** ప్రస్తుత ఏప్రిల్, మే నెలలో అధిక ఉష్ణోగ్రతతో కూడిన ఎండలు ఉన్నందున వడదెబ్బ, డీ - హైడ్రేషన్ తదితర వ్యాధులకు గురికాకుండా ప్రజలను చైతన్యవంతులను చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరా, అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ధాన్యం కొనుగోలు అంశాలపై జిల్లా కలెక్టర్‌తో సోమవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ప్రభుత్వ ముఖ్యకార్యదర్శులు బుర్రా వెంకటేశం, దానకిషోర్, క్రిష్టినా చోంగ్తూ, సందీప్‌కుమార్ సుల్తానియా, పౌరసరఫరాల కమిషనర్ డిఎస్ చౌహాన్, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్, సిడిఎంఎ దివ్య, విద్యాశాఖ కమిషనర్ దేవసేన, కుటుంబ ఆరోగ్య కమిషనర్ కర్ణన్, జలమండలి ఎండి సుదర్శన్‌రెడ్డి, సమాచార, పౌర సంబంధాలశాఖ కమిషనర్ హనుమంతరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఈ రెండు మాసాల్లో రాష్ట్రంలో ప్రధానంగా ఉత్తర తెలంగాణ ఉమ్మడి జిల్లాలైనా ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలలో 45 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరుకుని తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశముందని తెలిపారు. ఈ సందర్భంగా వేవవిలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్తలపై ప్రజలను పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు. ఇప్పటికే అన్ని జిల్లాలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐవి ఫ్లూయిడ్లు, ఇతర మందులను పెద్ద మొత్తంలో పంపిణీ చేశామని, వాటి అన్నింటిని సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో అందుబాటులో ఉంచామని శాంతికుమారి వెల్లడించారు. అదేవిధంగా ఓఆర్ఎస్, ప్యాకెట్లను కూడా ప్రతి ఆశా కార్యకర్తల నుంచి అందుబాటులో ఉన్నాయని, ఉపాధి హామి పనుల కేంద్రాల వద్ద కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు. ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల మధ్య పిల్లలు, వృద్ధులు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏ ఒక్కరు ఎండదెబ్బ బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలను చేపట్టాలని కలెక్టర్‌లను స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో మంచినీటి సరఫరాను మరింత సమర్ధవంతంగా చేసేందుకు ప్రతీ మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు సిఎస్ తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి పాలేరు జలశయానికి తాగునీటి అవసరాలను ఉదయం కృష్ణా జలాలను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ జలాలు పాలేరు ప్రాజెక్టుకు చేరుకునేలా సూర్యాపేట, ఖమ్మం జిల్లాల కలెక్టర్లు తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు.

రాష్ట్రంలో యాసంగి ధాన్యం కొనుగోలుకు 7149 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని,మరో నాలుగైదురోజుల్లో ఈ కేంద్రాలన్ని ప్రారంభమవుతున్నాయన్నారు. ఇప్పటికే ప్రారంభమైన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయ న్నారు. రాష్ట్రంలో మనవూరు మనబడి కింద అన్ని ప్రభుత్వపాఠశాలల్లో చేపడతున్న పనుల న్నింటిని సంబంధింత ఏజెన్సీల ద్వారా వెంటనే ప్రారంభించి వాటి పురోగతిని పర్యవేక్షించాలని కలెక్టర్లను ఆదేశించారు.

# ముంబయి ఇండియన్స్‌పై రాజస్థాన్ రాయల్స్ గెలుపు

### ఒకరిది హ్యాట్రిక్ గెలుపు..మరొకరిది హ్యాట్రిక్ ఓటమి, ఆరు వికెట్ల తేడాతో ముంబయి ఓటమి




**వాంఖడే(ముంబయి), ఏప్రిల్ 1:** ఐపిఎల్ 2024 సీజన్‌లోభాగంగా 14వ మ్యాచ్ రెండు టీమ్‌లకు హ్యాట్రిక్‌గా నిలిచింది. ఆరువికెట్ల తేడాతో 27 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించిన రాజస్థాన్ రాయల్స్‌కు ఇది హ్యాట్రిక్ విజయం కాగా ఐపిఎల్‌సీజన్‌ప్రారంభంనుంచి ఇప్పటివరకూ బోణీచేయలేని ముంబయి ఇండియన్స్‌కు ఇది హ్యాట్రిక్ ఓటమిగా నిలిచిందనడంలో ఎలాంటి సందేహంలేదు. వాంఖడే స్టేడియంలోజరిగిన రాజస్థాన్‌రాయల్స్ వర్సెస్ ముంబయి ఇండియన్స్ మ్యాచ్‌లో రాజస్థాన్ జట్టు రాయల్‌గా విక్టరీ నమోదు చేసింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన ముంబయి ఇండియన్స్ 20 ఓవర్లలో 125 పరుగులుచేయగా తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన రాజస్థాన్ రాయల్స్ నాలుగు వికెట్లు నష్టపోయి 127 పరుగులుచేసింది. దీనితో ఆరు వికెట్ల తేడాతో సులువుగా విజయం చేజిక్కించుకుంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబయి ఇండియన్స్ అతికష్టంపై 20 ఓవర్లలో 125 పరుగులుసాధించింది. సొంతగడ్డపై ఈస్థాయిలో బ్యాటింగ్ వైఫల్యం ముంబయి అభిమానులను తీవ్రనిరాశకు గురిచేసింది. ఆదిలోనే ముంబయి తడబాటుకు గురయింది. రాజస్థాన్ రాయల్స్ పేసర్‌ట్రెంట్ బౌల్ట్ విజృంభించడంతోముంబయి 20 పరుగులకే నాలుగు వికెట్లు నష్టపోయింది. రోహిత్‌శర్మ, నమన్‌ధీమర్, డివాల్డ్‌బ్రెవిస్‌లు బౌల్ట్‌ధాటికి ఒక్కపరుగు కూడాచేయకుండానే పెవిలియన్ బాట పట్టారు. ఓపెనర్ ఇషాన్‌కిషన్ 16 పరుగులచేసి నాంద్రే బర్గర్‌బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. ఈదశలో తిలక్‌వర్మ 32, కెప్టెన్ హార్ధిక్ పాండ్యా 34 కాసేపు వికెట్ల పతనం అడునడకున్నారు. భారీషాట్లతో స్కోరువేగాన్ని పెంచే ప్రయత్నం చేసారు. వీరిద్దరిని యుజ్వేంద్రచాహల్ ఔట్‌చేయ దంతో ముంబయి కథ మళ్లీ మొదటికి వచ్చింది. టిమ్‌డేవిడ్ 17 పరుగులు చేయడంతో ముంబయి స్కోరు కనీసం 100 పరుగులైనా దాటగలిగింది. రాయల్స్ బౌలర్లలో బౌల్ట్3, చాహల్3, బర్గర్‌రెండు ఆవేశ్‌ఖాన్ ఒకవికెట్ చొప్పున తీసారు. మ్యాచ్‌లో రాజస్థాన్ ఫీల్డింగ్ బ్యాటింగ్‌లోను, నబౌలింగ్‌లో కూడా తన పనితీరును, సత్తాను చూపించింది. రోవ్‌మన్ పావెల్, హెట్మెయిర్ పట్టిన క్యాచ్‌లు వావ్ అనిపించాయి. ట్రెంట్ బౌల్ట్ విజృంభణతో ముగ్గురు డకౌట్ అయ్యారు. ఐపిఎల్‌చరిత్రలో వరుసగా ఇది ఆరోసారి అని నిపుణులు చెపుతున్నారు. కాగారాజస్థాన్ రాయల్స్ యంగ్ బ్యాటర్ రియాన్‌పరాగ్‌జోరు సాగిస్తున్నాడు. తొలిమ్యాచ్‌నుంచే రాణిస్తూ జట్టు విజయంలో కీలకంగా ఉన్నాడు. మూడో మ్యాచ్‌లోను జోరు కొనసాగించి రాజస్థాన్‌కు హ్యాట్రిక్ విజయాలు అందించాడు. ముంబయితో జరిగిన మ్యాచ్‌లో 39 బంతుల్లో 54పరుగులుచేసి జట్టుకు విజయం అందించాడు. పరాగ్‌రాణించడంతోనే ముంబయి నిర్దేశించిన 126 పరుగుల లక్ష్యాన్ని రాజస్థాన్ 15.3 ఓవర్లలోనే ఛేదించింది. జట్టులో రాయల్స్ బ్యాటర్ ఓపెనర్ యశస్విజైస్వాల్ పదిపరుగులకే ఔట్ అయ్యాడు. జోస్‌బట్లర్ 13, సంజూ శాంసన్12 సైతం త్వరగా ఔట్ అయ్యారు. ఈ దశలోనే రియాన్‌పరాగ్ 54పరుగులతో నాటౌట్‌గా

# జనసేనలోకి మండలి బుద్ధప్రసాద్, అవనిగడ్డనుంచే పోటీ

**విజయవాడ,ఏప్రిల్1,ప్రభాతవార్త:** సీనియర్ రాజకీయవేత్త, టిడిపి మాజీ శాసనసభ్యుడు మండలి బుద్ధ ప్రసాద్ ఆపార్టీకి రాజీనామా చేసారు. పవన్ కల్యాణ్ సమక్షంలో ఆయన జనసేన పార్టీలో చేరినట్లు సమాచారం. అవనిగడ్డ అసెంబ్లీ సిగ్మెంట్‌నుంచి ఆపార్టీ అభ్యర్థిగా పోటీ చేయ నున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమ క్షంలో ఆయన ఆ పార్టీకండువా కప్పుకోన్న తరువాత మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తన్ను తప్పకుండా గెలిపిస్తారని నమ్ముతున్నానన్నారు. మీ సహకా రంతో ఎమ్మెల్యే గెలిస్తే మీకోసం పనిచేస్తానన్నారు. ఇవి ప్రజల భవిష్యత్తు నిర్ణయించే ఎన్నికలు, ప్రజలు ఆలోచన చేసి ఓటు వేయాలని పిలుపుని చ్చారు. అవనిగడ్డ అధ్వాన్నంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు. బుద్ధ ప్రసాద్ తన జనసేనలో చేరుతున్న విషయాన్ని స్పష్టం చేయలేదు, ఈ ఎన్నికల్లో టిడిపిలో అవనిగడ్డ టికెట్ బుద్ధప్రసాద్‌కు దక్క కలేదు, పొత్తులో భాగంగా ఈ సీటు జనసేనకు దక్కింది. ఈ సీటు టిడిపికే కేటాయించాలని మండలి బుద్ధప్రసాద్ అనుచరులు అధిష్టానంపై వత్తిడితీసుకునివచ్చారు. ప్రయోజనం లేకపోవడంతో ఆయన జనసేనలో చేరాలని నిర్ణయించుకున్నారు. జనసేనకూడా అసెంబ్లీ అభ్యర్దిని ప్రకటించలేదు. అభ్యర్థిప్రకటనపై మల్లగుల్లాలు పడుతున్న జనసేన ఇక తమ అభ్యర్థిగా మండలి బుద్ధప్రసాద్‌ను ప్రకటించనున్నది. వాస్తవానికి మండలి పిఠాపురంలో పవన్‌స మక్షంలో జనసేనలో చేరనున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఆ పార్టీలో చేరారు. అవనిగడ్డ నుంచి టిడిపి అభ్యర్థిగా గతంలో గెలిచిన బుద్ధప్రసాద్ 2014-19మధ్య శాసనసభ ఉపసభా పతిగా చేసారు.

# వానాకాలం నాటికి పంట రుణాల మాఫీ

### మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు

### వ్యవసాయ అప్పులు మొత్తం రూ.35 వేల కోట్లు


### ఒకే దఫా రూ.2 లక్షల లోపు రుణాల మాఫీ

### ప్రభుత్వంపై మాఫీ భారం రూ.25 వేల కోట్లు!

### ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా బ్యాంకుల వద్ద అప్పులు

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** రైతుల తీసుకున్న వ్యవసాయ రుణాల మాఫీపై తెలంగాణ సర్కార్ దృష్టిసారించింది. లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన తదుపరి రుణాల మాఫీని కేటగిరీల వారీగా అమలు చేయనుంది. దీనికి సంబంధించి ప్రస్తుతం మార్గదర్శకాల రూపకల్పనపై రాష్ట్ర సర్కార్ కసరత్తు చేస్తోంది. ఏక కాలంలో 2 లక్షల రూపాయల వరకూ ఉన్న ఉన్న రుణాలను మాఫీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. వానాకాలం సాగు నాటికి రుణ మాఫీ ప్రక్రియను దశల వారీగా అమలు చేయనుంది. ఈ రుణాల మాఫీ నిమిత్తం ఇప్పటికే రిజర్వ్ బ్యాంకు, అప్పులు ఇచ్చే బ్యాంకులతో సంప్రదింపులు జరిపినట్లు తెలియవచ్చింది. నప్రధానంగా రుణ మాఫీ నిమిత్తం బ్యాంకుల వద్ద తీసుకునే అప్పులు ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్‌బిఎం) పరిధిలో రాకుండా ఉండేందుకు రిజర్వ్ బ్యాంకుతో సంప్రదింపులు చేస్తోంది. ఇందుకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి దాని ద్వారా బ్యాంకుల వద్ద అప్పులు తీసుకుని వాటితో రైతుల పంటల రుణాల మాఫీ చేసే దిశగా ప్రతిపాదించినట్లు సమాచారం. కార్పొరేషన్ తీసుకునే రుణాల నిమిత్తం బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వమే హామీగా ఉండనుంది. ఈ విధంగా బ్యాంకుల వద్ద తీసుకునే అప్పుల ప్రభావం ప్రభుత్వ రాష్ట్ర వార్షిక బడ్జెట్‌పై పడకుండా ఉండేందుకు రిజర్వ్ బ్యాంక్ వద్ద ప్రయత్నాలు చేస్తున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. ఇదే సమయంలో కార్పొరేషన్ ద్వారా బ్యాంకుల్లో తీసుకొచ్చిన రుణాలను వాయిదాల పద్ధతిలో తిరిగి చెల్లించనుంది. ఈవిధంగా తెచ్చిన మొత్తం అప్పులను ఒకే సారి కాకుండా దఫ దఫాలుగా బ్యాంకులకు ప్రత్యేక కార్పొరేషన్ తిరిగి జమ చేయనుంది. ఈ విధంగా రైతులకు మాఫీ చేయాల్సిన వ్యవసాయ రుణాలు 25 వేల కోట్ల రూపాయలు అయితే దీన్ని 50 నెలల పాటు నెలకు 500 కోట్ల రూపాయల వడ్డీతో కలిపి దాదాపు 575 కోట్ల రూపాయల వరకూ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించేందుకు బ్యాంకర్లతో సంప్రదింపులు జరుపుతోంది. కాగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 39 లక్షల మంది రైతులు వాణిజ్య, సహకార బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు తీసుకున్నట్లు వ్యవసాయ శాఖ అంచనా. రాష్ట్రం మొత్తం మీద వివిధ బ్యాంకుల్లో రైతులు తీసుకున్న పంట రుణాలు దాదాపు 35 వేల కోట్ల రూపాయల నుండి 38 వేల కోట్ల రూపాయలుగా ఉంటుందని బ్యాంకర్లు నుండి వ్యవసాయ శాఖ అధికారులు సేకరించిన సమాచారం మేరకు వెల్లడవుతోంది. ఈ మొత్తం అప్పుల్లో సుమారు 23 నుండి 25 వేల కోట్ల రూపాయల వరకూ పూర్తిగా రైతులకు రుణ మాఫీ చేయాల్సి వస్తుందని అధికారులు లెక్కలు కడుతున్నారు. ఈ మొత్తాన్ని ఏక కాలంలో మాఫీ చేయాలని నిర్ణయించింది. దీంతో అసలుతో పాటు, వడ్డీ కూడా కలిపి మొత్తంగా రెండు లక్షల రూపాయల వరకూ రైతులకు ఉన్న వ్యవసాయ రుణాల నుండి ఒకే సారి విముక్తి కలుగనుందని ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

# నేతాజీపై పిల్ దాఖలు చేసిన లాయర్‌కు మందలింపు



**న్యూఢిల్లీ, ఏప్రిల్1:** నేతాజీ సుభాష్‌చంద్రబోస్ మృతిపై ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన పిటిషనర్‌ను సుప్రీంకోర్టు సోమవారం తీవ్రంగా మందలించింది. ప్రాణాలతో లేని నేతలపై నిర్లక్ష్యంగా బాధ్యతా రాహిత్యంగా పిటిషన్‌లో ఆరోపణలు చేసారని సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషనర్ మహాత్మాగాంధీని కూడా వదిలిపెట్టలేదన్న ధర్మాసనం పిటిషనర్ ఉద్దేశాలను పరిశీలించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. అయితే ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ కటక్‌జిల్లా కార్యదర్శిగా ఉన్నానని పిటిషనర్ పినాక్‌పాణి మొహంతిని ప్రజాప్రయోజనాలు ప్రజల మానవ హక్కుల కోసం ఏం చేసారని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కెవివిశ్వనాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. మీ వెనక ఎవరున్నారు? ప్రజాప్రయోజనాల కోసం మీరు ఏం చేసారు. ప్రజల మానవ హక్కులకోసం మీరు ఏమిచేసారు అంటూ ప్రశ్నించిన కోర్టు విశ్వాసాన్ని నిరూపించుకోవాలని చెప్పింది. సమాజంకోసం, ముఖ్యంగా మానవహక్కుల రంగంలో ఇప్పటివరకూ చేపట్టిన కార్యక్రమాలను పేర్కొంటూ అఫిడవిట్ దాఖలుచేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. కేసు విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# మనీలాండరింగ్ కేసులో మాజీ మంత్రి

### ఇడికి సుప్రీం కీలక ఆదేశాలు



**చెన్నై, ఏప్రిల్ 1:** మనీలాండరింగ్ కేసులో గత యేడాది అరెస్టు అయిన తమిళనాడు మాజీ మంత్రి వి.సెంథిల్ బాలాజీ పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నుంచి స్పం దన కోరింది. సెంథిల్ బెయిల్ పిటిషన్‌పై ఏప్రిల్ 29లోగా సమా ధానం ఇవ్వాలని జస్టిస్ అభయ్ ఎస్ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయా న్‌లతో కూడిన ధర్మాసనం ఇడిని ఆదేశించింది. అంతకుముందు సెంథిల్ బెయిల్ పిటిషన్‌పై మద్రాస్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఫిబ్రవరి 28న సెంథిల్ బెయిల్ పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. ఆ సమయంలో మనీలాండరింగ్ వంటి అసాధారణ కేసుల్లో బెయిల్ ఇవ్వడం తప్పుడు సంకేతాలు పంపుతుందని, అది ప్రజాప్రయోజనాలకు విరుద్ధమని పేర్కొంది. అంతేకాదు, పిటిషనర్ ఎనిమిది నెలలకు పైగా జైలు శిక్ష అనుభవించారని, అందువల్ల ఈ కేసును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ప్రత్యేక కోర్టును ఆదేశించడం సముచితంగా ఉంటుందని పేర్కొంది. దీని ప్రకారం ఈ ఉత్తర్వుల కాపీ అందిన తేదీ నుంచి మూడు నెలల్లో కేసును పరిష్కరించాలని చెన్నై ప్రిన్సిపల్ స్పెషల్ కోర్టును కోరాలని ఆదేశించింది. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా రోజువారీగా విచారణ జరపాలని చెన్నై హైకోర్టు ఆదేశించింది. గత అన్నా డిఎంకె ప్రభుత్వ హయాంలో రవాణా శాఖ మంత్రిగా ఉన్న సెంథిల్ బాలాజీ నిరుద్యోగుల నుంచి భారీ ఎత్తున వసూళ్లకు పాల్పడారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఇడి అధికారులు సెంథిల్ బాలాజీని గత ఏడాది జూన్ 14న అరెస్ట్ చేశారు. ప్రస్తుతం జైలు శిక్షను అనుభవిస్తున్న ఆయన పలుమార్లు బెయిల్ కోసం అప్లయి చేశారు. తాజాగా సెంథిల్ బెయిల్‌పై సుప్రీంకోర్టు ఇడికి కీలక ఆదేశాలు జారీ చేసింది.



సోమవారం పెద్దపల్లిలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

# ఎంపి సీట్ల కోసం కేసిఆర్ మొసలి కన్నీరు

### 200 యూనిట్ల లోపు వాడుకున్న ప్రతి పేదవాడికి ఉచిత విద్యుత్

### ఆరు గ్యారెంటీల హామీలు అమలు చేస్తాం: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** అధికారంలో ఉన్న పది సంవత్సరాలు ఏనాడూ రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, అలాంటిది ఇప్పుడు రైతుల పేరిట ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయని, ఇది సరైంది కాదని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాజీ సిఎం కెసిఆర్‌పై మండిపడ్డారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్‌కె గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రకృతి వైపరిత్యం వల్ల రాష్ట్రంలో కొంత పంట నష్టం జరిగితే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బిఆర్ఎస్ పార్టీ రాజకీయం చేయడం సిగ్గు చేటని అన్నారు. టేలాండ్ ప్రాంత రైతులు పంట నష్టపోకుండా ఉండేందుకు డి 83, 86 కాల్వల ద్వారా రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నా మన్నారు. రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ఉండేందుకు గత ప్రభుత్వం ఫిబ్రవరి, మార్చి మాసాల్లో వినియోగించిన కరెంట్ కంటే ఎనిమిది శాతం అధికంగా కరెంట్ కొనుగోలు చేసి మరీ సరఫరా చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి జీరో బిల్లు అందిస్తామని అన్నారు. సాంకేతిక సమస్యలతో జీరో బిల్లు రాకుంటే సంబంధిత ఎంపిడిఓ కార్యాలయంతోపాటు మున్సిపల్ కార్యాలయంలో సవరణ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మీడియా సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, మినుపాక ప్రకాష్ రావు, నూగిళ్ల మల్ల య్య, లంక సదయ్య, ఊట్ల వరప్రసాద్, అంతటి అన్నయ్య గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, భూషణవేణి రమేష్ గౌడ్, మస్రత్, జగదీష్, ఈర్ల స్వరూప నాయకులు పాల్గొన్నారు.

# జీఎస్టీ వసూళ్లు 1.78లక్షల కోట్లు




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** జిఎస్టీ అమలుకు వచ్చిన తర్వాత రెండోసారి భారీ ఎత్తున పరోక్షపన్ను వసూళ్లు నమోదయ్యాయి. వార్షిక పద్ధతిలోచూస్తే జీఎస్టీ మార్చినెల వసూళ్లు 1.78 లక్షలకోట్లుగా ఉన్నాయి. 11.5శాతం గత ఏడాది ఇదేనెలకంటే వృద్ధిని సాధించినట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటించింది. దేశీయ లావాదేవీలనుంచే ఎక్కువ పన్ను వసూలయిందని గత ఏడాది ఏప్రిల్ నెలలోకూడా 1.87 లక్షలకోట్లువసూలయిందని, తిరిగి రెండోసారి తాజాగా మార్చినెలలో నమోదుచేసినట్లు ఆర్థికశాఖ విశ్లేషించింది. స్థూల జీఎస్టీ వసూళ్లు 2024 ఆర్థిక సంవత్సరానికిగాను 2014 లక్షలకోట్లుగా ఉన్నాయి. 2023 ఆర్థిక సంవత్సరం కంటే 11.7శాతం పెరిగాయి. ఆర్థిక శాఖ వివరాలప్రకారం సగటు నెలవారీ వసూళ్లు 2024 ఆర్థిక సంవత్సరంలో 1.68 లక్షలకోట్లుగా ఉన్నాయి. అదే గత ఏడాది సగటు వసూళ్లు 1.5 లక్షలకోట్లకంటే అధికంగా వచ్చాయి. జీఎస్టీ రెవెన్యూ రీఫండ్‌లు మార్చి నాటికి ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో 18.01 లక్షలకోట్లుగా ఉన్నాయని, గత ఆర్థిక సంవత్సరంకంటే 13.4 శాతం ఎక్కువ ఉన్నట్లు ఆర్థికశాఖప్రకటించింది. ఇక మార్చినెలవరకూ పరిశీలిస్తే సిజీఎస్టీ 34,532 కోట్లుగా ఉంది. రాష్ట్ర జీఎస్టీ ఎస్టీఎస్టీ వరకూ చూస్తే 43,746 కోట్లు వసూలయిందని తేలింది. ఇక ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ పరంగాచూస్తే 87,947 కోట్లుగా ఉంది. ఈ మొత్తంలో 40,322 కోట్లు దిగుమతిచేసుకున్న వస్తువులపైనే వసూలుచేసినట్లు తేలింది. ఇక ఫిబ్రవరిలో జిఎస్టీ వసూళ్లు 12.5శాతం పెరిగాయి. జనవరినెలకంటే ఎక్కువగా అంటే మొత్తం 1.68 లక్షలకోట్లు వసూలయ్యాయి. అంతకుముందు జనవరినెలలో 1.72 లక్షలకోట్లుగా ఉన్నాయి. గత ఏడాది జనవరినెల వసూళ్లు 1.56 లక్షల కోట్లతోపోలిస్తే 10.4శాతం పెరిగి 1.72 లక్షల కోట్లుగా ఉన్నట్లు ఆర్థికశాఖ వెల్లడించింది.

## భార్యాపిల్లలను హతమార్చి ..మూడు రాత్రులు శవాలతోనే గడిపి!

**పాట్నా, ఏప్రిల్1:** భార్యపై అనుమానంతో ఓ వ్యక్తి ఆమెను హత్యచేశాడు. ఈ హత్యకు ప్లిలలు సాక్ష్యం చెబుతారనే అనుమానంతో వాళ్లను కూడా హతమార్చారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నో జిల్లాలోని బిజ్నోర్ ఏరియాలో గల శరవణ్ ఏరియాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఇంటి యజమాని ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదుచేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రామ్‌లగన్ అనే 32 ఏళ్ల వ్యక్తి భార్య జ్యోతి 30, పిల్లలు పాయల్ (6),ఆనంద్(3)తో కలసి శరవణ్ నగర్ ఏరియాలోని ఓ అద్దె ఇంటోలన నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో భార్య తరచూ ఫోన్‌లో మాట్లాడుతుండడంపై రామ్ లగన్‌లో అనుమానం మొదలైంది. ఈ క్రమం లోనే మార్చి 28న రాత్రి ఇద్దరూ గొడవ పడి ఆమె మెడలో ఉన్న స్కార్ఫ్‌తో ఉరి బిగించి చంపాడు. తల్లిని తాను చంపినట్లు సాక్ష్యం చెబుతారనే భయంతో ఇద్దరు పిల్లలనుకూడా హత్య చేశాడు.

# కన్నారావు బెయిల్ పిటిషన్ తిరస్కరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్1:** బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నకుమారుడు కన్నారావుకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఆదిభట్ల పోలీస్ స్టేషనలో నమోదైన భూకబ్జా, ఆయుధాల వినియోగం కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం కన్నారావు వేసిన పిటీషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. తీవ్రమైన ఆరోపణలు ఉన్నందును బెయిల్ ఇవ్వలేమని ఉన్నత న్యాయస్థానం తెలిపింది. కేసు కొట్టివేయాలని కోరుతూ కన్నారావు వేసిన క్వాష్ పిటీషన్‌ను గతంలోనే హైకోర్టు కొట్టివేసింది.

# 'టిల్లు స్క్వేర్' నాకు ఎంతగానో నచ్చింది: మెగాస్టార్ ....

పద్మవిభూషణ్, మెగాస్టార్ చిరంజీవి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమనే చెప్పాలి.. సినీ పరిశ్రమలోఅడుగుపెట్టి ఎన్నో అద్భుత విజయాలను అందుకున్నారాయన.. దేశంలోని అగ్రనట్టుల్లో ఒకరిగా నిలిచారు.. అలాంటి మెగాస్టార్ అభినందనలను టిల్లుస్క్వేర్ మూవీ దక్కించుకుంది.. 2022లో విడుదలైన డీజే టిల్లు చిత్రానికి సీక్వెల్‌గా ఇపుడు టిల్లు స్క్వేర్ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వరన్ జోడీగానటించారు.. మల్లిక్‌రామ్ దర్శకత్వం వహించారు.. మార్చి 29న ఈచిత్రం విడుదలై బ్లాక్ బస్టర్ విజయం



అందుకుంది.. థియేటర్లలోనవ్వులు పూయించింది. బాక్సాఫీసువద్ద మంచి వసూళ్ల రాబట్టుకుంది. ఇపుడు ప్రపంచవ్యాప్తంగా రూ.68కోట్లకు పైగా గ్రాస్ రాబట్టుకుని రూ.100 కోట్ల మార్క్ దిశగా దూసుకుపోతోంది.. ఈ క్రమంలో తాజాగా ఈచిత్రాన్ని మెగాస్టార్ చిరంజీవి వీక్షించారు. యూనిట్‌ను తన నివాసానికి ఆహ్వానించి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. యువ ప్రతిభను ప్రోత్సహించటంలో ఆయన ముందుంటారనే విషయం మరోసారి వెల్లడైంది.. ఈసందర్బంగా మెగాస్టార్ మాట్లాడుతూ, డీజే టిల్లు నాకు బాగా నచ్చిందని అన్నారు. సినిమాచూసి ముచ్చటేసి సిద్ధును ఇంటికి పిలిపించుకుని అభినందించానని అన్నారు. సిద్ధుని ఇంట్లో అందరూ ఇష్టపడతారని చెప్పారు. ఇపుడు టిల్లు స్క్వేర్‌లో మళ్లీ మనముందుకొచ్చాడన్నారు.. తాజాగా ఈసినిమాను చూశానని, అద్భుతం అని ప్రశంసించారు..ఎంతో ఎంజాయ్ చేశానన్నారు. సినిమా కోసం ఎంతోకష్టపడ్డామని సిద్ధు చెప్పాడని, దీని వెనుక మల్లిక్‌రామ్, ఎడిటర్‌నవీన్ మాలి సహా అందరి సమిష్టికృషి ఉందని తెలిపాడని అన్నారు. సిద్ధును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని మెగాస్టార్ అన్నారు. ఈసినిమా అన్నివర్గాల ప్రేక్షకులు మెచ్చేచిత్రమన్నారు. చిరంజీవిని కలిసినవారిలో హీరోసిద్ధు జొన్నలగడ్డ, దర్శకుడు మల్లిక్‌రామ్, నిర్మాత సూర్యదేవర నాగవంశీ, ఎడిటర్ నవీన్ మాలి, రచయిత, దర్శకుడు కళ్యాణ్‌శంకర్ తదితరులున్నారు.


# యుఎస్ బాక్సాఫీసు వద్ద సెన్సేషన్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ టైటిల్‌రోల్‌లో , దర్శకుడు మల్లి రామ్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా రొమాంటిక్ మూవీ టిల్లు స్క్వేర్.. థియేటర్లలో రిలీజ్ అయి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.. బాక్సాఫీసు వద్ద ఈ క్రేజీ మూవీ భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. ఈచిత్రంమూడు రోజుల్లో రూ.68.1 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టి సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈచిత్రం యుఎస్ బాక్సాఫీసు వద్ద జోరు ప్రదర్శిస్తోంది.. ఈచిత్రంయుఎస్ బాక్సాఫీసు వద్ద టాప్



8ప్లేస్‌లో నిలిచింది.. సినిమాకు వస్తున్న స్పందన చూస్తుంటే.. ఈ వీకెండ్‌కురూ.100 కోట్ల క్లబ్‌లో చేరే అవకాశాలున్నాయని మేకర్స్ ప్రకటించారు. ఈ క్రేజీ ప్రాజెక్టులో అనుపమ పరమశ్వరన్ హీరోయిన్‌గా నటించింది.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్,ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ నిర్మాణం వహించాయి.

# టిఆర్పీ రేటింగ్ విశేషాలు..



బాలీవుడ్ స్టార్ హీరో కింగ్‌ఖాన్ షారూఖ్‌ఖాన్ ప్రధానపాత్రలో , కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం జవాన్... ఈచిత్రం థియేటర్లలో విడుదలై ప్రేక్షకుల ఆదరణ చూరగొంది.అంతేకాదు బాక్సాఫీసు వద్ద వసూళ్లు రాబట్టుకుంది.. ఒకింత సెన్సేన్ క్రియేట్ చేసిందనే విషయం తెలిసిందే. ఈచిత్రం ఇటీవల వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెరప్రేక్షకుల ముందుకు వచ్చింది. జీ తెలుగులో ప్రసారమైంది.. ఈచిత్రానికి సంబంధించిన టీఆర్పీ రేటింగ్ తాజాగా వెలువడింది.. ఈచిత్రం 2.86 టీఆర్పీ రేటింగ్‌ను రాబట్టింది.. థియేటర్లలో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన ఈచిత్రం ఇంత తక్కువ టిఆర్పీ రేటింగ్ రావటం ఒకింత షాక్ అంటున్నారు. నయనతార హీరోయిన్‌గా నటించింది.దీపిక పడుకొనే, సేతుపతి నటించారు.


# ట్రైలర్ లాంచ్‌కి డేట్ ఫిక్స్

అంజలి ప్రధాన పాత్రలోశ్రీనివాస్‌రెడ్డి, సునీల్,సత్యం రాజేష్, షకలకశంకర్, ఆలీ తదితరులు నటంచిన చిత్రం గీతాంజలి మళ్లీ వచ్చింది.. శివ తుర్లపాటి దర్శకత్వం వహిస్తున్నారు.. హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రం నుంచి రిలీజైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌పై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈచిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను ఈనెల 3వ తేదీన ఎఎఎ సినిమాస్‌లోరిలీజ్ చేయనున్నారు.. ఇదే విషయాన్ని మేకర్స్ సరికొత్త పోస్టర్ ద్వారా వెల్లడించారు. ఏప్రిల్ 11న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది. ఈచిత్రాన్ని ఎంవివి సినిమా , కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్లపై ఎంవివి సత్యనారాయణ, జివిలు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రవీణ్ లక్కరాజు సంగీతం అందించారు.




# అభిషేక్ పిక్చర్స్ ప్రొడక్షన్ నెంబర్ 9 విశేషాలు

టాలీవుడ్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన అభిషేక్ పిక్చర్స్ ఎల్లపుడూ ఎక్సయిటింగ్ కాన్సెప్టులతో ముందుకొస్తుంది. ప్రొడక్షన్ బ్యానర్ వారి ప్రొడక్షన్ నెం 9ని అనౌన్స్‌చేసింది. సినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్ అఘోరాలు ఫెరోషియస్‌గా నడుస్తున్నట్టు చూపిస్తుంది.. పుర్రెలు, మంచు పర్వతాలు, యూనివర్స్‌ను అద్భుతంగా చూపిస్తున్న ఈ పోస్టర్ మంత్ర ముగ్ధులను చేస్తోంది...



ఈసినిమాలోఆధ్యాత్మిక అంశాలున్నాయని పోస్టరన ద్వారా తెలుస్తోంది. పోస్టర్‌పై స్మరామి.. నారాయణన్..అని రాయటం ఆసక్తికరంగా ఉంది.. భారీఎత్తున నిర్మిస్తున్న ఈసినిమా టైటిల్‌ను ఈనెల 9న అనౌన్స్ చేయనున్నారు. సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో తెలియజేయనున్నారు.

# డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ

మలయాళంలో చిన్న మూవీగా రిలీజై సెన్సేషన్ క్రియేట్ చేసిన మూవీ ప్రేమలు.. ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం రూ.135 కోట్లకు పైగా వసూళ్ల రాబట్టింది.. సస్లెస్ కె.గఫూర్, మమితా బైజు ప్రధాన పాత్రల్లో నటించారు. గిరీష్ ఎడి దర్శకత్వం వహించారు..రొమాంటిక్ కామెడీ



ఎంటర్‌టైనర్‌గా తెలుగులో విడుదలైంది... ఈచిత్రం డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ అయినట్టు తెలిసింది.. ఏప్రిల్ 12న డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మలయాళం, తెలుగు, తమిళ భాషల్లో అందుబాటులోకి రానున్నట్టు తెలిసింది.. తెలుగు వెర్షన్ మరొక ప్లాట్‌ఫాంలో ఆహా వీడియోలో కూడ అందుబాటులో ఉండనుందని తెలిసింది.. అయితే అధికారిక ప్రకటన రావాల్సి ఉంది..



# ఫ్యామిలీ ఆడియెన్స్ అందరూ సెలబ్రేట్ చేసుకునేలా ఉంటుంది

### -ఫ్యామిలీస్టార్ ప్రీరిలీజ్ మీడియాతో టీం

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీస్టార్ సినిమా మరో నాలుగు రోజుల్లో విడుదలకు సిద్ధమవుతోంది.. సోమవారం ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌ను మేకర్స్ నిర్వహించారు.. హీరో విజయ్ దేవరకొండ, నిర్మాత దిల్‌రాజు, హీరోయిన్ మృణాల్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈసందర్బంగా చిత్ర విశేషాలను తెలిపారు. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, ఫ్యామిటీస్టార్ సినిమా విషయంలో ప్రతి అంశం పాజిటివ్‌గా ఉంటుందన్నారు. పాటలు, ట్రైలర్ అందరికీ నచ్చాయన్నారు.. పరశురామ్ ఈ కథ చెప్పగానే, అందులోని పాయింట్ నన్ను ఎగ్జయిట్ చేసిందన్నారు. స్టోరీని డెవలప్‌చేసి మేమంతా ఇంప్రెస్ అయ్యామని అన్నారు. విజయ్, పరశురామ్ కలిసి గీతగోవిందం బ్లాక్‌బస్టర్ చేశారన్నారు. ఈసినిమా కూడ అదే బ్లాక్‌బస్టర్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు.. ఫ్యామిలీ స్టార్‌కు విజయ్ క్యారెక్టరైజేషన్ వెన్నెముకలా ఉంటుందన్నారు.. ఫ్యామిలీ స్టోరీనేకాదు,, లవ్‌స్టోరీ కూడా ఉంటుందన్నారు.. టీం అంతా కలిసి కట్టుగా పనిచేసిందన్నారు. ముఖ్యంగా ఫ్యామిలీ



వాల్యూస్ ఇందులోకన్పిస్తాయని తెలిపారు. ఏప్రిల్ 5నాకు ఎంతో ప్రత్యేకమని అన్నారు. విజయ్ ప్రొడ్యూసర్స్ గురించి ఆలోచించే హీరో అని. అందుకే అతనితో మరో రెండు సినిమాలు చేయబోతున్నానని అన్నారు. హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, మనకు ఏ కష్టం వచ్చినా, అండగా నిలబడి నేనున్నా అనిధైర్యంచెప్పే పర్సన్ ఫ్యామిలీలో ఒకరు ఉంటారని అన్నారు. ఆ ఒక్కరే ఫ్యామిలీ స్టార్ అని అన్నారు. మాకుటుంబంలో నాన్నఫ్యామిలీ స్టార్ అని అన్నారు. పరశురామ్ ఈ కథచెప్పినపుడు ఆయన లైఫ్‌లోని అనుభవాలను ఊహించుకుంటూ చెప్పారని అన్నారు. కథ వింటున్నపుడు నాన్న గుర్తుకొచ్చారని విజయ్ వివరించారు. సంక్రాంతికి రాలేకపోయామని అయినా మంచే జరిగిందన్నారు.. ఏప్రిల్ 5న పర్ఫెక్ట్ డేట్‌గా భావిస్తున్నామని చెప్పారు.. ఈసినిమాఉ నాకు పేరొస్తే ఆ క్రెడిట్ పరశురామ్‌గారికి ఇస్తానన్నారు. ఆయన ఒక యూనిక్ రైటర్ అని తెలిపారు. ప్రేక్షకులంతా ఈచిత్రాన్ని థియేటర్లలో ఎంజాయ్ చేస్తారని భావిస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో హీరోయిన్ మృణాల్ ఠాకూర్ తదితరులు మాట్లాడారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్లుదిల్‌రాజు, శిరీష్ నిర్మించారు..క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఏప్రిల్ 5న తెలుగు, తమిల, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ 'కేస్ నెం.15'

బిజి వెంచర్స్ పతాకంపై అజయ్, రవి ప్రకాష్ , హర్షిణి, మండవియా సెజల్ నటించిన చిత్రం కేస్ నెం15. తడకల వంకర్ రాజేష్ స్వీయ దర్శకత్వంలోరూపొందుతోంది.. సస్పెన్స్, క్రైమ్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. తాజాగా యూనిట్ మీడియాతో మాట్లాడింది. ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు.టిఎఫ్‌సిసి ప్రెసిడెంట్ ప్రతాని రామకృష్ణగౌడన టీజర్‌ను, ప్రొడ్యూసర్



కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ లిరికల్ వీడియోను విడుదలచేశారు. సి.కళ్యాణ్ మాట్లాడుతూ, ఈచిత్రం మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రతాని మాట్లాడుతూ, మంచి ప్యాండింగ్‌తో ఈసినిమాలో నటీనటులు కసిగానటించారని అన్నారు. మంచి క్వాలిటీతో సినిమాను తీశారని అభినందించారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, టీజర్,ట్రైలర్ చాలా బాగున్నా యని అన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శక, నిర్మాత తడకల వంకర్ రాజేష్, నటుడు రవి ప్రకాష్, చిత్రం శీను, హీరోయిన్ మాండవియా సెజల్ తితరులు మాట్లాడారు.

**సూర్యతేజ ఏలే డెబ్యు మూవీ భరతనాట్యం.. దొరసాని ఫేమ్ కెవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు.. పిఆర్ ఫిలింస్ పతాకంపై పాయల్ సరాఫ్ నిర్మించారు.. మీనాక్షి గోస్వామి కథానాయిక.. ఇప్పటికే విడుదలైన ఈసినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. వేసవికానుకగా ఏప్రిల్5న విడుదలకానుంది.. ఈనేపథ్యంలోదర్శకుడు కెవిఆర్ మహేంద్ర మీడియాతోమాట్లాడారు.**

# 'భరత నాట్యం' మూవీ చాలా ఫ్రెష్‌గా ఉంటుంది:

**దొరసాని తర్వాత కొంచెం గ్యాప్ రావటానికి కారణం? భరతనాట్యం ఎలా మొదలైంది?**

దొరసాని తర్వాత ఓ ప్రముఖ హీరోగా ఓక్రైమ్ డ్రామా అనుకున్నాం... స్క్రిప్టు కూడా మొదలు పెట్టాం. స్క్రిప్టు జరుగుతున్న సమయంలోకరోనా స్టార్ట్ అయ్యింది.. కరోనా కారణంగా సహజంగానే అన్నీ తగ్గాయి.. ఇదే సమయంలో కొన్ని కారణాల వల్ల ఆ ప్రాజెక్టు హోల్డ్‌లోకి వెళ్లింది.. దాని తర్వాత మరో స్రినకప్టు పై వర్క్‌చేస్తున్న సమయంలో సూర్యతేజ, భరతనాట్యం ఐడియాచెప్పారు.. చాలా బావుందని అన్పించింది.. దీనికి కూడా దాదాపు ఇవరై నెలలు సమయం తీసుకుని స్క్రిప్టు చేశాం.



**దొరసానిలో చేయనివన్నీ భరతనాట్యంలో చేస్తున్నట్టుగా అన్పిస్తోంది?**

దొరసాని ఆర్గానిక్ పీరియాడిక్ పొయిటిక్ లవ్ స్టోరీ. కచ్చితంగా కొన్నిటికి కట్టుబడే ఆసినిమా చేయాలి..భరతనాట్యంకు ఆ బౌండరీలు లేవు. ప్రేక్షకుడికి వినోదం పంచటానికి ఏ అంశాలుకావాలో అలాంటి అన్ని ఎలిమెంట్స్ ఇందులోకుదిరాయి.. అలాగే దొరసాని నుంచి వచ్చిన అనుభవం హెల్ప్ అయ్యింది.. అలాగే చాలా మంది మంచినటీనటులు ఇందులో కుదిరారు.. ఇది ఒక హీరో, హీరోయిన్ కథలా ఉండదు.. చాలా పెద్ద డ్రామా ఉంటుంది.. మంచి కాన్సెప్ట్ ఉంటుంది. పాత్రలకు ఎదురైన పరిస్థితులు ప్రేక్షకులను నవ్విస్తాయి.. డార్క్ కామెడీ హిలేరియస్‌గా ఉంటుంది..

**క్రైమ్ కామెడీకి భరతనాట్యం అనే టైటిల్ పెట్టటానికి కారణం?**

భరతనాట్యం ఒక డ్యాన్స్ ఫాం.. నృత్యకళ... కానీ ఆ పేరుని ఇక్కడ క్రైమ్ వరల్డ్‌కి పెట్టాను.. ఒక సరైన కారణంతో ఈ పేరును పెట్టాను. ఆ టైటిల్ ఈ కథకు యాప్ట్ అవ్వుతంది. ప్రేక్షకుడు సినిమాచూసి బయటికి వస్తున్నపుడు ఈ కథకు భరతనాట్యం జస్టిఫికేషన్ క్లియర్‌గా తెలుస్తుంది..

**సూర్యతేజ ఈ కథ చెప్పినపుడే తన హీరోగా చేయాలని అడిగారా?**

ఈ కథ ఐడియాను తయారు చేసుకున్నపుడు హీరోగా తానుచేసానతనని అనుకోలేదని చెప్పారు. తను కథానాయకుడి పాత్రలో ఉన్నాడేమో అని నేను భావించాను.. ఎందుకంటే ఒక రచయిత ప్రతిపాత్రలోకి వెళ్లగలడు.. ఈ ఐడియా చెప్పినపుడు తాజా ఎక్సయిటింగ్‌గా అన్పించింది..

**నిర్మాతల గురించి?**

నిర్మాత పాయల్‌గారు, ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మించారు..ఖర్చుపెట్టిన ప్రతి రూపాయిని తెరమీదకు తీసుకొస్తున్నారనే నమ్మకం వారిలో కలిగింది.. సినిమాకు కావాలఇ్సన ప్రతిదీ సమకూర్చారు.. అవుట్‌పుట్ చూసి చాలా ఆనందంగా ఉన్నారు..

**తదుపరి ప్రాజెక్టుల గురించి?**

మూడు అద్భుతమైన కథలు సిద్ధంగాఉన్నాయి. క్రైమ్ డ్రామాలు తరహా కథలు, ఒక కొత్త వరల్డ్‌ని క్రియేట్ చేసి చేయాలనే ఆలోచన ఉంది. నాకు క్రైమ్ డ్రామా జోనర్ ఇష్టం .

# అభద్రత పెంచకూడదంటే..




ఇంట్లో కంటే ఆఫీసుల్లోనే ఎక్కువ సమయం గడిపేసే పరిస్థితులున్న రోజులివి. దీంతో ఆలుమగలుగా మీరు ఒకరితో ఒకరు గడిపే సమయం తక్కువే. ఇది కాస్తా మీ మధ్య అసహనాన్నీ, అభద్రతనూ పెంచకూడదంటే...

◆మీరు ఆఫీసు నుంచి ఎంత పని ఒత్తిడితో వచ్చినా సరే, ఆ ప్రభావాన్ని భాగస్వామి మీద పడనీయొద్దు. ఒకవేళ మీకు పనిలో సహకారం కావాలంటే మీ సమస్య చెప్పి చేడండి. ఆ ఇబ్బందిని దాటే వరకూ మానసికంగా మీకు తోడుండమని అడగండి. కుటుంబ బాధ్యతలను పంచుకోమనండి. ఇవన్నీ మీ మధ్య అగాథం, భారం పెరిగిపోకుండా కాపాడేవే.

◆. కోపంలో ఉన్నప్పుడు ఓ మాట రువ్వేస్తాం. అవతలివారు అసహనంగా మాట్లాడితే.. మూతి ముడుచుకుంటాం. ఇలా పదే పదే మీ అసహనాన్ని వ్యక్తం చేయడం మంచిదికాదు. ఎందుకంటే ఈ రోజుల్లో ఆడ,మగ తేడాలేకుండా అందరికీ కుటుంబ బాధ్యతలతో పాటు ఆఫీసులో ఒత్తిళ్లు అదనం. వాటి భారాన్నిన అవతలివారు మోయలేనప్పుడు ఇద్దరి మధ్యా సంబంధాలు దెబ్బతింటాయి. వాటిని తమనించుకోండి. రోజు కొంత సమయం మనసువిప్పి మాట్లాడుకోండి. ఒకవేళ అవతలివారిదే పొరపాటైనా మీరే కాస్త తగ్గి చూడండి. గొడవ సద్దుమణుగుతుంది. ఇలా చేసినప్పుడే వృత్తి, వ్యక్తిగత జీవితాలు సమన్వయమవుతాయి.

◆ కలిసి చేయండి... మీకున్న కొద్దిపాటు సమయాన్నీ సద్వినియోగం చేసుకోవాలన్నా, ఒకరిపైనే బాధ్యత భారం పడకూడదన్నా.. ఎవరి పనులు వారు పంచుకోండి. లేదంటే వాటిని కలిసి చేయండి. దీనివల్ల ఇద్దరిలోనూ ఒత్తిడి తగ్గుతుంది. అన్నీ నేనే చేయాలా అనే బాధా ఉండదు అయితేఇక్కడ నేను బాగా చేశా, నీకేపనీ రాదు. అంటూ ఒకొరొనొకరు ఎత్తి పొడుచుకోవడం మాత్రం చేయొద్దు. అప్పుడే మీరు నాణ్యమైన సమయం గడపగలరు. సవలోషంగానూ ఉండగలుగుతారు. □

# ప్రపంచం మెచ్చిన సైంటిస్ట్ !



క్వాంటమ్ అనే మాటకు ప్రతిధ్వనిగా అంతులేని వేగం అపారమైన శక్తి అనే శబ్దాలు వినిపిస్తాయి. దేశ పురోగతిని మార్చే శక్తి క్వాంటమ్ సాంకేతికతకు ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని మన దేశంతో సహా ప్రపంచంలోని ఎన్నో దేశాలు క్వాంటమ్ సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాయి. శాస్త్రవేత్తల విషయానికి వస్తే.. ప్రొఫెసర్ ఊర్వశీ సిన్హా క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ ఫండమెంటల్స్ అండ్ ఇన్ఫర్మేషన్ ప్రాసెసింగ్‌లాంటి కట్టింగ్-ఎడ్జ్ టెక్నాలజీలో అందె వేసిన చేయిగా పేరు తెచ్చుకుంది. బెంగళూరులోని రామన్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఆర్ఆర్ఐ)లోని క్వాంటమ్ ఇన్ఫర్మేషన్ అండ్ కంప్యూటింగ్ ల్యాబ్‌లో ఊర్వశీ సిన్హా పనిచేస్తుంది. ఈమె పరిశోధనలకు గాను తాజాగా కెనడా ఎక్స్‌లెన్స్ రిసెర్చ్ చైర్ (సియిఆర్‌సీ) ప్రోగ్రామ్‌కి ఎంపికైన తొలి ఇండియన్‌గా తన ప్రత్యేకత చాటుకుంది. పరిశోధకులను ప్రోత్సహించడానికి 2008లో సిఆర్‌సి ఏర్పాటైంది. ఈ ప్రోగ్రామ ద్వారా 8 సంవత్సరాలకు గాను సిన్హా 8 మిలియన్ డాలర్‌లు అంటే సుమారుగా 66 కోట్ల 69 లక్షల రూపాయాలను గెలుచుకుంది. సంప్రదాయ కంప్యూటర్ సంవత్సఆరల్లో చేసే పనిని క్వాంటమ్ కంప్యూటర్ నిమిషాల వ్యవధిలో పూర్తి చేస్తుంది. సూపర్ కంప్యూటర్ కంటే క్వాంటమ్ కంప్యూటర్ ఎన్నో రెట్లు వేగంగా పనిచేస్తుంది. గూగుల్, ఐబిఎం.. మొదలైన సాంకేతిక దిగ్గజాలు ప్రత్యేకంగా క్వాంటమ్ కంప్యూటింగ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసుకున్నాయి. క్వాంటమ్ టెక్నాలజీ అనేది ఇప్పుడు హాట్ టాపిక్. మన దేశం విషయానికి వస్తే క్వాంటమ్ టెక్నాలజీ అనగానే గుర్తుకు వచ్చే పేరు ఊర్వశీ సిన్హా. లండన్‌లో పుట్టి పెరిగింది సిన్హా. యూనివర్శిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్‌లో చదువుతుంది. సూపర్‌కండక్టింగ్ డివైజ్‌లపై పరిశోధనలకు ఇంటర్నేషనల్ కమీషన్ ఫర్ ఆప్టిక్స్ (ఐసివో) నుంచి అవార్డ్ అందుకుంది. చిన్నప్పుడు కాల్పనిక కథల కంటే శాస్త్రీయ విషయాలు, గణితంపై ఎక్కువగా ఆసక్తి ప్రదర్శించేది.

ఒకవిధంగా చెప్పాలంటే సైంటిస్ట్ కావాలని చిన్నప్పుడే డిసైడై పోయింది. తల్లిదండ్రులుగా బాగా ప్రోత్సహించేవారు క్వాంటమ్ ఫిజిక్స్‌పై సిన్హాకు ప్రత్యేక ఆసక్తి బ్యాచులర్స్ మాస్టర్స్ డిగ్రీ చేస్తున్నప్పుడు ఫండమెంటల్ సబ్జెక్ట్‌గాక్వాంటమ్ ఫిజిక్స్‌ను బోధించేవారు. అలా మొదలైన ఆసక్తి అంతకంతకూ పెరుగతూ పోయింది. నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది అనుకునేది సిన్హా. క్వాంటమ్ ఫిజిక్స్‌పై ఆసక్తి అధికమవుతున్న కాలంలో బంగారంలాంటి అవకాశం వచ్చింది. పోస్ట్ డాక్టోరల్ రిసెర్చ్‌లో భాగంగా క్వాంటమ్ ఆప్టిక్స్‌కు చేరువ కావడం నా కెరీర్‌కు ఎంతో మేలు చేసింది. నేను ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవడానికి అవకాశం ఇచ్చింది. ఆసక్తిని, ఉత్సాహాన్ని పెంచింది. ఇక అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూసుకోలేదు అంటుంది సిన్హా. బెంగుళూరులోని రామన్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లోని క్వాంటమ్ ఇన్ఫర్మేషన్ ప్రాసెసింగ్ కోసం మన దేశంలో ఏర్పాటు చేసిన తొలి ల్యాబ్. ఈల్యాబ్‌లో క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్‌కు సంబంధించి ఎన్నో పరిశోధనలు చేసింది సిన్హా. మన దేశంలో శాస్త్రీయరంగం పురోగతిని నా కాలేజీ రోజుల నుంచి చూస్తున్నాను. ఉన్నత స్థాయి పరిశోధనలకు ఇప్పుడు తగినన్ని నిధులు అందుబాటులో ఉన్నాయి. విదేశీ కంపెనీల నుంచి రకరకాల పరికారాలు ఆలస్యంగా అందుతున్నాయనే ఫిర్యాదు ఇప్పుడు వినిపించడం లేదు. స్థూలంగా చెప్పాలంటే శాస్త్రీయ పరిశోధనకు ఇప్పుడు నిధులు అనేవి ప్రధాన సమస్య కాదు. మన సమాజం శాస్త్రీయ సమాజంగా ఎదగాలంటే సాంకేతిక పరిజ్ఞానంలో పురోగతి కనిపించాలి. అందుకు మౌలిక సూత్రాలపై అవగాహన పెంచుకోవాలి అంటుంది సిన్హా బాల్యం నుంచి శాస్త్రీయపథంలో పయనిస్తున్న ఊర్వశీ సిన్హా 34 మంది ప్రముఖ గ్లోబల్ సైంటిస్ట్‌లలో ఒకరిగా నిలిచింది.

**.గొప్ప అవకాశం...** సైన్స్ అనే దానికి సరిహద్దులు లేవు. అది ప్రపంచ భాష. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఒకరికొకరు సహకరించుకుంటూ వెళ్లడం ద్వారానే సైన్స్‌ను ముందుకు తీసుకువెళ్లగలం. సైన్స్ పురోగతికి నా వంతు కృషి చేస్తాను. అనే మాటలను సీయిఆర్‌సి ఇచ్చిన అవకాశం ద్వారా ఆచరణరూపం కల్పించే అవకాశం దొరికింది. ఇండియా, కెనడాలలో సమాంతరంగా క్వాంటమ్ ఎకోసిస్టమ్ అభివృద్ధిపై కృషి చేయాడానికి ఇదొక గొప్ప అవకాశం. □

# వేసవిలో ఇల్లు చల్లగా..



**ఎండాకాలం వచ్చిందంటే చాలు.. ఉక్కపోత మొదలవుతుంది. బయట ఉష్ణోనరగతలకు ఇంటిలో ఎసిలూ, కూలర్లు ఉన్నా ఇంకా వేడిగా అనిపిస్తుంటుంది. మరి ఈ వేసవి తాపాన్ని తట్టుకునేందుకు...**

★ వేసవిలో ఇంట్లో ఉండే కిటికీలన్నీ మూసి ఉంచితే లోపలికి వెలుతురూ, గాలీ సరిగా రాదు. ఉక్కపోతగానూ ఉంటుంది. అలాగని రోజంతా తెరిచి ఉంచమని కాదు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఆ పని చేస్తే గది చల్లబడుతుంది. కిటికీ నుంచి దోమలు, పురుగులు రాకుండా మెష్‌లను అమర్చుకుంటే సరి.

★ ఇల్లు చల్లగా ఉంటే సరిపోదు. ఫర్నిచర్ కూడా దానికి తగ్గట్లు ఉండాలి. చాలామంది సోఫా, మంచాలపై వేసే క్లాత్‌లు అందంగా కనిపించాలని ముందురు రంగు వాటిని ఎక్కువగా వాడుతుంటారు. ఇవి అధిక వేడిని గ్రహిస్తాయి. అందుకే వేసవిలో వీలైనంత వరకూ లేత రంగుల్ని ఎంచుకుంటే సరి. ఇవి ఇంటిని చల్లగా ఉంచుతాయి. వీటిల్లోనూ సిల్క్ కాకుండా కాటన్ వంటివాటిని ఎంచుకుంటే బాగుంటుంది.

★.వేసవి తాపాన్ని తగ్గించ డంతో పాటు ఆక్సిజన్ స్థాయిని పెంచేందుకు ఇంట్లో కొన్ని రకాల మొక్కలను పెంచితే మేలు, కలబంద, స్నేక్ ప్లాంట్, బేబీ రబ్బర్, అరేకా పామ్ ప్లాంట్.. వంటివి ఇంటిని చల్లగా ఉంచడమే కాదు సువాసననూ అందిస్తాయి. □

# లో దుస్తులు సౌకర్యంగా..



ఫ్యాషన్‌ను అనుసరిస్తూ ధరించే అవుట్ ఫిట్స్‌కు తగిన లోదుస్తులుండాలి. లేదా ఉన్నవాటిని కావాల్సినట్లుగా మార్చుకోవాలి. లేదంటే అసౌకర్యం ఎదురవుతుంది. అలా కాకుండా ఉండాలంటే షోల్డర్ ఫ్రీ, వదులైన భుజాలుండే టాప్స్ లేదా షర్ట్ వేసుకొన్నప్పుడు బ్రా స్ట్రాప్స్ బయటికి కనిపిస్తుంటాయి. చూడటానికీ బాగోదు. అటువంటప్పుడు బ్రా స్ట్రిప్స్‌ని వెనకవైపు దగ్గరకు తీసుకొచ్చి ఈ క్లిప్ పెడితే చాలు. సమస్య తీరినట్లే . అలాగే బ్యాక్ నెక్ పెద్దదిగా ఉన్నప్పుడు బ్రా హుక్ వద్ద ఈ ఎక్స్‌ట్రా స్ట్రాప్స్‌ను జత చేయాలి. దీంతో పొడవుగా మారిన స్ట్రిప్స్‌ను రెడువైపులా నడుంచుట్టూ వచ్చేలా తిప్పి ముందువైపు హుక్ పెట్టుకుంటే సరిపోతుంది.

**అందంగా కనిపించేలా...** టైట్‌ఫిట్ కోటు, సూట్ లేదా బిగుతైన పార్టీ గౌను ధరించేటప్పుడు వాటికి తగినట్లుగా శరీర ఆకారం ఉండాలి. అప్పుడే దుస్తులు చూడచక్కగా ఉంటాయి. నడుం, ఛాతీ వద్ద సరైన షేప్ రావడానికి ఈ సపోర్ట్ బెల్ట్ ఉపయోగపడుతుంది. షర్ట్ వేసుకొనే ముందుగా దీన్ని ధరిస్తే, పొట్టభాగంలో బెల్ట్‌లా వచ్చి, పడుం, వీపు భాగాల వద్ద ఉన్న అదనపు కొవ్వు కనిపించకుండా సరైన ఆకృతిలోకి వచ్చేలా చేస్తుంది.

**నొప్పి లేకుండా...** నబ్రా బిగుతుగా ఉన్నప్పుడు స్ట్రాప్స్ ఒత్తిడి భుజంపై పడుతుంది.దీనివల్ల కండరాలు ప్రభావితమై నొప్పి మొదలవుతుంది. ఇలా జరకుండా ఉండటానికి వచ్చినవే ఈ స్ట్రాప్ కుషన్స్. భుజంపై నొప్పి మొదలవుతుంది. ఇలా జరగకుండా ఉండటానికి వచ్చినవే ఈ స్ట్రాప్ కుషన్స్, భుజంపై ఒత్తిడిగా ఉండే చోట స్ట్రాప్ కిందకి వచ్చేలా వీటిని అతికిస్తే చాలు. అలాగే బ్లవుజు, గౌను వంటివాటికి భుజాల వద్ద సరైన ఆకారం లేకపోతే దుస్తుతలు అందంగ తగ్గుతుంది. ఈ పోల్డర్ ప్యాడ్‌ను భుజంపై అతికిసేనత చాలు. దుస్తులలోపల సౌకర్యంగా, అందమైన ఆకారాన్ని అందించేలా ఇమిడిపోతుంది. ఇమిడిపోతుంది □

# వసంతంలో ఆరోగ్య జాగ్రత్తలు..




వసంత కాలంలో మన శరీరంలో వచ్చే మార్పులకు అనుగుణంగా వివిధ రకాల అలర్జీలు, అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఉష్ణోగ్రతల్లో మార్పులు శరీరంలోని పిహెచ్ స్థాయులను దెబ్బతీస్తాయి. దీని కారణంగా జీర్ణశక్తి మందగించి, రోగనిరోధక శక్తి తగ్గుతుంది. రక్తపోట్లు, మూత్ర సమస్యలు వస్తాయని కొన్ని పరిశోధనల్లో వెల్లడైంది. వీటినుంచి రక్షణ పొందాలంటే.. ఈ జాగ్రత్తలు పాటించాలి.

★ వసంతంలో పువ్వులు వికసించేటప్పుడు వాటిలో ఉండే పుప్పొడి గాలిలోకి చేరి అలర్జీ బాధితులకు తుమ్ములు మొదలవుతాయని అమెరికన్ పరిశోధనల్లో తేలింది. తద్వారా సైనస్, దగ్గు, జలుబు పెరిగే అవకాశం ఉందంటున్నారు. వీరు క్రమం తప్పకుండా రుతువులును అనుసరించి ఆహార నియమాలు పాటించాల్సి ఉంటుంది. దీనివల్ల సీజనల్ వ్యాధులుర దరిచేరవు. ఆరోగ్యం గానూ ఉంటారు.

★. ఈ సమస్యలున్న వారిలో జీర్ణవ్యవస్థ ముందగిస్తుంది. ఫలితంగా పేగుల్లోని లింఫోయిడ్ కణజాలం దెబ్బతింటుంది. కాబట్టి తేలికపాటి అల్పాహారాన్నే తీసుకోవాలి. పులుపు తీపి పదార్థాలతో పాటు నూనె ఎక్కువగా వాడే ఆహారానికి దూరంగా ఉండాలి. తేనె, బార్లీ తీసుకవోడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. ఈ సమస్యలున్న వారిలో జీర్ణవ్యవస్థ మందగి స్తుంది. ఫలితంగా పేగుల్లోని లింఫోయిడ్ కణజాలం దెబ్బతింటుంది. కాబట్టి తేలికపాటి అల్పాహారాన్నే తీసుకోవాలి. పులుపూ, తీపి పదార్థాలతో పాటు నూనె ఎక్కువగా వాడే ఆహా రానికీ దూరంగా ఉండాలి.తేనె, బార్లీ తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది.

4. ఈ కాలంలో ఔషధ గుణాలుండే ఆహారపదార్థాలు.. కొత్తిమీర, జీలకర్ర, పసుపు, ఉల్లి, ముల్లంగి అల్లం వంటి వాటిని టీ చేసుకుని తాగితే కఫం తగ్గుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అల్లంలో ఉండే జింజెరాల్ రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. కణజాలానికి కావాల్సిన ఆక్సిజన్‌నీ అందిస్తుందని జపాన్‌లోని టొయామా మెడికల్ అండ్ ఫార్మాస్యూటికల్ యూనివర్సిటీ పరిశోధనలో వెల్లడైంది. రోజూ చేయడం వల్ల శరీరం సౌకర్యంగా ఉండటంతో పాటు జలుబు, దగ్గు వంటి వాటి నుంచి త్వరితగతిన ఉపశమనం లభిస్తుంది. □



# ఫిల్టర్ కాఫీకి రెండో స్థానం



నీరసం, నిస్సత్తువ, అలసట, ఆసహనం, జలుబు, తలనొప్పి.. దేనికైనా ఒకటే పరిష్కారం. ఓ కప్పుడు కాఫీ. నిజంగా అది అమృతమే కదూ మన దేశంలోనే కాదండోయ్. ప్రపంచ వ్యాప్తంగా కాఫీ ప్రియులున్నారు. నరటావెల్ గైడ్ ప్లాట్‌ఫత్రం టేస్ట్ అటడ్లాస్ తా.ఆగా విడుదల చేసిన జాబితాలో మన ఫిల్టర్ కాఫీకి రెండో స్థానం దక్కింది. క్యూబా మొదటిది గ్రీన్ మూడోది కాగా తర్వాత స్థానాల్లో స్పెయిన్, ఇటలీ, టర్కీ, జర్మనీ దేశాలు నలిచాయి. □

# నేలపై కూర్చొని తినడం వల్ల..



నేలపై కూర్చోవటం మంచిదే...

తినేటప్పుడూ, టివి చూసేటప్పుడూ కుర్చీల మీదో, మంచాలమీదో కూర్చుని తినేస్తుంటారు. గంటల తరబడి సోఫాలపై వాలిపోతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో వెన్ను, నడుము, తుంటిలో నొప్పి వంటివి తలెత్తుతాయి. అదే సమయంలో నేలమీద కూర్చోవడం వల్ల బోలెడు ప్రయోజనాలూ ఉన్నాయి. అవేంటంటే..

★ నేలమీద కూర్చొని తినడం వల్ల.. ముందుకు వంగి తినాల్సి వస్తుంది. అలా చేసే క్రమంలో పొట్ట కండరాలు కదులుంటాయి. దీనివల్ల జీర్ణ ప్రక్రియ సజావుగా సాగడానికి సాయపడే రసాలు విడుదలవుతాయి.

★ గంటల తరబడి సోఫాల్లో కూర్చోవద్దు. ఆ అలవాటుని మానుకోలేకపోతుంటే గోడవారగా చాపవేసి కింద కూర్చుని వీపుని నిటారుగా ఉంచి, కాళ్లను చాచండి. దీనివల్ల నడుము కండరాలు బలపడతాయి. తరచూ కింద నుంచి లేవడం, కూర్చోవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వు తగ్గుతుంది. ఆకలి అదుపులో ఉంటుంది. అలసట, శరీర బలహీనతలూ తగ్గుతాయి.

★. నేలమీద పద్మాసనంలో కూర్చోవడం వల్ల శరీరంలో రక్తప్రసరణ మెరుగుపడుతుంది. నడుము చుట్టూ ఉన్న కండరాల నొప్పి తగ్గుతుంది. ఇలా క్రమం తప్పకుండా చేయటం వల్ల మిమ్మల్ని మీరు దృఢంగా మార్చుకోవచ్చు. □

# బాధ్యతల నడుమ భగవద్భక్తి..

బాధ్యతల నడుమే భగవద్భక్తి.. ఒకసారి రామకృష్ణ పరమహంస వద్దకు ఉన్నతోద్యోగి అయిన ఓ గృహస్థ భక్తుడు అతడు గురవర్యా! నాకు కార్యాలయ ఒత్తిళ్లు, కుటుంబ బాధ్యతలు పెరిగిపోయాయి. ఆధ్యాత్మిక సాధన కొనసాగించలేకపోతున్నాను. సంసార కర్తవ్యం నిర్వర్తిస్తున్నప్పుడు భగవతుడిపై ధ్యాస ఉండటం లేదు. ఆధ్యాత్మిక కార్యకలాపాల కారణంగా ఇంటి విషయాల్లో సరైన నిర్ణయాలు తీసుకోలేకపోతున్నాను. రెంటికీ సమన్వయం కుదర్చటం ఎలా? అనడిగాడు.అది విన్న రామకృష్ణ పరమహంస 'నాయనా! అదంత కష్టమైనదేం కాదు. మనసులో దేనికెత చోటు ఇవ్వాలో తెలిస్తే.. అయోమయం, అలజడులు ఉండవు.



ఉదాహరణకు వడ్లు దంచే స్త్రీలను చూడు. ధాన్యం దంచుతుం టారు. రోట్లో గింజల్ని కదిలిస్తుం టారు. నలిగిన గింజల్ని పైకి తోడు తుంటారు. మరో వైపు పక్కనున్న చంటిబిడ్డని లాలిస్తుంటారు. అదే సమయంలో అటుగా వచ్చిన కొనుగోలుదారులతో బేరసారాలు సాగిస్తుంటారు. ఇన్ని పనులు చేస్తున్నా, రోకలి పోటుకు చేయి ఎకనకడ నలిగిపోతుందోనని మనసును ముప్పావు శాతం వేళ్ల మీదే ఉంచుతారు. అలాగే గృహస్థులు నాలుగోవంతు మనసుతో సంసార విధేఉలు నిర్వహించాలి. మిగలి మగొంతులూ భగవంతుడి మీదుంచాలి. అంటూ హితవు పలికారు. □

ఆధ్యాత్మికం

# నోరూరించే క్యారెట్ బాదుషా



**ఎక్కువ మందికి బాదుషా తెలుసు, క్యారెట్ హల్వా తెలుసు. కానీ** క్యారెట్లతో బాదుషా కొత్త కదూ! నోరూరించే ఈ స్వీట్ ఎలా చేయాలో చెబుతాను. చేసి చూడండి. దీనికి క్యారెట్లు కిలో, మైదాపిండి 100 గ్రాములు, పంచదార 150 గ్రాములు, డాల్డా వేయించేందుకు సరిపడా, యాలకులు 6, ఫైనిపిల్ ఎసెన్స్ 3 చుక్కలు, మిఠాయి రంగు తీసుకోండి, క్యారెట్లతోను ఉడికించి మెత్తగా రుబ్బి, మైదాపిండి, యాలకులపొడి, ఫైనాపిల్ ఎసెన్స్, మిఠాయి రంగు, రెండు చెంచా డాల్డా వేసి పూరీల పిండిలా కలపాలి. నీళ్లు కలపాల్సిన అవసరం లేదు. పిండిని చిన్న చిన్న భాగాలు చేయాలి ఒక్కో ఉండను.. చేతులతో మెదుపుతూ కొంచెం గుండ్రంగా, బాదుషాలా చేసి మధ్యలో కాస్త నొక్కిట్లు చేయాలి. పంచదారను తీ పాకం పట్టాలి . డాల్డాలో. వేయించిన క్యారెట్ బాదుషాలను పంచదార పాకంలో వేసి వెంటనే మరో పాత్రలోకి తీయాలి. ఇవి రుచిగానే కాదు, ఆకర్షణీయం గానూ ఉంటాయి. □

ప్రతిరోజూ క్రమం తప్ప కుండా వ్యాయా మం చేయడం.

2. ఉదయం వెజిటబుల్ జూస్ త్రాగడం.

3. మొలకెత్తిన విత్తనాలు, పండ్లు అల్పాహారంగా తినడం మంచిది. □

చెలి చిట్కా

# సరికొత్త చరిత్ర సృష్టించిన శ్రీలంక



## ఒక్క శతకం లేకుండానే 531 పరుగుల భారీ స్కోరు

### టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై లంకేయుల విధ్వంసం

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో శ్రీలంక సరికొత్త చరిత్రను సృష్టించింది. టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై లంకేయులు విధ్వంసం సృష్టించారు. 48 ఏళ్ల నాటి రికార్డును బద్దలు కొట్టిన లంక బంగ్లా బౌలర్లకు పీడకలను మిగిలిస్తూ తొలి ఇన్నింగ్స్‌లో 531 పరుగుల భారీ స్కోరు చేసింది. లంక తరపున ఏ బ్యాటర్ కూడా సెంచరీ మార్క్‌ను అందుకోక పోవడం విశేషం. ఒక్క బ్యాటర్ కూడా సెంచరీ చేయకుండా శ్రీలంక 531 పరుగులు చేసింది. టెస్టు క్రికెట్ చరిత్రలో ఏ ఒక్క బ్యాటరూ శతకం సాధించకుండా ఈ అత్యధిక పరుగులు చేసిన జట్టుగా లంక రికార్డు సాధించింది. టాప్ ఏడుగురు బ్యాటర్లు అర్ధ శతకాలతో మాత్రమే మెరిశారు. కుశాల్ మెండిస్ 93 పరుగులతో అత్యధిక స్కోరు చేయగా, కమిందు మెండిస్ 92 పరుగులతో అజేయంగా నిలిచాడు. గతంలో ఈ రికార్డు భారత్ పేరిట ఉండేది.

1976లో కాన్పూర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటర్లు ఒక్కరూ కూడా సెంచరీ చేయకపోయినా భారత్ 524/9 స్కోరు చేసి ఈ రికార్డును సృష్టించింది. ఇప్పుడు ఈ రికార్డును లంక బద్దలు కొట్టింది. ఓవర్‌నైట్ స్కోరు 314/4తో తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన లంక దినేశ్ చండిమాల్ 59 పరుగులు, ధనంజయ డిసిల్వా 70 పరుగులు, కమిందు మెండిస్ 92 పరుగులో నాటౌట్‌గా ఉండి అర్ధ సెంచరీలు సాధించడంతో 531 పరుగులు చేసి ఆలౌట్ అయింది. శ్రీలంక 521 పరుగులకు ఆలౌట్ చేసిన తర్వాత రెండో టెస్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 55 పరుగులు చేసింది. నైట్ వాచ్‌మెన్ తైజుల్ ఇస్లాం పరుగులేమీ లేకుండా బంగ్లా ఓపెనర్ జకీర్ హసన్ 28 పరుగులతో క్రీజులో ఉన్నాడు. కాగా బంగ్లాదేశ్ మ్యాచ్‌లో శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 531 పరుగులు చేసి రికార్డు సృష్టించగా, ఈ మ్యాచ్‌లో కమిందు మెండిస్ మరోసారి మెరిశాడు.

మెండిస్ వరుస ఇన్నింగ్స్‌లో మూడో టెస్టు సెంచరీని తృటిలో కోల్పోయాడు. లంక చివరి బ్యాటర్ అసిత ఫెర్నాండ్ డకౌట్ అయినప్పుడు మెండిస్ 92 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. కమిందు మెండిస్ తొలి టెస్టులో 102, 164 పరుగులతో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ శతకాలు చేశాడు.

# ఢిల్లీ కెప్టెన్ రిషభ్ పంత్‌కు షాక్

## ఐపిఎల్‌లో స్లో ఓవర్ రేట్‌తో రూ.12 లక్షల భారీ జరిమానా



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజన్ 17లో ఢిల్లీ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్‌కు షాక్ తగిలింది. ఈ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై గెలిచి ఢిల్లీ క్యాపిటల్స్ బోణీ కొట్టింది. ఈ విజయంలో హాఫ్ సెంచరీ 51 పరుగులతో ఢిల్లీ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్ మెరిశాడు. దాదాపు ఏడాదిన్నర తర్వాత మైదానంలోకి అడుగుపెట్టిన అతడు రెండు మ్యాచ్‌లు ఆడిన తర్వాత ఇప్పుడు మూడో మ్యాచ్‌లో అదరగొట్టాడు. ఒంటి చేత్తోనే సిక్స్ కొట్టి పాత పంత్‌ను గుర్తు చేశాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత దీని గురించి మాట్లాడాడు. మ్యాచ్‌లో తమ బౌలర్లు అద్భుతం చేశారని పేర్కొన్నాడు. పృథ్వీ షా, ముఖేశ్ కుమార్ మంచిగా రాణించారని కితాబునిచ్చాడు. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో తమ బౌలర్లు అద్భుత ప్రదర్శన చేశారన్నారు. గత మ్యాచ్‌లో జరిగిన తప్పిదాలను గుర్తించి, వాటిని అధికమించి బరిలోకి దిగామని వివరించాడు పృథ్వీ షా బాగా కష్టపడ్డాడని, అందుకే అతనికి ఛాన్స్ ఇచ్చినట్లు చెప్పాడు. అలాగే ముఖేష్ కుమార్ కీలక సమయాల్లో వికెట్లు తీసి అదరగొట్టాడని తెలిపాడు. పరిస్థితులు ఆధారంగా అతడితో బౌలింగ్ చేయించాలని భావించామని పేర్కొన్నాడు. అలాగే డెత్ ఓవర్లలో అతడు అద్భుతంగా బౌలింగ్ చేశాడని వెల్లడించాడు. తమ జట్టు పుంజుకున్న తీరు మంచిగా ఉందని, తాను కూడా ప్రారంభంలో కాస్త టైమ్ తీసుకున్నట్లు చెప్పాడు. చాలా రోజుల తర్వాత క్రికెట్ ఆడుతున్నామని, కచ్చితంగా మంచి ఇన్నింగ్స్ ఆడతానని భావించినట్లు తెలియచేశాడు. ఒటి చేత్తో సిక్స్ కొట్టడంపై మాట్లాడటానికి ఏమీ లేదని, ఈ ఆట కోసమే దాదాపు ఏడాదిన్నర పాటు వెయిట్ చేసినట్లు పేర్కొన్నాడు. కాగా ఈ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్‌కు ఓ చేదు అనుభం కూడా ఎదురైంది. అతడికి 12 లక్షల రూపాయల మేర జరిమానా విధిస్తూ నిర్వాహకులు నిర్ణయం తీసుకున్నారు. స్లో ఓవర్ రేట్ కారణంగా పంత్ కు జరిమానా విధించినట్లు తెలిపారు. కాగా ఈ మ్యాచ్‌లో పంత్ ప్రదర్శనకు ప్రశంసలు దక్కుతున్నాయి.



# 17న కోల్‌కతా, రాజస్థాన్ మ్యాచ్ జరిగేనా?

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్‌లో వివిధ జట్ల మధ్య ఉత్కంఠ పోరాటాలు క్రికెట్ అభిమానులను అలరిస్తున్నాయి. ఈ మెగా టోర్నీని 11 రోజు లుగా ఫ్యాన్స్ మస్త్ ఎంజాయ్ చేస్తున్నారు. అయితే కోల్‌కత్తా నైట్ రైడర్స్ (కెకెఆర్), రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) మధ్య ఈ నెల 17న జరిగే మ్యాచ్ తేదీ మారే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. ఈడెన్ గార్డెన్స్‌లో ఏప్రి యల్ 17న శ్రీరామ నవమి పర్వదినం సంద ర్భంగా అదే రోజు జరగాల్సి న ఈ మ్యాచ్‌ను మరొక తేదీ లేదంటే వేరే స్టేడియంలో నిర్వహించే అవకాశం ఉంది. దేశ వ్యాప్తంగా శ్రీరామ నవమి పండుగను భక్తి శ్రద్ధలతో చేసుకుంటారు. అందుకని ఆ రోజున కోల్‌కతాలోని పోలీస్ సిబ్బంది అంతా భద్రతా ఏర్పట్లలో మునిగి ఉంటుంది. అందువల్ల క్రికెట్ మ్యాచ్‌కు పోలీస్ సెక్యూరిటీ కల్పించడం సాధ్యం కాకపోవచ్చని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు, బెంగాల్ క్రికెట్ అసోసియేషన్‌లు అభిప్రాయ పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు అసోసియేషన్లు పోలీస్ ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాయి. దీంతో త్వరలోనే కోల్‌కతా, రాజస్తాన్ జట్ల మధ్య మ్యాచ్ షెడ్యూల్ గురించి ఇండియన్ ప్రీమియర్ లీగ్, భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్వహకులు ఒక ప్రకటన చేయనున్నారు.



# మెగా వేలంపై ప్రత్యేక చర్చ

## ఐపిఎల్ ఫ్రాంచైజీలతో 16న బిసిసిఐ కీలక సమావేశం

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫ్రాంచైజీలతో మెగా వేలంపై ప్రత్యేక చర్చ జరపాలని భారత్ క్రికెట్ కంట్రోల్ కౌన్సిల్ నిర్ణయించింది. ఇందుకు ఈ నెల 16వ తేదీన కీలక సమావేశాన్ని నిర్వహించనుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 సీజను మొదలవగా, ఇప్పటి వరకూ 14 మ్యాచ్‌లు ముగిశాయి. టోర్నీలో పాల్గొన్న 10 ఫ్రాంచైజీల యాజమాన్యాలతో భారత్ క్రికెట్‌న నియంత్ర మండలి ప్రత్యేక సమావేశానికి పిలుపునిచ్చింది. ఈ సమావేశం ఈ నెల 16వ తేదీన అహ్మదాబాద్‌లో జరగనుంది. అదే రోజు నరేంద్ర మోడీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటన్స్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ సమావేశానికి ఐపీఎల్ జట్ల జట్ల యజమానులతో పాటు, చీఫ్ ఇగ్జిక్యూటివ్‌లు, ఆపరేషనల్ బృందాలను సైతం సమావేశానికి పిలిచే వీలుందని కౌన్సిల్ వర్గాలు వెల్లడించాయి. ఈ కీలక సమావేశానికి బిసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా, ఐపీఎల్ చైర్మన్ అరుణ్ సింగ్ ధూమాల్ సైతం హాజరుకానున్నారు. ప్రధానంగా మెగా వేలానికి ముందే పాలసీలకు సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఫ్రాంచైజీలకు పంపిన అహ్వానంలో ఎజెండాను మాత్రం స్పష్టంగా వెల్లడించ లేదు. అలాగే ఐపీఎల్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలనే విషయంపై సైతం చర్చించనుంది. వేలానికి ముందు ఆటగాళ్ల రిటైన్‌పై చర్చించే వీలుందుంది. రిటైన్ విషయంలో జట్ల యాజమాన్యాల మధ్య ఇప్పటికే భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. దీనిపై వేలానికి ముందే ఒక నిర్ణయానికి రావాలని బిసిసిఐ భావిస్తోంది. అంతేకాకుండా కొన్ని ఫ్రాంచైజీలు రిటైన్ ఆటగాళ్ల సంఖ్యను ఎనిమిదికి పెంచాలని కోరుతున్నాయి. అయితే దీన్ని మరికొన్ని వ్యతిరేకిస్తున్నాయి. వీటితో పాటు సాలరీ క్యాప్‌పై చర్చించే అవకాశాలు ఉన్నాయి.

# అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య సభ్యుడు దీపక్ అరెస్ట్



**న్యూఢిల్లీ:** ఇద్దరు క్రీడాకారిణులపై భౌతిక దాడికి పాల్పడినందుకు అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు దీపక్ శర్మను గోవా పోలీసులు అరెస్ట్ చేశారు. హిమాచల్ ప్రదేశ్ ఫుట్‌బాల్ సంఘానికి దీపక్ కార్యదర్శిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఇండియన్ వుమెన్స్ ఫుట్‌బాల్ (ఐడబ్ల్యూఎల్) రెండో డివిజన్ లీగ్‌లో పాల్గొనేందుకు ఖాడ్ ఎఫ్‌సీ (హిమాచల్‌న ప్రదేశ్) ఫుట్‌బాలర్లు గవా వచ్చారు. మార్చి 28వ తేదీ రాత్రి ఖాడ్ ఎఫ్‌సీ యజమాని దీపక్ అమ్మాయిల గదిలోకి చొరబడి క్రీడాకారిణులపై భౌతికంగా దాడికి పాల్పడ్డాడన్నది ఆరోపణలు వచ్చాయి. దీనిపై అధికారికంగా ఫిర్యాదు అందడంతో దీపక్‌ను పిలిచి పోలీసులు విచారించారు. తదుపరి మహిళలపై భౌతిక దాడికి పాల్పడడంతో సంబంధిత సెక్షన్ల కింద దీపక్‌ను అరెస్టు చేసినట్లు డీఎస్పీ సందేశ్ వెల్లడించారు.

# ఇపిఎఫ్ఒలో కొత్త నిబంధనలు

**ముంబై, ఏప్రిల్ 1:** కొత్త ఫైనాన్షియల్ యేడాది ప్రారంభంతోనే పలు ఆర్థికనిబంధనల్లో మార్పులు అమల్లోకి వచ్చాయి. వీటిలో ప్రత్యేకంగా వేతన జీవుల కోసం ఇపిఎఫ్, ఎన్‌పిఎస్, టాక్స్ విధానం, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ వంటి రూల్స్‌ను ప్రభుత్వం మార్చింది. అయితే ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఒ) ఓ కొత్త నిబంధన తీసుకొచ్చింది. ఇప్పటి వరకు ఉద్యోగులు కంపెనీ మారిన అనంతరం వారి పిఎఫ్ అకౌంట్స్‌ను మాన్యువల్‌గా కొత్త కంపెనీకి లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ పద్ధతికి చరమగీతం పాడాలని ఇపిఎఫ్ఒ భావించింది. ఆటోమేటిక్ విధానాన్ని అమలు చేయనుంది. పిఎఫ్ ఖాతా నిర్వహణ గురించి చాలా మందికి అంతగా అవగాహన ఉండదు. ఓ కంపెనీని విడిచి మరో కంపెనీలో జాయిన్ అయిన అనంతరం సంస్థ హెచ్ఆర్ విభాగం కొత్త పిఎఫ్ అకౌంట్ క్రియేట్ చేస్తుంది. పాత ఖాతా మాత్రం అలాగే ఉండిపోతుంది. ఎవరైనా ఖాతాను కొత్త అకౌంట్‌తో విలీనం చేయాలంటే హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్‌కు రిక్వెస్ట్ ఫార్వార్డ్ చేయాల్సి ఉంటుంది. ఇలా చేయడంలో చాలా మంది విఫలమై ఓ ఉద్యోగికి విభిన్న ఖాతాలు ఉంటున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు ఇపిఎఫ్ఒ తాజాగా నిర్ణయం తీసుకుంది. ఉద్యోగి నుంచి అభ్యర్థన అవసరం లేకుండానే ఆటోమేటిక్‌గా పాత కంపెనీ ఖాతా కొత్త అకౌంట్‌లో విలీనం అయ్యేలా మార్పులు తీసుకు వచ్చింది. ఉద్యోగుల పోర్టబిలిటీకి సంబంధించి ఇదో పెద్ద టాస్క్ కాగా కంపెనీల యాజమాన్యానికి కూడా పిఎఫ్ ఖాతాల నిర్వహణ ప్రక్రియ సులభతరం అవుతుంది.




# పదేళ్లలో ఆర్‌బిఐ చర్యలు భేష్: మోడీ

**ముంబై, ఏప్రిల్ 1:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాపై ప్రధాని మోడీ ప్రశంసల వర్షం కురిపించారు. గడచిన పదేళ్లలో బ్యాంకింగ్, ఆర్థిక వ్యవస్థలో కీలక మార్పులు తీసుకురావడంలో ఆర్‌బిఐ కీలక భూమిక పోషించిందని కొనియాడారు. రిజర్వ్ బ్యాంకు ఏర్పాటై 90యేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముంబైలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌బిఐ గవర్నర్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడారు. '2014లో ఆర్‌బిఐ 80వ వార్షికోత్సవానికి హాజరయ్యా. అప్పట్లో పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయి. ట్విన్ బ్యాలెన్స్‌షీట్ సమస్య తీవ్రంగా వేధించింది. పారు బాకీలతో బ్యాంకులు తీవ్ర ఒత్తిడితో ఉండేవి. అప్పట్లో బ్యాంకింగ్ వ్యవస్థ భవిష్యత్




పైనా ప్రశ్నలు తలెత్తాయి. అలాంటిది పదేళ్లలో చాలా మార్పు వచ్చింది. బ్యాంకుల బాగుకోసం మా ప్రభుత్వం రూ.3.5లక్షలకోట్లను జొప్పించింది. నాడు దిక్కుతోచని స్థితిలో ఉన్న బ్యాంకులు ఇవాళ లాభాలబాటపట్టాయి. రుణాల జారీలో కొత్త రికార్డులను నెలకొల్పుతున్నాయి. ఈ 10యేళ్లలో ఈ మార్పులు అంతసులువుగా ఏమీ జరగలేదు. మా ప్రభుత్వం, ఆర్‌బిఐ అనుసరించిన విధానాలే అందుకు కారణం. బ్యాంకింగ్‌వ్యవస్థ బాగు విషయంలో మా ఉద్దేశాలు స్పష్టంగా ఉండడంతో ఇవాళ ఈ పరిస్థితి సాధ్యమైంది. భవిష్యత్‌లోనూ ఆర్‌బిఐ భిన్నంగా ఆలోచించాలి. ఇందులో గవర్నర్ శక్తికాంత దాస్‌ది అందవేసిన చేయి' అని మోడీ కొనియాడారు. రాబోయే పదేళ్లలో దేశం ఆర్థికంగా స్వావలంబన సాధించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోడీ అన్నారు. అప్పుడే ఇతర దేశాల ప్రభావం మనపైపడదన్నారు. మూడోసారి తాము అధికారంలోకి వచ్చాక ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. ఈ పదేళ్లలో చూసింది కేవలం ట్రైలర్ మాత్రమేనని, భారత్‌ను ముందుకు తీసుకెళ్లడంలో చేయాల్సింది ఇంకా చాలా ఉందని అభిప్రాయపడ్డారు. కొవిడ్‌ప్రభావంతో చాలాఆర్థికవ్యవస్థలు ఇబ్బందిపడితే,భారతదేశ ఆర్థిక వ్యవస్థమాత్రం సరికొత్తరికార్డులను నెలకొల్పిందని గుర్తు చేశారు. ముఖ్యంగా ద్రవ్యోల్బణంకట్టడిలో ఆర్‌బిఐ బాగా పనిచేసిందని కితాబిచ్చారు.


# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, ఏప్రిల్ 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లోముగిసాయి. సెన్సెక్స్ చివరికి 363 పాయింట్లు పెరిగి 74,014 పాయింట్లకు చేరింది. నిఫ్టీ కూడా 135 పాయింట్లు పెరిగి 22,464 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో బ్యాంకు నిఫ్టీ 454 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 836 పాయింట్ల మేర లాభపడడంతో ఇన్వెస్టర్లు ఆనందంగా ఉన్నారు. ఇదే సమయంలో నిఫ్టీ రియాల్టీ, నిఫ్టీ మీడియా, నిఫ్టీ మెటల్ రంగాల్లోని కంపెనీల షేర్లు భారీగా లాభపడడంతో సూచీలు అధిక లాభాలను నమోదు చేశాయి. ఎన్ఎస్ఇలో జెఎస్‌డబ్ల్యూస్టీల్, టాటా స్టీల్, దివీస్ ల్యాబ్స్, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్అండ్‌టి, ఎన్‌టిపిసి, అపోలో హాస్పిటల్స్, కోల్ ఇండియా, అదానీ ఎంటర్ ప్రైజెస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హిండాల్కో, డాక్టర్ రెడ్డీస్, టిసిఎస్, హిందుస్థాన్ యూనిలీవర్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఏసియన్ పెమెంట్స్, పవర్‌గ్రిడ్ కంపెనీల షేర్లు లాభాలతో టాప్ గెయినర్లుగా తమ ప్రయాణాన్ని ముగించాయి. ఇదే క్రమంలో ఐషర్ మోటార్స్, టైటాన్, నెస్లే ఇండియా, ఎల్ టిఐఎమ్, టాటా కన్జూమర్, బజాజ్ ఆటో, ఎయిర్ టెల్, హీరోమోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ లైఫ్, బ్రిటానియా, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్‌మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఐటిసి, ఇన్ఫోసిస్, మారుతి, రిలయన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# అదానీ టోటల్ గ్యాస్ జోష్

**ముంబై, ఏప్రిల్ 1:** దేశీయ స్టాక్‌మార్కెట్లు కొత్త ఆర్థిక సంవత్సరం రోజే సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ సమయంలో గౌతమ్ అదానీకి చెందిన అదానీ టోటల్ గ్యాస్ షేర్లపై ఇన్వెస్టర్లు కొనుగోలు చేసేందుకు ఎగబడ్డారు. ట్రేడింగ్ సమయంలో షేరు దాదాపు 8శాతం పెరిగి రూ.1000 స్థాయికి చేరుకుంది. వాస్తవానికి అదానీ టోటల్ అనుబంధ సంస్థ అదానీ టోటల్ ఎనర్జీ బయోమాస్ లిమిటెడ్ మధుర జిల్లాలో ఉన్న బర్సానా బయో గ్యాస్ ప్లాంట్‌లో ఫేజ్-1 కార్యకలాపాలను ప్రారంభించింది. ఉత్తరప్రదేశ్‌లోని బర్సానా బయోగ్యాస్ ప్రాజెక్ట్ మొత్తం నిర్మాణ 3 దశలను కలిగి ఉంది. ఇది రోజుకు 600 టన్నుల ఫీడ్‌స్టాక్ సామర్థ్యాన్ని సాధిస్తుందని అదానీ టోటల్ గ్యాస్ తెలిపింది. దీని ద్వారా 42 టిపిడి కంప్రెస్డ్ బయో గ్యాస్, 217 టిపిడి సేంద్రీయ ఎరువులు ఉత్పత్తిఅవుతాయి. బర్సానా బయో గ్యాస్ ప్లాంట్ కోసం ప్రాజెక్ట్ మూడు దశల వ్యయం రూ.200 కోట్లకుపైగా ఉండనుంది. ఇది అదానీ టోటల్‌ఎనర్జీ బయోమాస్ లిమిటెడ్ కంపెనీ మొదటి కంప్రెస్ట్ బయోగ్యాస్ ఉత్పత్తి సౌకర్యం. కంపెనీ లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్‌జి) విభాగంలో, అదానీ టోటల్ గ్యాస్ గుజరాత్‌లోని దహేజ్‌లో తన మొదటి ఎల్ఎన్‌జి రిటైల్ అవుట్‌లెట్‌ను అభివృద్ధి చేస్తోంది. దీని ద్వారా దేశంలోని వ్యూహాత్మక ప్రదేశాల్లో ఎల్ఎన్‌జి స్టేషన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసే యోచనలో ఉంది.



## భారత్‌ను హరిత ఆర్థికవ్యవస్థగా మార్చడమే లక్ష్యం: గడ్కరీ


**ముంబై, ఏప్రిల్ 1:** భారత్‌ను హరిత ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే ఆశయంలో భాగంగా హైబ్రిడ్ వాహనాలపై జిఎస్‌టిని తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. దేశంలో ఉన్న 36 కోట్ల పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి దేశాన్ని విముక్తం చేయాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. పెట్రోల్, డీజిల్ కార్లను పూర్తిగా వదిలించుకోవడం కష్టమే కానీ అసాధ్యం కాదని కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి గడ్కరీ సోమవారం ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. ఇంధన దిగుమతులపై భారత్ యేటా రూ.16 లక్షల కోట్లు వెచ్చిస్తోంది. ఈ డబ్బును రైతుల జీవితాల మెరుగుదలకు వినియోగిస్తామని, తద్వారా గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని, యువతకు ఉపాధి లభిస్తుందని మంత్రి వివరించారు. హైబ్రిడ్ వాహనాలపై జిఎస్‌టిని ఐదు శాతానికి, ఫ్లెక్స్ ఇంజిన్లపై 12శాతానికి తగ్గించే ప్రతిపాదనను ఆర్థిక మంత్రిత్వ శాఖ పంపామని గడ్కరీ తెలిపారు. జీవ ఇంధనాల వినియోగాన్ని పెంచడం ద్వారా దేశ ఇంధన దిగుమతి నుంచి బయటపడగలమనే విశ్వాసం ఉంది. తాను 2004 నుంచి ప్రత్యామ్నాయ ఇంధనాల కోసం ప్రయత్నిస్తున్నానని, వచ్చే 5-7యేళ్లలో పరిస్థితులు మారతానే నమ్మకం తనకుందన్నారు. ఇది పూర్తిగా జరిగేందుకు నిర్దిష్ట తేదీ, సంవత్సరం చెప్పలేను. ఇది ఎంతో కష్టమైన పనే అయినప్పటికీ, అసాధ్యం కాదని గడ్కరీ అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వృద్ధి వేగాన్ని బట్టి రానున్న కాలంలో ప్రత్యామ్నాయ వాహనాల కల నెరవేరుతుందనే నమ్మకం పెరిగింది. బజాజ్, టివిఎస్, హీరో లాంటి కంపెనీలు ఫ్లెక్స్ ఇంజిన్‌లతో కూడిన మోటార్‌సైకిళ్ల తయారీపై పనిచేస్తున్నాయి. అదే టెక్నాలజీతో ఆటో రిక్షాలు కూడా తయారు కానున్నాయి. తాను కూడా హైడ్రోజన్‌తో నడిచే కారులో తిరుగుతున్నాను. టాటా, అశోక్ లేలాండ్ కంపెనీలు హైడ్రోజన్‌తో నడిచే ట్రక్కులను తీసుకొచ్చాయి. ఈ మార్పులన్నీ గమనిస్తే త్వరలో భారత్ ఇంధన దిగుమతులు ఉండవని అనిపిస్తోందని గడ్కరీ పేర్కొన్నారు.



# వాణిజ్యం

## మార్కెట్లోకి 8 కంపెనీల ఐపిఒలు..

**ముంబై, ఏప్రిల్ 1:** కొత్త నెల ప్రారంభమైంది. దేశీయ స్టాక్ మార్కెట్లో ఇన్వెస్టర్లు కొత్త ఆర్థిక సంవత్సరం పెట్టుబడుల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో వరుస ఐపిఒలు మార్కెట్లను ముంచెత్తేందుకు సిద్ధం అవుతున్నాయి. భారతీ హెక్సాకామ్ ఐపిఒ ఏప్రిల్ 3 నుంచి 5 వరకు పెట్టుబడిదారులకు తెరిచి ఉంటుంది. కంపెనీ ఐపిఒ పరిమాణం రూ.4,275 కోట్లు. ఐపిఒ ద్వారా కంపెనీ 7.5 కోట్ల షేర్లను జారీచేయనుంది. ఈ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.542-570గా నిర్ణయించబడింది. రేడియోవాలా ఐపిఒ గత వారమే ప్రారంభమై నేటి వరకు తెరిచి ఉంది. ఈ ఎస్ఎమ్ఇ ఐపిఒ పరిమాణం రూ.14.25 కోట్లుగా ఉంది. ఈ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరు రూ.72నుంచి రూ.76గా నిర్ణయించబడింది. టిఎసిఇన్ఫోసెక్ ఐపిఒ ఏప్రిల్2 వరకు సమయం ఉంది. ఐపిఒ పరిమాణం రూ.29.99 కోట్లు. కంపెనీ 28.3 లక్షల తాజా షేర్లను జారీ చేయనుంది. ఈ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.100 నుంచి రూ.106గా నిర్ణయించబడింది. యష్ ఆప్టిక్స్ అండ్ లెన్స్ ఐపిఒ మార్చి 27న ప్రారంభమైంది. ఏప్రిల్3 వరకు సమయముంది. ఈ ఐపిఒ పరిమాణం రూ.53.15 కోట్లు. ఈ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కోషేరుకు రూ.75నుంచి రూ.81గా నిర్ణయించబడింది. జై కైలాష్ నమ్కీన్ ఐపిఒ మార్చి 28 నుంచి ఏప్రిల్ 3 వరకు తెరిచి ఉంటుంది. ఐపిఒకు ఒక్కో షేరు ధరను రూ.70 నుంచి రూ.73గాకంపెనీ నిర్ణయించింది. ఐపిఒ ద్వారా కంపెనీ 16.34 కోట్ల తాజా షేర్లను జారీచేయనుంది. కె2 ఇన్‌ఫ్రాజెన్ ఐపిఒ మార్చి 28నఐపిఒ ప్రారంభమై ఏప్రిల్ 3 వరకు తెరిచి ఉంటుంది. ఈ ఐపిఒ పరిమాణం రూ.40.54 కోట్లు. ఈ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.111 నుంచి రూ.119గా నిర్ణయించబడింది. అలువింద్ ఆర్కిటెక్చరల్ ఐపిఒ మార్చి 28న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు తెరిచి ఉంటుంది. కంపెనీ ఐపిఒ ధరను రూ.45గా నిర్ణయించింది. ఈ ఐపిఒ పరిమాణం రూ.29.70కోట్లు. క్రియేటివ్‌గ్రాఫిక్స్ సొల్యూషన్స్ ఇండియా ఐపిఒ ఈ ఐపిఒ ప్రైస్‌బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.80 నుంచి రూ.85. మార్చి 28 నుంచి ఏప్రిల్ 4 వరకు తెరిచిఉంటుంది. ఈ ఐపిఒ ద్వారా కంపెనీ 64 లక్షల తాజా షేర్లను జారీ చేయనుంది. ఐపిఒ పరిమాణం రూ.54.40 కోట్లుగా ఉంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.